శ్రీ

క్రొత్త

# గీత విద్యా దర్పణము

అను నీ గ్రంథము

సంగీత విద్యార్థుల ఉపయోగార్థము

శ్రీ ఏకా సుబ్బారావుచే

సమకూర్పఁబడినది.

Phone : 63322

మహాలక్ష్మి బుక్ ఎంటర్ ప్రైజెస్
మ్యూజియం రోడ్ :: ఏలూరు రోడ్ కార్నర్
వర్నరుపేట :: విజయవాడ-2

ఈ నూతన ముద్రణము
తివారి ఓరియంట్ ముద్రణాలయమున
ముద్రింపఁబడినది

stered Copyright ]

రూ 60/-

# FOREWORD

THIS book **The New Sangeetha Vidyadarpanam** is compiled and edited by **Sri Aka Subba Rao.** Some important features of this new work may be mentioned here.

This book satisfies the needs of the teacher and the student alike. It is written in accordance with the latest syllabus for the Lower and the Higher Grade students.

The Raga Lakshana for each *Kriti* is given along with the text.

The questions at the end are helpful to examination-going students.

Above all, modernity is observed in notation and arrangement.

As an exhaustive work on Indian music, popular in South India, this book may be said to be the author's life-work and the selection of the compositions shows how the public mind is taken away by the best of fine arts.

In conclusion, I may say that the *New Sangeetha Vidyadarpanam* deserves every possible encouragement from the public as well as the students learning Classical music.

P. **Seshadri** Sastri, B. A., L. T.,
*Assistant, Hindu College High School*
*GUNTUR.*

# పీఠిక

అఖిలజన హృదయానందకరం బగు సంగీతవిద్య ఇద్దేశంబున వేదప్రసిద్ధంబై భారద్వాజ, నారద, వసిష్ఠ, శార్ఙ్గదేవ, దత్తిల, గౌతమ, చ్యవన, శాండిల్య, కుమార, ఆంజనేయ, శుక్ర, కోహళాది మహామహులచే వృద్ధినొందింపబడి భగవన్నామ సంకీర్తనచేయునపుడును, రాజసన్నిధానంబుల యందును, వివాహ ప్రముఖమహోత్సవములయందును, ఉపయుక్తంబై ధర్మార్థకామమోక్షము లనెడి చతుర్విధ పురుషార్థ ప్రదాయకంబై యున్నది. అట్టి విద్యను మన దేశరాష్ట్రముల యూనివర్సిటీలవా రామోదించి, పాఠ్యప్రణాళిక లేర్పఱచి అందు విద్యార్థులను శిక్షింపజేసి ప్రత్యేక పరీక్షల నేర్పాటు చేయుట యెంతయు ప్రశంసనీయము.

లోయర్, హయ్యర్ సిలబస్సుల ననుసరించి సంగీతము నభ్యసించు విద్యార్థులకు మిగుల నుపయుక్తం బగునట్లు "క్రొత్త సంగీత విద్యా దర్పణము" అను నీ గ్రంథమును సమకూర్చితిని. ఈ గానవిద్యకు ప్రథమమున స్వరావళి ప్రాముఖ్యమని గాన విద్యా విశారదు లగు మహనీయు లందరు నొక్క వక్కాణించి యున్నారు. పూర్వులవలన నేర్పరచబడియున్న స్వరావళి వరుసలు మొదటినుండి అలంకారముల వఱకు ఒక్క రాగమునందే జంత్రగాత్రాదులయందు అభ్యసించుటవల్ల అట్టి ఒక్క రాగముయొక్క స్థానములే అలవాటు గలవారై పిదప ఇతర రాగములలోనుండు గీతములు, వర్ణములు మొదలగునవి నభ్యసించునపుడు ఆ యా రాగములయొక్క స్వరస్థానములను జంత్రగాత్రముల యందు సులభముగా పట్టుబడక సంగీతము నేర్చుకొనువారికి కష్టతరముగా దోచి రాదను తలంపుతో గీత ప్రారంభముతోనే విడిచిపెట్టుదురు. ఏ శాస్త్రములనైనను నభ్యసించు వారలకు పోను పోను మిక్కిలి అభిరుచి గలిగే మార్గములను బోధపరచవలెనేగాని అభ్యసించినకొలది కష్టతరముగ నుండెడి మార్గములలో విద్య బోధింపరాదు కావున, ఈ సంగీతవిద్య నభ్యసించు వారలకు నట్టి కొరత నివారింప బూని ఆరంభమున వాగ్గేయకారకుల చరిత్రలు చేర్చి, పిమ్మట స్వరావళి మొదలు అలంకారముల నభ్యసించువఱకు అన్ని రాగములయొక్క స్వరస్థానములను దెలియునటుల స్వరావళి మొదలగునవి కొన్ని రాగములలో వ్రాయు టయ్యెను. ఇట్లేర్పరచుట వలన ముం

రాగోప్త గీతములు, స్వరజతులు, వర్ణములు కృతులు మొదలగు పాటలకు గల రాగములయొక్క స్వరస్థానములను తెలిసి తమంతట తామే అభ్యసించుట కనుకూల మగుచున్నది. మఱియు ఫిడేలు మొదలగు యంత్రములయందు తమంతట తామే శ్రుతిచేసికొని శుద్ధవికృతి భేదములగు స్వరస్థానములను తమంతట తామే గురుతు పెట్టుకొని వాయించుకొనునటుల వాటి కొలతలను సహా తేటపరచి వ్రాయబడియున్నవి. అలంకారములు ఆ యా తాళములయందు సరిపడునట్లు పాడవలసిన విధంబును, మంద్ర మధ్యమస్థాన భేదంబులును. ద్వావింశతి శ్రుతిజాతి లక్షణంబులును, రాగప్రస్తారంబును, ప్రకృతి వికృతి భేదములచే గలిగిన డెబ్బదిరెండు మేళకర్తలను, ఈ మేళకర్తలవలన బుట్టిన అనేక జన్యరాగంబులును. రాగరూప మేర్పడునట్టి న్యాసాసంగ్రహ లక్షణంబును. మిశ్రరాగముల యొక్క లక్షణంబును. ఆ యా రాగములకు గల మూర్ఛలును. తాళవ్యుత్పత్తియు. ధ్రువాది సప్తతాళముల లక్షణంబును. తాళజాతులును, జాతులచే గలిగిన ముప్పదియైదు తాళంబులును. దశ ప్రాణ లక్షణంబును. ఇంకను అనేక విషయములు జేర్చి ఇతర గ్రంథాపేక్ష లేకుండునట్లు స్పష్టముగా నిందు దెలుపబడి యున్నవి. మఱియు, నీ గ్రంథమునందుండు స్వరావళి మొదలు తానవర్ణములు, కృతులు మొదలగువానియొక్క స్వరములయందు రెండక్షరములు గల దీర్ఘాక్షరము తరచుగా కొన్నిచోట్ల రెంటికంటె నధికమగు యక్షరములు గలదగుచుండుటచే నట్టి యక్షర కాలము దెలిసికొనుటకు ( . ) ఈ గురుతు దీర్ఘాక్షరములకు ప్రక్క వ్రాయబడియుండును గాన, ( ) ఇవి ఎన్నియుండిన నన్ని యక్షరముల కాలమని యెఱుంగునది. మఱియు, లఘుద్రుతము లేర్పరచిన చోటులందు దీర్ఘాక్షరమునకు మధ్యఘాత వచ్చిన యెడల ఘాతకు యెడమవైపున హ్రస్వముగాను, ఘాత వలయుచోట ( , ) ఈ గురుతు వ్రాయబడియుండును. ఇదెట్లన (సా) యను దీర్ఘాక్షరమునకు మధ్య ఘాత వచ్చినప్పుడు దానిని స । , ఇటుల నిలుపుగీటుకు యెడమవైపున ఒక యక్షరమును, నిలుపుగీటుకు కుడివైపున పై నుదహరించిన గురుతు వ్రాసియుండును గాన, దానిని దీర్ఘాక్షరముగానే పాడుకొనవలయును. పిళ్లారిగీతములు ఘనరాగగీతములు, జతిస్వరము, స్వరజతులు, పదవర్ణము ఆదితాళ తాన వర్ణములు అటతాళ తానవర్ణములు. శ్రీ త్యాగరాజుగారి కృతులు, శ్రీ దీక్షితులువారి కృతులు. శ్రీ శ్యామశాస్త్రులవారి కృతులు, శ్రీ పొన్నయ్యపిళ్ళెగారి కృతి. శ్రీ మాతృభూతమయ్యరుగారి కృతి. శ్రీ భద్రాచల రామదాసుగారి కీర్తన శ్రీ పట్నం సుబ్రహ్మణ్యయ్యరుగారి కృతులు. శ్రీ సుబ్బరాయ శాస్త్రులవారి కృతులు పురందరదాసువారికీర్తన రామ[illegible]పురము శ్రీనివాస అయ్యంగారి కృతి. శ్రీ మురుగుల సీతారామయ్యగారి కృతి. శ్రీ సా.

తిరునాళ్ వారి కృతి, శ్రీ పల్లవి గోపాలయ్యరుగారి కృతి, శ్రీ సీతారామశాస్త్రిగారి రాగమాలిక కీర్తన, శ్రీ నారాయణతీర్థయతీంద్ర విరచితమైన తరంగము (రాగమాలిక యున్నూ), శ్రీ బాలస్వామి దీక్షితులవారి దరువు, శ్రీ క్షేత్రజ్ఞులు శ్రీ ఘనం సీనయ్య గార్ల పదములు, శ్రీ జయదేవకవి అష్టపది, శ్రీ ధర్మపురి సుబ్బారావు మొదలగువారి జావళీలు, జాతీయగీతములు, భైరవిరాగములో పల్లవి మొదలగునవి తాళమునకు సరిపడునట్లు లఘుధృతము లేర్పరుపబడి మంద్ర మధ్య స్థానములకును. కాల, పై కాల సంగతులకును, [illegible] మొదలగునవి చేయబడి సులభముగా తెలియునటుల ఈ పుస్తకము వ్రాయబడియున్నది. శ్రీ వేంకటమఖి యొక్క మేళకర్త రాగ పద్ధతియున్నూ, డెబ్బదిరెండు మేళకర్తరాగములకు పన్నెండు చక్రములకున్నూ శ్రీ వేంకటమఖి పెట్టిన నామములున్నూ, నూటపదకొండు సంగీత ప్రశ్నోత్తరములున్నూ నిందు గలవు. ఈ గ్రంథమున నుండు కృతులు మొదలగు వాటి రాగముల కన్నిటికినీ, రాగలక్షణములతో సహా వ్రాయబడినవి. కావున నీ గ్రంథము సంగీత విద్యార్థుల కత్యంతోపయుక్తముగ నుండునని నొక్కి వక్కాణించుట కే మాత్రము సందియము లేదు. ఈ గ్రంథ నిర్మాణంబున పెక్కు శ్రమలు గలిగినను సర్వజనోపయోగ్యమే కర్తవ్యంబుగా నెంచి నే నీ కార్యంబు పూనుకొంటిని. సర్వాంశంబులెల్ల నొక్క దర్పణంబున గాన్పించినరీతి స్వర రాగ తాళముల లక్షణ లక్ష్యంబు లెంతయు దీనిం జూచు వారికి కరతలామలకంబుగా నుండునటుల మిగుల వ్యయప్రయాసల కోర్చి నీ గ్రంథంబు సమకూర్చితిని. గుణగ్రహణ పారీణ ధురీణులగు చతురు లెంతయు నీరంబు త్యజించి క్షీరంబుగొను మరాళంబుల మాడ్కి గుణగ్రహణంబుగావించినచో నా పడిన శ్రమ యెంతేని ధన్యత గాంచగలదు.

1—11—56
అరండల్‌పేట,
గుంటూరు.

ఇట్లు
ఏకా సుబ్బారావు
కూర్పరి

# విషయసూచిక

—0—

| విషయము | పుటసంఖ్య |
|---|---|
| సంగీతోత్పత్తి | 1 |
| సంగీత విభాగము | " |
| సంగీత శబ్దార్థము | 2 |
| సంగీత ఫలితార్థము | " |
| నాదోత్పత్తి | " |
| నాదలక్షణము | 3 |
| నాద శబ్దార్థము | 4 |
| నాదవిభజన | " |
| నాదవ్యవహారము | " |
| శృతిలక్షణము | 5 |
| స్వరోత్పత్తికి ప్రధాన శృతులు | " |
| ద్వావింశతి శృతులకు గల పేర్లు | " |
| శృతి జాతిభేదములు | 7 |
| ద్వావింశతిశృతిజాతివిమర్శపధకము | 8 |
| శృతులయొక్క స్వరస్థానములు | 9 |
| నియత శృతుల నిర్మాణము | " |
| శుద్ధవికృత స్వర లక్షణము | " |
| గ్రామమూర్ఛనలయొక్కలక్షణము | 10 |
| సప్తమూర్ఛనల పేర్లు | 11 |
| షడ్జగ్రామమండలం | 12 |
| మధ్యగ్రామ మండలం | " |
| షడ్జశబ్దార్థము | " |
| స్వరశబ్దార్థము | 13 |
| సప్తస్వరధ్వని దృష్టాంతములు | " |
| సప్తస్వరములు, నామములు | " |
| స్వరముల ప్రకృతివికృతిభేదములు | 14 |
| స్థాయి ప్రకరణము | " |
| మంద్ర,మధ్య,తార స్థానగురుతులు | 16 |
| దశవిధగమకములు | 16 |
| వాదిస్వరలక్షణము | " |
| సప్తతాళములు | 17 |
| సప్తతాళములు వ్రాయువిధానము | " |
| సప్తతాళముల అంగలక్షణము | 18 |
| సప్తతాళములకు ఘాతలు | 19 |
| తాళములకుగల షడంగములు | " |
| తాళములకుగల జాతులు | " |
| జాతిభేదముగ చెప్పు పాడేవిధము | 20 |
| ముప్పది ఐదుతాళముల విమర్శ పథకము | 21 |
| రాగస్థానముల విమర్శ | " |
| శృతిజేయు పద్ధతి | 22 |
| ఫిడేలు వాయిద్య ప్రకరణము | 23 |
| అనులోమ విలోమ క్రమము | " |
| వీణె, గోటు, ఫ్లూటు వాయిద్య ప్రకరణము | 24 |
| షట్కాల విమర్శ | " |
| స్వరావళి నభ్యసించు మార్గము | 25 |
| రాగస్వరావళి నడకలు | 26 |
| మోహనరాగ స్వరములు | 28 |
| తోడిరాగస్వరములు | 29 |
| ధీరశంకరాభరణ రాగస్వరములు | 30 |
| మధ్యమావతి రాగస్వరములు | 32 |
| జంటవరుసలు | 33 |
| ముప్పది ఐదు అలంకారములు | 41 |
| స్వరస్థానముల ప్రమాణములు | 55 |
| పిళ్లారి గీతములు | 57 |

విషయము పుటసంఖ్య

ఘనరాగ గీతములు (40) 60
జతిస్వరము 75
స్వరజతులు (10) 76
పదవర్ణము (1) 91
అదితాళతానవర్ణములు (31) 92
ఝంపెతాళవర్ణము (31) 142
నవరాగమాలికావర్ణము (1) 144
అటతాళతానవర్ణములు (6) 146
వర్ణములను పై కాలమున పాడు
పద్ధతి (ఆది, అట) 167
కృతులు పాడెడి పద్ధతులు 176
కృతులు (మొత్తం 120)
శ్రీరఘుకుల, శ్రీగణపతిని 177-179
రఘునాయక, పాహి 187-185
చేసినదెల్ల, నినువినా సుఖము 187- 89
కోటినదులు, ఏమని
మాటాడితివో, 191-93
వెడలెను కోదండపాణి 195
ఎందుకు దయరాదు 198
కద్దనువారికి 200
కనకశైల విహారిణీ 202
శ్యామసుందరాంగ 204
సంగీత జ్ఞానము 205
రారామాయింటిదాకా 207
మేరుసమాన 209
మాయాతీతస్వరూపిణి 211
శంకరి శంకరు 212
పరాశక్తి 214
తెరతీయగరాద 216
ఎట్లు దొరికితివో 218
సీతమ్మ మాయమ్మ 220
శోభిల్లు సప్తస్వర 221
ఎటుల బ్రోతువో 222
మనసా ఎటులోర్తు 224
నాదతనుమని శంకరకరం 225
శ్రీరఘువర 229
యికనను బ్రోవకున్న 231
ఉపచారముజేసేవారున్నారని 233
నీ పాదములే గతియని 235
మరివేరెదిక్కెవరయ్యా, నీవది,
237-240
ఓ జగదంబ 242
మరుగేలరా 244
శ్రీరామపాదమా 246
జననీ నిన్నువినా -48
నగుమోము 250
సామజవరగమన 254
వరములొసగి 255
నడచి నడచి 259
రామ నీ సమాన 261
పక్కలనిలబడి, రామనీయెడ 265-266
రామభక్తి సామ్రాజ్య,
నిత్యరూప 269-272
జగదోద్ధారణ, వనజాసనవినుతా
273-276
ఎవరని నిర్ణయించేదిరా 278
ఎంతని నే వర్ణింతు, ఏమనినే
280-282
మారుబల్క, రామాభిరామ
రమణీయనామ 284-286

విషయము పుటసంఖ్య

యోచనా, మనసు నిల్ప శక్తి లేకపోతే 288-290
శ్రీరఘుకుల నిధిం 291
మోక్షముగలదా, వినాయకునివలె 294-296
కృపయాపాలయా 298
ఆడమోడిగలదా 300
మనవి యాలకింప 302
వినతాసుత, దినమణివంశ 304-305
ఎంతరానీ, ఉండేది రాముడొకడు 308-309
మా జానకిని చెట్టబట్టగ 311
ఎవరిమాట విన్నావో 313
శ్రీరఘువరా ప్రమేయ 316
కొనియాడిన నా పైని 317
సీతాపతే, నినుసేవించిన 321-323
పాహి రామచంద్ర 325
ఎంతో వేడుకొందు 327
సరససామదాన, రామనీవేగాని 329-331
మనసు విషయనట 333
శాంతములేక, గీతార్థము 335-337
రఘువంశ సుధాంబుధి 339
బ్రోవభారమా 341
రామా ఇకనన్ను, గిరిపై నెలకొన్న 343-345
నన్నుపాలింప, వెంకటేశ్వరా 349-351
సరగునపాలింప నీలకంఠం భజేహం 353-35
ఎదుటనిలిచితే, అక్షయలింగవిభో 357-360
ప్రాణనాథా, మనసు స్వాధీనమైన 363-365
సరోజదళనేత్రి, బాలాకల్లలాడుకొన్న 367-369
సాధించెనే ఓ మనసా 372
పరిదానమిచ్చితే, నాదోపాసన 376-379
ఇలలో ప్రణతార్తి, అనుపమగుణాంబుధి 380-382
పలుకవేమి, క్షీరసాగర 384-386
కరుణాసముద్ర, సమయమిదే 389-391
ఆనందనటన, కాలహరణమేలరా 393-396
అంబనీలాయతాక్షి, భజనసేయరా 398-413
జగదానందకారక 404
నిన్నే నెరనమ్మినానురా 400
రఘువరనన్ను మరవతగునా 409
అప్పరామభక్తి, ఎన్నగానురామ 411-412
నిన్నువినా, జ్ఞానమొసగరాదా 414-416
మరి వేరే దిక్కెవరయ్యా 417
నీదు చరణములే గతియని 419
సుందరీ నీ దివ్యరూపము 421
నినువినాగతిగానజగాన 424
నీదుచరణ పంకజములె 426
నిధి చాల సుఖమా, నిదాసవరాలిచ్చి 428-431

| విషయము | పుటసంఖ్య |
|---|---|
| నివాత నేగాన, భజనపబలికేల | 432-434 |
| నిత్యకళ్యాణి (రాగమాలిక) | 436 |
| జయజయగోకులబాల (తరఙ్గము) | 443 |
| దరువు, పదములు | 447-450 |
| తిల్లానలు | 455 |
| అష్టపదీ, జావళులు | 459-461 |
| నీనామరూపములకు (మంగళము) | 465 |
| పల్లవి (భైరవి పాలయమాం) | 467 |
| జాతీయగీతములు | 470 |
| రాగప్రకరణము (రాగశబ్దార్థము) | 477 |
| మూర్ఛనాప్రస్తారము | 478 |
| రాగభేదములు | 480 |
| న్యాసాంశగ్రహస్వరలక్షణము | 481 |
| రాగరసములు | " |
| శుద్ధమధ్యమరాగములచక్రము | 482 |
| డెబ్బదిరెండు మేళకర్తల చక్రము | 483 |
| 72 మేళకర్తల స్వరస్థానములను తెలిపెడి పట్టకము | 487 |
| శుద్ధమధ్యమజన్య రాగములు | 488 |
| ప్రతిమధ్యమజన్య రాగములు | 504 |
| రాగకాలనిర్ణయము | 516 |
| పల్లవిజ్ఞాన స్వర ప్రస్తారము | 518 |
| తాళప్రకరణము | 531 |
| తాళశబ్ద వ్యుత్పత్తి | 534 |
| తాళదశ ప్రాణములు | 536 |
| కాలప్రాణ లక్షణము | " |
| మార్గప్రాణ లక్షణము | 537 |
| క్రియాప్రాణ రక్షణము | 538 |
| నిశబ్ద క్రియల లక్షణములు | " |
| సశబ్ద క్రియల లక్షణము | 539 |
| దేశక్రియల లక్షణము | " |
| అంగ ప్రాణ లక్షణము | 540 |
| షడంగుల నిఘంటు | " |
| అంగములు వాడే విధము | 541 |
| అంగములకు హస్తక్రియలు వాడే విధము | 542 |
| షోడశాంగ తదంగ సంజ్ఞలు | " |
| గ్రహప్రాణ లక్షణము | 543 |
| జాతిప్రాణ లక్షణము | " |
| జాతుల వివరణము | 544 |
| కళాప్రాణ లక్షణము | 545 |
| లయప్రాణ లక్షణము | " |
| యతిప్రాణ లక్షణము | " |
| ప్రస్తార ప్రాణ లక్షణము | 547 |
| సప్తస్వరములయొక్క వివరములు | " |
| పదునారు గీతాధికములయొక్క వివరములు | 548 |
| వేంకటమఖియొక్క మేళకర్త పద్ధతి | 550 |
| గ్రామఫోన్, రేడియో | 553 |
| గాన సభా మందిర లక్షణములు | 554 |
| గాయక గుణములు, గాయక దోషములు | " |
| గాయకుడు గమనింపదగిన కొన్ని దోషములు | 555 |
| సంగీత ప్రశ్నోత్తరములు(111) | " |

—(o)—

# లోయరు గ్రేడు పరీక్ష

12-8-54 తేదీగల ఆంధ్రగజెట్‌లో ప్రచురింపబడిన నూతన ప్రణాళిక

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలు

భారతదేశ సంగీతము

## Theory (సిద్ధాంత భాగము)

1. పారిభాషిక ప్రయోగములు :— నాదము, స్వరము, స్వరస్థానము, శ్రుతి, ఆరోహణ, అవరోహణ, స్థాయి, ఆవర్తము, గ్రహ (ఎడుప్పు), అతీత, అనాగత, సమ, ప్రథమ, ద్వితీయ, తృతీయ, కాలములు; సంగతి, అక్షర కాల, అన్య స్వర, పూర్వాంగ ఉత్తరాంగములు; ధాతు, మాతు.

2. స్వర (పరిభాషా) ప్రకరణము

3. కర్ణాటక సంగీతమున వాడబడు సాంకేతికములు.

4. రాగము జనక, జన్యరాగములు, (1) వర్జరాగములు
జన్యరాగములోని విభాగములు :— ఔడవ, షాడవ, సంపూర్ణరకములు
(2) వక్రరాగములు, (3) ఉపాంగ భాషాంగ రాగములు.

5. ఈ క్రింది 15 రాగములయొక్క లక్షణములు ;

(1) తోడి (2) ధన్యాసి (3) మాయామాళవగౌళ
(4) భైరవి ( ) మధ్యమావతి (6) మోహన
(7) కాంభోజ (8) ఖమాసు (9) శంకరాభరణము
(10) హంసధ్వని (11) శుద్ధసావేరి (12) కేదారము
(13) బిలహరి (14) పంతువరాళి (15) కళ్యాణి

6. తాళము :— మూడు ప్రధాన అంగములు : అనుద్రుతము, ద్రుతము,
లఘువు :— ఏడు ప్రధానతాళములు వానిలోని అంగములు.
లఘువులోని 5 జాతులు,
35 తాళములయొక్క కల్పన (పథకము)

7. సంగీత స్వరూపము :—

సంగీతములోని ఈ క్రింది స్వరూపములయొక్క లక్షణములు.

1. సంచారిగీతము 2. లక్షణగీతము 3. స్వరజతి
4. జతిస్వరము 5. తానవర్ణము 6. కృతి 7. కీర్తన

8. ఈ క్రింది వాగ్గేయకారుల జీవితచరిత్రలు :—
1. పురందరదాసు 2. త్యాగరాజు 3. ముత్తుస్వామి దీక్షితులు
4. శ్యామశాస్త్రి 5. అరుణాచల కవిరాయర్ 6. గోపాలకృష్ణ భారతి

9. విద్యార్థులు తాము నేర్చుకొనిన పాటలను స్వరములలో తిరిగి పాడగల్గి యుండు సామర్థ్యమును కల్గి యుండవలెను.

## అభ్యాస ప్రకరణము (Practical)

1. ఆరంభములో చెప్పబడు స్వర అభ్యాసములు; అలంకారములు; లక్షణ గీతముతోబాటు 6 గీతములు; 2 స్వరజతులు; ఒక జతిస్వరము; 2 ఆదితాళ వర్ణములు; 2 అటతాళవర్ణములు; దివ్యనామ కీర్తనలలో ఒకటియు, ఈ క్రింది కీర్తనలను :

తోడిరాగము : నినువినా సుఖము
ధన్యాసి ; శ్యామసుందరాంగ
మాయామాళవగౌళ : మేరుసమాన
భైరవి : ఉపచారము చేసేవారున్నారని
మధ్యమావతి : వినాయకునివలెను
మోహన : ననుపాలింప
కాంభోజి : శ్రీరఘువరప్రమేయ
ఖమాసు : సీతాపతే నా మనసున
శంకరాభరణము : మనసు స్వాధీనమైన
హంసధ్వని ; రఘునాయక
శుద్ధసావేరి : కాలహరణ
కేదార : ఆనందనటన ప్రకాశం
బిలహరి : పరిదానమిచ్చితే
పంతువరాళి : రఘువరనన్ను
కల్యాణి : బిరాన వరాలిచ్చి

గమనిక :— విద్యార్థులు ఈ పై కీర్తనలుగాని లేక అంత స్థాయిలోనుండు ఇతర సాంప్రదాయక కీర్తనలుగాని పాడవచ్చును. విద్యార్థులు తాన వర్ణములు రెండు కాలములలో పాడగల్గియుండవలెను.

2. ప్రత్యేక పరీక్షలు గాక సామాన్య ప్రశ్నపరీక్షలు (అనగా స్వరజ్ఞాన పరీక్ష, అచ్చుటచ్చుట విన్నభాగములయొక్క రాగములను పోల్చు పరీక్ష)

3. అభ్యాసపు పరీక్షలో విద్యార్థులు గాత్రపాటగాని లేక ఈ క్రింది వాద్యములలో గాని పరీక్ష నీయవచ్చును.

వీణ, గోటువాద్యము, ఫిడేలు, వాలకోకిల్, ఫ్లూటు, నాదస్వరము.

గాత్రపాట విద్యార్థులు తాంబుర శ్రుతితో పాడవలయును. గాత్రపాట విద్యార్థి తాంబుర తానే వేయవచ్చును. లేక యింకొకరిచేత (ఆ పరీక్షకు దరఖాస్తుదారు కానివానిచేత) వేయించవచ్చును.

పరీక్షలో ఈ క్రింది పత్రములుండును.

| | | మార్కులు |
|---|---|---|
| (1) సిద్ధాంతభాగముపై వ్రాయవలసిన పేపరు 2 గంటల కాలవ్యవధి గలది | .... | 50 |
| (2) అభ్యాసపు పరీక్ష (Practical) | .... | 50 |

మార్కులు ఈ క్రింది విధముగా ఈయబడును

ఉత్తీర్ణులగుటకు కనీసపు మార్కులు

| | మొత్తము | ప్రథమశ్రేణి | ద్వితీయశ్రేణి |
|---|---|---|---|
| సిద్ధాంతభాగము (Theory) | 50 | 30 | 20 |
| అభ్యాస " (Practical) | 50 | 30 | 20 |
| | 100 | 60 | 40 |

నూటికి 75 మార్కులతో ఉత్తీర్ణులైనవారికి విశేష ఉత్తీర్ణతాపత్రము లిచ్చెదరు.

....0....

# హయ్యరు గ్రేడు పరీక్ష

12-8-8 తేదీగల ఆంధ్రగజెట్‌లో ప్రచురింపబడిన నూతన ప్రణాళిక

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలు

భారతదేశ సంగీతము

## Theory (సిద్ధాంత భాగము)

లోయరుగ్రేడు పరీక్షకున్న సిలబసుతోడ ఈక్రింద నీయబడిన సిలబసు ఉండును

1. ప్రాథమిక పారిభాషిక పదములు, వాని అర్థములు
2. కె. వి శ్రీనివాస అయ్యంగారు రచించిన సంగీత గ్రంథములు, శ్రీ వి. సాంబమూర్తి రచించిన "South Indian Music Series" అను పుస్తకములో నిర్వచించిన ప్రకారము 'స రి గ మ' సాంకేతికములయొక్క సూత్రములు.
3. కర్ణాటక సంగీతము నందలి రాగములయొక్క విభజన : 12 మేళకర్త రాగములయొక్క పథకము : 12 చక్రములయొక్క పేర్లు. 'కటపయాది' సూత్రము, దానియొక్క వినియోగము.
4. ఈ క్రింది 30 రాగములయొక్క లక్షణములు (వివరముగా)
    1) తోడి 2) సావేరి 3) చక్రవాకము 4) వసంత 5) భైరవి
    6) ఆనందభైరవి 7) కీరవాణి 8) ఖరహరప్రియ 9) శ్రీరంజని
    10) దర్బారు 11) రీతిగౌళ 12) ముఖారి 13) హరికాంభోజి
    14) నాటకురంజి 15) కేదారగౌళ 16) సురటి 17) శహాన
    18) కాంభోజి 19) యదుకుల కాంభోజి 20) శంకరాభరణము 21) ఆరభి
    22) బేగడ 23) అఠాణ 24) దేవగాంధారి 25) నీలాంబరి 26) నాట
    27) పూర్వకళ్యాణి 28) షణ్ముఖప్రియ 29) కళ్యాణి 30) సారంగ.
5. మనోధర్మ సంగీతము, దానియొక్క స్వరూపములు : రాగ ఆలపన, నెరవు, కల్పన, స్వరములను విస్తరింపచేయు పద్ధతి, పల్లవి; వివరణ, స్వరూపము.
6. షడంగము లేక షోడశాంగము : చాపుతాళము, దానిరకములు; దేశాది, మధ్యాది తాళములు.

    గతి, మాత్ర-తాళదశ ప్రాణములు-ప్రాణములు, క్రియలు, అంగ, గ్రహ, జాతి, లయము, యతి-వీని పరిచయము

7. సంగీతస్వరూపములు వానివర్గీకరణము.

ఈ క్రింది సంగీతభాగములను గుఱించి అధికముగా తెలిసికొనవలయును.

8. గేయ నాటకములలో పాడబడు సంగీతభాగములు.

9. 10 గమకములు :—

(1) పదవర్ణము (2) రాగమాలిక (3) పదము (4) జావళి (5) తిల్లాన (6) దరువు (7) అష్టపది (8) తరంగము (9) కృతులలోని అలంకార భాగములు.

10. జానపదగేయములు, వానిస్వభావములు.

11. సంగీతమునకుగల ఛందస్సు :— ప్రాస .. యతి – అంత్యప్రాస

12. సంగీత గుణగ్రహణము.

13. గాయక గుణములు, గాయక దోషములు

14. సంగీతరచనలలో అగపడు ముద్రలు.

15. కర్ణాటక సంగీతముయొక్క చరిత్ర – ఆ చరిత్రకు ఈ క్రింది వాగ్గేయకారకులకు గల ప్రత్యేక సంబంధము. వాగ్గేయకారకుల జీవితచరిత్రలు, వారు కర్ణాటక సంగీతమునకు చేసిన సేవ :—

(1) జయదేవుడు (2) పురందరదాసు (3) రామామాత్యుడు (4) సోమనాధుడు (5) నారాయణతీర్థులు (6) భద్రాచల రామదాసు (7) వేంకటమఖి (8) క్షేత్రజ్ఞ (9) పైడాల గురుమూర్తిశాస్త్రి (10) త్యాగరాజు (11) ముత్తుస్వామి దీక్షితులు (12) శ్యామశాస్త్రి (13) అరుణాచల కవిరాయరు (14) గోపాలకృష్ణ భారతి (15) స్వాతి తిరునాళ్ (16) సుబ్బరాయశాస్త్రి (17) వీణ కుప్పయ్య (18) మైసూరు సదాశివ రావు (19) పట్నం సుబ్రహ్మణ్యయ్యరు (20) పల్లవి శేషయ్యరు.

16. 18, 19 శతాబ్దములలో దక్షిణ దేశములోని సంగీత స్థావరములు.

17. సంగీత వాద్యములలోని రకములు:— తీగ వాద్యములు, వాయువాద్యములు, తాళ వాద్యములు.

వీణ, ఫిడేలు, తాంబురా, గోటువాద్యము, ఫ్లూటు, నాగస్వరము, మృదంగము వీని నిర్మాణమును గుఱించిన సామాన్య విజ్ఞానము.

ఇందు తీగవాద్యములను శ్రుతిచేయుట.

[illegible] సంబంధించినంతవరకు గాత్రముయొక్క, కచేరీలలో వా వాద్యములయొక్క [illegible] తెలియుట.

18. పాటకచేరి, నృత్యము, కథాకాలక్షేపములలో వాడు ప్రక్కవాద్యముల ప్రక్కవాద్యములయొక్క పనులు లేక విధులు.

19. సంగీతధ్వని, శబ్దము, స్థాయి, తీవ్రత, స్వరములోని భేదములు, అనుప [illegible], ప్రతిస్పందనీయత; ప్రతిధ్వనులు, సంగీత విరామముల వాది, సంవాది, అనువాది, వివాది.

గాత్ర [illegible]యొక్క నమూనా మార్పు.

20. గ్రామఫోను, రేడియో, పాటకచేరి హాలుకు కావలసిన ప్రధానమైన అవసరములు.

21. పాటకచేరి హాలునకు, బహిరంగ రంగస్థలమునకు సంబంధించిన శబ్దశాస్త్ర విషయములు.

## అభ్యాస ప్రకరణము (Practical)

1. ఒక అటతాళ వర్ణము, 2. కాలములలోను, శ్యామశాస్త్రి రచించిన స్వరజతిని పాడుట, త్యాగరాజు రచించిన పంచరత్నములలో ఒక కీర్తన క్షేత్రజ్ఞుని రెండు పదములు, ఒక రాగమాలిక, 2 తిల్లానలు 3 జావళీలు 1 దరువు, 1 అష్టపది, 1 తరంగము, మరియు ఈ క్రింది కీర్తనలు.

| | |
|---|---|
| తోడి | కద్దనువారికి |
| సావేరి | శంకరి శంకరు |
| చక్రవాకము | ఎటులబ్రోతువో తెలియ |
| వసంత | సీతమ్మ మాయమ్మ |
| భైరవి | నీ పాదములే గతియని |
| ఆనందభైరవి | ఓ జగదంబ |
| కీరవాణి | వరము లొసగి |
| ఖరహరప్రియ | ప్రక్కల నిలబడి |
| శ్రీరంజని | మారువల్క |
| దర్బారు | యోచనా కమలా |
| రీతిగౌళ | జననీ నిన్నువినా |
| ముఖారి | ఏమని నీ మహిమ |
| హరికాంభోజి | ఎంత రాని తన |

| | |
|---|---|
| నాటకురంజి | మనసు విషయనట |
| కేదారగౌళ | నీలకంఠం భజేహం |
| సురటి | గీతార్థము |
| శహన | గిరిపై నెలకొన్న |
| కాంభోజి | కొసియాడిన నాపై |
| యదుకులకాంభోజి | నిను సేవించిన |
| శంకరాభరణము | అక్షయలింగ విభో |
| ఆరభి | సాధించెనే |
| బేగడ | నాదోపాసన |
| అఠాణ | ఇలలో ప్రణతార్తిహరుడనుచు |
| దేవగాంధారి | కరుణాసముద్ర |
| నీలాంబరి | అంబా నీలాయతాక్షి |
| నాట | జగదానంద కారక |
| పూర్వకళ్యాణి | నిన్నువినా సుఖ |
| షణ్ముఖప్రియ | మరి వేరె దిక్కెవరయ్యా |
| కళ్యాణి | నినువినా గతిగాన |
| సారంగ | నీవాడనే గాన |

గమనిక :— విద్యార్థులు ఈ కీర్తనలుగాని వీనితో సమానప్రమాణము గల ఇతర సాంప్రదాయ కీర్తనలుగాని పాడవచ్చును.

విద్యార్థులు వారు నేర్చుకొనిన వానిలో అధమము 6 కీర్తనల యొక్క స్వరూప అర్థమును తెలిసికొని యుండవలెను.

2. ఈ క్రింది 12 రాగముల ఆలాపన :—

(1) తోడి (2) సావేరి (3) భైరవి (4) ఆనందభైరవి (5) మోహన (6) కేదారగౌళ (7) శహన (8) కాంభోజి (9) యదుకులకాంభోజి (10) శంకరాభరణము (11) బేగడ (12) కళ్యాణి.

3. యోగ్యత :

(1) ఆది, రూపక, చాపు తాళములలో తోడి, సావేరి, భైరవి, ఆనందభైరవి, మోహన, కేదారగౌళ, కాంభోజి, శంకరాభరణము, బేగడ, కళ్యాణి రాగముల కీర్తనలకు స్వరకల్పన చేయకల్గియుండుటకు.

(2) నిర్ణయించిన 24 రాగములలో ఇచ్చిన సంగీత భాగమునకు 'స రి గ మ' లలో పాడగల్గియుండుటకు, వాయించగల్గి యుండుటకు.

(3) పాడిన, వాయించిన పాఠములకు స్వరములు చెప్పకల్గుటకు.

(4) వినిన, వాయించిన రాగ ఆలాపనలనుబట్టి రాగమును గుర్తింప గల్గియుండుటకు.

(5) వినిన లేక వాయించిన అపరిచితములైన పాటలయొక్క తాళములను గుర్తించుటకు

4. పైన చెప్పిన ప్రత్యేక పరీక్షలుగాక సామాన్య వినికిడి పరీక్షలు (Sight-singing) పరీక్షలును, సంగీత విరామముల పరీక్షలు, సంగీత వ్రాత పరీక్షలును ఉండును.

అభ్యాస పరీక్షలో గాత్రసంగీతముగాక ఈ క్రింది వాద్యములలోనైన పరీక్ష నియ్యవచ్చును.

వీణ, గోటువాద్యము, ఫిడేలు, జాలకోకిల్, ఫ్లూటుగాని, నాగస్వరముగాని, గాత్రపరీక్ష నిచ్చువారు తాంబురా శృతితో పాడవలయును.

గాత్రపాట పరీక్ష నిచ్చువారు, తాంబురా శృతి తాను వేయవచ్చును. లేదా పరీక్ష దరఖాస్తుదారుడు కాని ఏ ఇతర వ్యక్తిచేతనైన వేయించవచ్చును.

హయ్యరుగ్రేడ్ పరీక్ష ఈ క్రింది విధముగా నుండును :

| | మార్కులు |
|---|---|
| (1) వ్రాయవలసిన పేపరు – సిద్ధాంతభాగము, సంగీతముయొక్క చరిత్రపై 3 గంటలకాలము .... | 100 |
| (2) అభ్యాస పరీక్ష (Practical) .... | 100 |
| | 200 |

మార్కులు ఈ క్రింది విధముగా ఈయబడును.

| | Max | మొదటిశ్రేణి | రెండవశ్రేణి |
|---|---|---|---|
| సిద్ధాంతము, సంగీతము యొక్క చరిత్ర .... | 100 | 60 | 40 |
| అభ్యాసము .... | 100 | 60 | 40 |
| .... | 200 | 120 | 80 |

నూటికి 75 మార్కులు సిద్ధాంతభాగములో గాని, అభ్యాస భాగములో గాని, లేక రెండింటిలో గాని వచ్చిన విద్యార్థులు, విశేష ప్రజ్ఞతో ఉత్తీర్ణులైనట్లు ప్రకటింపబడును.

* * *

# శ్రీ వాగ్గేయకారకుల చరిత్రలు

1. **శ్రీ జయదేవులు** :— వీరు ఉత్తరదేశ బెంగాలు రాష్ట్రములో దిందుబిల్వం అనే గ్రామములో జన్మించిరి. 12 వ శతాబ్దమునాటివారు. బ్రాహ్మణోత్తములు. సంస్కృతభాషలో అసదృశమైన వాగ్విలాస వైభవము గల కవీంద్రులు. తండ్రి భోజదేవుడు. తల్లి రామాంబ. భార్య పద్మావతి, శ్రీకృష్ణభక్తురాలు. నేస్తులు పరాశరాదులు. దిందుబిల్వపు నివాసస్థుడు. ఉత్తరదేశస్థులైన శ్రీగోవర్ధనాచార్యుని శిష్యులలో నగ్రశ్రేష్ఠులు. తత్త్వచింతామణి, ప్రసన్నరాఘవనాటకము మొదలైన యనేకగ్రంథములు రచించిన నిపుణులు. శృంగారరసప్రధానమైన శ్రీరాధాకృష్ణ ప్రేమతత్త్వమును ద్వాదశసర్గసహిత మగునట్లు విలసిల్లెడి 'గీతగోవింద' (అష్టపది) మనుపేరిట గాంధర్వముగా విరచించిన యద్వితీయులు. ఈ జయదేవ కవీంద్రులు పందొమ్మిదవ యష్టపది వ్రాయునప్పుడు "స్మరగరళఖండనం, మమశిరసి మండనం, దేహిపదపల్లవ ముదారం" అని తలంపుకు వచ్చినప్పటికి వ్రాయక తాటాకును తనభార్య పద్మావతి చేతికిచ్చి యభ్యంగనస్నానార్థమై నది కేగుదెంచెను. వెంటనే శ్రీకృష్ణభగవానులు తలంటుకొన్న జయదేవస్వరూపముతో వచ్చి పద్మావతిని బిలిచి తాటాకును, లేఖినిని బుచ్చుకొని జయదేవునకు దోచినట్లుగా సాహిత్యమును రచించి పూర్తిచేసి అంతర్ధానమైరి. స్నానానంతరము జయదేవులు భార్యను తాటాకును, లేఖినిని దెమ్మని యడుగ నామె యాశ్చర్యముతో "ఇప్పుడే తాము వచ్చి వ్రాసియిచ్చిపోతి"రని చెప్పి తాటాకు నిచ్చెను. పూర్తిగా రచించిన దానిని జూచి యానందముతో "ఓ పద్మావతీ! నీవేమి సుకృతము చేసితివో కదా! భగవంతుడు నీకుదర్శనమిచ్చె"నని పొగడుచు నాయష్టపదియెనిమిదవ యడుగున 'జయతు పద్మావతీరమణ జయదేవకవి భారతీ భణిత మితిగీతం' అని 21 వ అష్టపదిలోను తన నామమునకు ముందును నామె పేరుబెట్టెనట. (వీరు శార్ఙ్గదేవుల కాలమునాటి వారుగా దెలియుచున్నది.) ఈ యష్టపదులు కీర్తనకు 8 పాదముల చొప్పున 24 కీర్తనలు, నాయికా, నాయకి, సఖులచే పాడబడుచుండును. సంగీతకీర్తనలకు అష్టపదులే ప్రప్రథమములుగా నున్నయవి యని తెలియుచున్నది. ఈ అష్టపదుల ననుసరించి "రామాష్టపది" రామకవియు, "శివాష్టపది" చంద్రశేఖరేంద్ర సరస్వతి కవియు రచించిరి.

2. **శ్రీ పురందర విఠలదాసు (కర్ణాటక సంగీత పితామహ)**:— వీరు 16 వ శతాబ్దములోనివారు. కర్ణాటక బ్రాహ్మణోత్తములు. భార్య సరస్వతిబాయమ్మ. మధ్వమతస్థులు. తండ్రి వరదప్ప. ధనికులు. కన్నడభాషలో గొప్ప పండితులు. భక్తాగ్రేసరులు. వీరుమొదట పూనాపట్టణమున షాహుకారై కోటీశ్వరులుగనుండి శ్రీపాండురంగవిఠలునిమీది భక్త్యతిశయమువలన తన యాస్తినంతయు దానధర్మముల

చేసిరి. సంగీత సాహిత్యములలో మిక్కిలి ప్రజ్ఞగలవారై యొక్కొక్క సమయమందు వీరు రచించిన కీర్తనములచే శ్రీ పాండురంగ విఠలుని ప్రసన్నత గాంచినవారై యుండిరి. వేదోపనిషత్తులను జనులకు బోధించిరి. వీరి యద్భుత చరిత్రము లెవరికి వ్రాయనలవిగావు. సంగీతములో నిప్పటికిన్ని వాడుకలోగల మాయామాళవగౌళ రాగములో ప్రారంభకులకు స్వరములను బోధించుట వీరే ప్రారంభించిరి. సంగీతము నేర్చుకొనుటకు వీలుగా స్వరావళి, అలంకారములు, గీతములు, ఠాయములు, సూళాదులు, ప్రబంధములు రచించిరి. వీరి కీర్తన లన్నియు వేదాంత విషయముగాను లెక్కకు మిక్కుటముగాను నున్నవి. మఱియు వీరికి 'కర్ణాటక సంగీత పితామహ' యని బిరుదు కలదు.

**3. శ్రీరామామాత్యుడు** (అభినవ భరతాచార్య):— వీరు 16–వ శతాబ్దమునాటివారు. తెనుగు నియోగి బ్రాహ్మణోత్తములు. తిమ్మామాత్యుల కుమారులు. 1550 వ సం॥రంలో విజయనగరము నేలిన శ్రీరామదేవరాజు కోరికపై స్వరమేళకళానిధి యను నొక గ్రంథము వ్రాసియుండిరి. ఇందు స్వర, వీణ, మేళరాగములు చర్చింపబడి యుండినవి. జనక జన్యరాగ పద్ధతిగూడ వ్రాసియుండిరి. 20 మేళములు, కొన్ని జన్యరాగములు రచించి ఉత్తమ, మధ్యమ, అధమ రాగవిభాగములను చేసియుండిరి. ముఖారిరాగము వీరికి శుద్ధప్రమాణము. శార్ఙ్గదేవుని 12 వికృతి స్వరముల పద్ధతికి వ్యతిరేకముగా వీరు 7 మాత్రమే పేర్కొనిరి. నవీనమైన నాల్గు తీగెల వీణ వీరికాలము నాటిదే. వీరు అభినవ భరతాచార్య అను బిరుదమును పొందియుండిరి. వీరు సంగీతములోను భాషావిషయములోను అనేక గ్రంథములు రచించిరి.

**4. శ్రీ సోమనాథపండితుడు:**— వీరు 15–16వ శతాబ్దమునాటి వారని తెలియుచున్నది. గోదావరిమండల నివాసులని వాడుక. వీరు ఆంధ్రులు. త్రైలింగ్య ద్విజులు. ముద్గలసూరి పుత్త్రులు. సంగీత సంస్కృతములయందు మహా ప్రజ్ఞగలవారు. శ్రీరామామాత్యుని రచన ననుసరించి గిర్వాణభాషయందు 1609 సం॥రము 'రాగవిబోధమ' యను లక్షణ గ్రంథమును రచించిరి. ఇందు శ్రీవారియొక్క కాలమునాటి 23 మేళకర్తలకు వీటినుండి పుట్టిన జన్యరాగములను వ్రాసియుండిరి. 15 వికృతి స్వరముల ఆధారమును బట్టి 60 మేళములను పేర్కొనిరి. వీరు సోమనాథీయ మను మీమాంస గ్రంథమునుగూడ రచించిరి.

**5. శ్రీ తీర్థనారాయణస్వామి:**— వీరు 16–వ శతాబ్దములోనివారు. ఆంధ్ర రాష్ట్రములోని కృష్ణాజిల్లా వాస్తవ్యులు. ఆంధ్రబ్రాహ్మణోత్తములు. శ్రీకృష్ణలీలాతరంగిణిని 12 సర్గలలో వ్రాసియుండిన పండితోత్తములు. వీరితరంగములు పల్లవి, అనుపల్లవి, చరణములు కలిగియున్నవి. వీరికి కడుపునొప్పి వ్యాధి యుండియున్నను వీరు సంచారార్థము తంజావూరు జిల్లా నాదుక్కావేరి అను

గ్రామమునకు వెళ్ళియుండి ఆ రోజు నిద్రించగా వైకుంఠేశ్వరుడు కనుపించి 'రేపు ప్రాతఃకాలమందు నీ యనుష్ఠానమైన తదుపరి కనబడు వరాహమువెంటఁ బోయి అది అంతర్ధాన మగుచోట నీ కృష్ణ లీలా తరంగిణిని గానము చేసిన పిమ్మట నీ కడుపునొప్పి వ్యాధి తగ్గునని చెప్పి అంతర్ధానమైరి. అదేరీతిగ ఆ వరాహము వెంట వెళ్ళగా నది భూపతిరాజ పట్టణములో వేంకటరమణస్వామి దేవళంబున నదృశ్య మయ్యెను. వెంటనే తన తరంగిణిని గానముచేసి శిష్యులకు నేర్పిరి. అందుచే నా గ్రామమునకు వరాహపురి యని పేరువచ్చెను. వీరి సమాధి ఆదేవళము దగ్గఱగానే యున్నది. శ్రీకృష్ణ జయంతి రోజున భక్తులందఱును శ్రీవారియొక్క తరంగములు పాడుచు, భజనలు చేయుచుందురు. ఇప్పటికిని వీరియొక్క ప్రతిమ అచ్చటనే యున్నది.

**6.** శ్రీ భద్రాచల రామదాసు :— వీరు 16 వ శతాబ్దములోనివారు. వీరు తెనుగు నియోగి బ్రాహ్మణోత్తములు. నివాసము నేలకొండపల్లె. కంచర్లకులోద్భవులు. లింగనమంత్రి కుమారులు. తల్లి కామాంబ. సంగీత సాహిత్యములందు గొప్ప ప్రవీణులు. వీరు భద్రాచల ప్రభావంబును విని శ్రీరాముల సేవించుతరి, నొక దినంబున భక్తులగు రఘునాధభట్టారాచార్యులు గారును, పిదప కబీరుదాసుగారు తన యింటికివచ్చి, వీరి భక్తికి సంతసించి, శ్రీరామతారక మంత్ర ముపదేశించి వెడలిపోయిరి. తదాది రామదాసుగారు (గోపన్న) ఈ తారకమంత్రమును జపించుచుండ నొకనాడు, శ్రీరామచంద్రులు ప్రత్యక్షమై "నీవు భద్రాచలము తాలూకా తహశ్శీలుదారు వౌదు వని" చెప్పి యంతర్ధానమైరి. తరువాత కొన్నాళ్ళకు భద్రాచల తహశ్శీలుదారుగా నుండి ఆ రోజులలో నైజాం సర్కారువారి ద్రవ్యమును శ్రీరామ కైంకర్యార్థము ఖర్చుపెట్టుటచే 12 సంవత్సరములు బందిఖానా విధించబడి యుండిరి. బందిఖానాయందు చాల కష్టబడుచు వీరు భక్తితో రచించి వ్రాసిన కీర్తనలు హృదయ రంజకములుగా యుండియున్నవి. వీరి కీర్తనలను అనేకము లిప్పుడు భజనకాలమందు భక్తులు పాడుచుందురు. వివరములు వీరు రచించిన చరిత్రయందు గానబడును.

**7.** శ్రీ వేంకటమఖి :—వీరికి వేంకటేశ్వర దీక్షితులను పేరు గలదు. వీరు 17–వ శతాబ్దములోనివారు. తండ్రి గోవింద దీక్షితారు. వీరు 2–వ కుమారులు అయియున్నారు. అన్నయగు యజ్ఞనారాయణ దీక్షితారు యొద్ద ఆరంభమున సంగీతము నభ్యసించి, అటు పిమ్మట ఉత్తర దేశపు పాటకుడగు శ్రీ తానప్పాచార్యుని యొద్ద సంగీత విద్య అభివృద్ధి చేసిరి. ఈ గురువును మనస్సున ధ్యానించి ఆరభి రాగమున "గంధర్వ జనతా ఖర్వదుర్వార గర్వభంజనురే" అను గీతమును రచించిరి. క్రీస్తుశకము 1660 సం॥లో చతుర్దండి ప్రకాశిక యను గ్రంథమును చోళమండలము నేలుచుండిన విజయరాఘవ భూపాలుని కోర్కెపై

రచించిరి. ఇందు వీణ, శృతి, స్వర, మేళ, రాగ, ఆలాప, తాన, గీత, ప్రబంధ తాళములను చర్చించి యుండిరి. రాగాంగ, ఉపాంగ, భాషాంగ, రాగముల లక్షణములను బట్టి శ్లోకములను వ్రాసి తన గీతములు నుదహరించిరి. జయదేవు రచన ననుసరించి త్యాగరాజస్వామిని స్తుతించుచు 24 అష్టపదులను వ్రాసి తరించియుండిరి. వీరిని గుఱించి కథ లెన్నియో గలిగియున్నవి.

8. **శ్రీ క్షేత్రజ్ఞులు** :—వీరు 17–వ శతాబ్దమునాటివారు. ఆంధ్రబ్రాహ్మణోత్తములు. చిత్తూరుజిల్లా చంద్రగిరి తాలూకా మువ్వపురి గ్రామకాపురస్థులు. కాని, కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు చరిత్రాత్మకముగా విమర్శించి కృష్ణాజిల్లా 'మొవ్వ' అనే గ్రామమని 1923 వ సంవత్సరమున ప్రకటించినారు. వీరు మధుర, తంజావూరు, గోల్కొండ, విజయనగర సంస్థానములందు బహుసత్కారములందిన మహాఘనులు. తెలుగుపదములను వ్రాసి తరించి గోపాలుని దర్శనమందిన మహాపుణ్యాత్ములు. సుమారు 4 వేల పదములు వ్రాసి మువ్వ గోపాల యని ముద్రతో రచించిరని తెలియుచున్నది. అప్పటి రాజుల కోర్కెపై తన పదములను వినిపించుచుండిరి. పదముల రచనలలో అద్వితీయులు. శ్రీ విజయరాఘవ నాయకుని కోర్కెపై శ్రీ విజయరాఘవ పంచరత్నములు రచించి శ్రీవారికి యంకితము నిచ్చెను. జయదేవుడే నారాయణ తీర్థులుగను, వీరు అపరనారాయణ తీర్థులుగా వా కాలమున యనుకొనబడు చుండిరి.

9. **శ్రీ పైడాల గురుమూర్తిశాస్త్రి (వేయిగీత)**:– వీరు తెలుగు ముఱికినాటి బ్రాహ్మణోత్తములు. తిరునల్వేలిజిల్లా కయత్తారు గ్రామకాపురస్థులు. వీరు 18 వ శతాబ్దములోని వారని తెలియుచున్నది. చతుశ్శాస్త్ర పండితోత్తములు. సంగీతములో మహాసమర్థులు. అనేక గీత, ప్రబంధ, కీర్తనలను రచించి తరించిన మహాఘనులు. వీరు 1000 గీతములను రచించుటచే వేయిగీత అని గూడ బిరుదుగలదు. మద్రాసులో చిన్నతనమునందే మణలి చిన్నయా మొదలియారుచే బహుసన్మానమొందిన ఘనులు. వీరు అనేక గీతములనే గాక ప్రబంధములను, కృతులను రచించి తమ స్వనామమునకే అంకిత మిచ్చి యుండిరి.

10. **శ్రీ ముద్దుస్వామి దీక్షితులు** :—వీరు 1775 – 1835 సం॥ల ప్రాంతములవారు. సంగీత త్రిమూర్తులలో రెండవవారు. తంజావూరు జిల్లాలోని తిరువారూరు అనే గ్రామమందు జన్మించిరి. హంసధ్వని రాగమును సృష్టించిన రామస్వామి దీక్షితులు వీరి తండ్రి, తల్లి సుబ్బమ్మగారు. వీరు వేంకటమఖి సంతతివారు. వీరికి పదియారు సంవత్సరములలోగానే క్రమాంతము, కావ్యనాటకాలంకారము, వేదాధ్యయనము, వ్యాకరణము, మఱికొన్ని వ్యాఖ్యానములు, సంగీతమును నేర్చుకొని మాంత్రిక, జ్యోతిష, వైద్యశాస్త్రములలో నతి సమర్థులై ప్రఖ్యాతిగాంచిరి. వీరికి వివాహమైన పిమ్మట మణలి యను గ్రామములో చిన్నయా

మొదలియారుగారివద్ద నున్నప్పుడు, వీరి యదృష్టవశమున చిదంబరనాథయోగి యను నొక మహా సిద్ధుడు వీరున్న గ్రామమునకు వచ్చినప్పుడు, వీరి భక్తికి సంతోషించి, శ్రీవిద్యామహామంత్ర ముపదేశించి తనవెంటనే కాశీక్షేత్రమునకు తీసికొని వెళ్ళెను. వీరు గంగాతీరమున అయిదు సంవత్సరములుండి, కర్ణాటక, హిందూస్థానీ సంగీతములందు పాండిత్యము సంపాదించిరి. అటుపిమ్మట కొన్నాళ్ళకు వీరు చిదంబరనాథయోగి యనుమతి బొంది తిరిగి వచ్చుచు, తిరుత్తణిచేరగా నచ్చట సుబ్రహ్మణ్యేశ్వర్లు ప్రత్యక్షమై నోటిలో పంచదారగడ్డ వేసి అదృశ్యమాయెను. అప్పటినుండి గురుగుహ ముద్రతో నవగ్రహకృతులు, నవావర్ణకృతులు, పంచలింగ స్థలకృతులను వ్రాసిరి. వీరు అపూర్వరాగములలో తానవర్ణములు, రాగమాలికలు, లక్షణ గీతములు వ్రాసిరి. తమ్ములు చిన్నస్వామి బాలస్వామి దీక్షితులు మధురకు వెళ్ళి అన్నగారు రచించిన కృతులు గానముచేసి మెప్పువడసిరి. పిమ్మట చిన్నస్వామి మరణించగా బాలస్వామి దుఃఖాక్రాంతుడై సేతుయాత్రకు వెళ్ళి తిరిగి ఎట్టయపురముచేరి ఆ రాజుచే ఆదరింపబడి వివాహమాడెను. ఈ వృత్తాంతము ముత్తుస్వామి విని, తమ్మునికొఱకుపోయి పెండ్లికుమారుడైయున్న సోదరుని చూచి సంతసించి వివాహమైన పిదప తిరిగి తిరువారూరు వెళ్ళిరి. 1835 సం॥లో రాజపుత్రుని వివాహమునకు ఎట్టయపురము వెళ్ళి కొంతకాలమునకు అనగా మన్మథనామ సంవత్సర తు॥కృష్ణ చతుర్దశినాడు శ్రీపురికేగిరి. వీరు కృతులన్నియు ఎక్కువగా సంస్కృతములో సుమారు 300 వ్రాసియుండిరి. అవి నారికేళ పాకముగా నుండును. వీరి శిష్యులు తిరుక్కడయూరు భారతి, తేవూరు సుబ్రహ్మణ్యయ్య, వడివేలు తిరువారూరు అయ్యాస్వామి మొదలగువారు.

11. శ్రీ త్యాగరాజయ్య:— వీరు 1759 – 1847 సం॥ ప్రాంతములవారు. సంగీత త్రిమూర్తులలో జ్యేష్ఠులున్నూ, కవిశేఖరులున్నూ, గాయక సార్వభౌములగు శ్రీ త్యాగరాజయ్యగారు తంజావూరు జిల్లాలోని తిరువారూరు అనే గ్రామమున జన్మించిరి. వీరి పూర్వీకులు ఆంధ్రదేశమునుండి దక్షిణ దేశమునకు వచ్చి నివాస మేర్పాటు చేసుకొనిరి. వీరు ములికినాటి తెల్గు వైదిక బ్రాహ్మణోత్తములు. ఈయన తల్లి మాతామహుడు గిరిరాజకవి. వీరి తాతగారి పేరు సుబ్రహ్మణ్యస్వామి. తండ్రిగారి పేరు రామబ్రహ్మస్వామి గారు. తల్లిగారి పేరు శాంతమ్మ. ఇంటిపేరు కాకర్లవారు. భారద్వాజస గోత్రీకులు. 35 వ యేట ప్రథమ భార్య మరణించెను. సంతతిలేదు. రెండవ భార్య పేరు పార్వతి. మహా యిల్లాలు. పతిభక్తురాలు. పతి జీవించియుండగనే ఈమెగూడ శ్రీపురి కేగెను. త్యాగరాజయ్యగారు తన అన్న కుమార్తెయగు సీతామహాలక్ష్మిని పెంచుకున్నట్లు వాడుక. ఆమెను సుబ్బరామయ్య యను సుజనునకిచ్చి పెండ్లిచేసెను. శ్రీ త్యాగరాజయ్య శొంఠి వేంకటరమణయ్యగారను గురువువద్ద సంగీతము నేర్చుకొనిరి. శ్రీ త్యాగయ్యగారు సంస్కృతాంధ్ర,

వేదశాస్త్ర, జ్యోతిష, సంగీత శాస్త్రములలో మిక్కిలి ఘనతవహించిన ఆంధ్రులు; వీరు మహాభక్తు లగుటయేగాక శ్రీరామోపాసకులై, తొంబదిఆరుకోట్ల శ్రీరామనామము జపించి శ్రీరామచంద్రులను ప్రత్యక్షముపొందిన మహనీయులు. వీరి తండ్రి గతించినపిమ్మట కొద్దియాస్తితోనే జీవితము గడుపుచుండిరి. శ్రీరామచంద్రుని యనుగ్రహమువలన గలిగిన జ్ఞానసంపత్తిచే శ్రీరామునిపై కీర్తనలు వ్రాయుచుండిరి. వీరు వీణ వాయించువారు. అతిమధురగాత్రము, ద్రాక్షాపాకమువంటి కవిత్వము. ఒక సమయమున నారదమహర్షి యొక సన్న్యాసిరూపమున వీరివద్దకు వచ్చి, స్వరార్ణవమను సంగీత గ్రంథమునిచ్చి అంతర్ధానమైరి. శ్రీ త్యాగయ్యగారు 2400 కృతులు రచించిరి. ఇవిగాక దివ్యనామ సంకీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలున్నూ మఱియు వీరు పుణ్యక్షేత్రములను సేవించునప్పుడు, ఆ యా దేవతలను గూర్చి మఱికొన్ని కీర్తనలుగూడ రచించిరి. ప్రహ్లాద, భక్తివిజయమును, రాగరత్నమాలిక నౌకాచరిత్రము అను గ్రంథములుగూడ రచించిరి. త్యాగయ్యగారు తమ మరణకాలము గుర్తించినవారై ముందుగా సన్న్యసించి, ది ౬–1–1847 సం॥రం, అనగా పరాభవనామ సంవత్సర పుష్య బహుళ పంచమినాడు తమ 88 వ సంవత్సరమున శ్రీపురికేగిరి. వీరి వార్షిక మహోత్సవము నతివైభవముతో గాయకులందఱు పలురాష్ట్రములందు గూడ సల్పుదురు. వాల్మీకి మహర్షి, మఱల రామాయణమును సంగీతమున గానము చేయుటకు శ్రీత్యాగయ్యగారి రూపమున యవతరించిరనియు, వాల్మీకిమహాఋషి 2400 శ్లోకములలో రామాయణమును రచించినటుల శ్రీ త్యాగయ్యగారు 2400 కీర్తనలలో రామాయణము రచించియుండిరనియు తెలియుచున్నది. సీతామహాలక్ష్మియను కుమార్తెకు ఒక పుత్రుడు మాత్రము జన్మించెను. ఆ పిల్లవానికి త్యాగరాజు అని పేరుబెట్టిరి. కాని అతడు 35 సంవత్సరములు పెరిగి పరలోకగతుడాయెను. వీరి సంతతివారు యిపుడు ఎవరు లేరని తెలియుచున్నది. శ్రీవారి అంతేవాసులు (శిష్యులు) వీణకుప్పయ్యర్, సుందరభాగవతార్, సభాపతిఅయ్యర్, సుబ్బయ్యర్ మొదలగువారు.

12. **శ్రీ శ్యామశాస్త్రులు:—** వీరు 1763 — 1827 సం॥ ఆ ప్రాంతములవారు. సంగీతత్రిమూర్తులలో మూడవవారు. వీరు తంజావూరుజిల్లాలో తిరువారూరు అనే గ్రామములో 1763 సం॥రం చిత్రభాను నామసంవత్సర మేష రవి కృత్తికా నక్షత్రమున జన్మించిరి. గౌతమ గోత్రీకులు, బోధాయన సూత్రము. తండ్రి విశ్వనాథ అయ్యర్. ఈ శ్యామశాస్త్రిగారు జన్మించుటకుముందు తల్లిదండ్రులు తిరువారూరి యందున్న శ్రీ కంచి కామాక్షీదేవి పూజోపచారకులు. వీరికి సంతతి లేకపోవుటచే శ్రీ కామాక్షీదేవి నత్యంతభక్తితో పూజించుచు ప్రతి నెలయొక్క కడపటి శనివారమందు శ్రీ వేంకటాచలపతి ప్రీతిగా బ్రాహ్మణ సంతర్పణము నొనర్చుచుండిరి. ఇట్లు ఒక సంతర్పణము జరుగుచుండ శ్రీ వేంకటాచలపతి భక్త

ముదుసలి బ్రాహ్మణునకు ఆవేశించి శ్యామశాస్త్రులవారి తల్లిదండ్రులకొక సంవత్సరములోగా నొక పుత్రుడు కలుగునని దీవించెను. ఆ ప్రకారమే వీరితల్లి గర్భవతియై నవమాసములు పూర్ణమైన పిమ్మట 10–వ మాసములో నిర్ణీతకాలమందు శ్యామశాస్త్రులవారిని గనెను. వీరికి మొదట వేంకట సుబ్రహ్మణ్యమని పేరు పెట్టిరి. కాని ముద్దునకు శ్యామకృష్ణ యని పిలుచుచుండిరి. వీరు బాల్యమునందే సంస్కృతాంధ్రభాషల యందు ప్రగల్భులై మేనమామయొద్ద కొలదిగ సంగీతవిద్య నభ్యసించి 18 వ యేట తల్లిదండ్రులతోగూడ తంజావూరు వచ్చిరి. ఒకనాడు కాశీనుండి యాత్రార్థియై వచ్చిన ఆంధ్ర బ్రహ్మణోత్తముడగు సంగీతస్వామి శ్యామశాస్త్రులుగారి యింటికివచ్చి భిక్షకై పిలువబడి వచ్చినప్పుడు శ్యామశాస్త్రులు గారియొక్క భవిష్యత్తును చెప్పుటయేగాక, అపూర్వరాగ తాళ ప్రస్తారక్రమములను దెలిపి గాంధర్వ గ్రంథముల నిచ్చి తాను వెడలిపోవునప్పుడు శ్యామశాస్త్రిగారిని పిలిచి ఓ శ్యామా! సంగీతశాస్త్రమందు గొప్ప పండితుడవైతివి. ఇంకను సంస్థాన గాయకుడగు పచ్చిమిరియం ఆది అప్పయ్యగారి సంగీతమును తరుచుగా వినుచుండుము, అని చెప్పి కాశీకి వెళ్ళెను. పిమ్మట శ్యామశాస్త్రులు గారు అటులనే చేసి ఆది అప్పయ్యగారి ప్రేమపొంది శ్రీకామాక్షియొక్క అనుగ్రహము నొందిన శ్యామశాస్త్రులు మహాపురుమ డగుటచే శ్యామకృష్ణ ముద్రతో అనేక కృతులు, తానవర్ణములు, స్వరజతులు, నవరత్న మాలికలు రచించి మహాగాయకుడని పేరుపొందిరి. వీరు మాంజి, కలగడ, చింతామణి మొదలగు అపూర్వ రాగములను గూడ కల్పించిరి. వీరు మానవస్తుతికి సంతోషించువారు కారు త్యాగరాజయ్యగారికి వీరు మిత్రులగుటచే వీరిరువురును తమ తమ రచనలను విమర్శించి సరిచూచుకొనెడివారు. వీరు సుమారు 300 కృతులు రచించిరి. అవి వారి ప్రీతిగల దేవిని స్తుతించునవియై యున్నవి. అవి కదళీపాకముగా నుండును. ఎక్కువ ప్రచారములో లేవని తెలియు చున్నది. ముందు వీరిభార్య శ్రీపురికేగెను. భార్య గతించిన వెంటనే అయిదు రోజులే నాకు ఆయువు గలదని శ్యామశాస్త్రులు గారు అందరితో జెప్పి ఆ నిర్ణీతకాలమగు ఐదవదినమున 1827 సం॥రం వ్యయ సంవత్సర మకరమాస శుక్లదశమి రోజున తమ 64 వ సంవత్సరమున శ్రీపురికేగిరి. వీరికి పంజుశాస్త్రి, సుబ్బరాయశాస్త్రి అను ఇద్దరు కుమారులు గలరు—శ్రీవారి అంతేవాసులు, (కుమార్డు) సుబ్బరాయశాస్త్రి, ఆలచూరుకృష్ణయ్యదాసరి మొదలగువారు.

**13.** శ్రీ అరుణాచల కవిరాయలు:— వీరు 1711 – 1778 సం॥ ప్రాంతములవారు. తంజావూరుజిల్లా తిళ్లైయాడి గ్రామకాపురస్తులు. సంగీత విద్యా సమర్థులు: తండ్రి నల్లతంబిపిళ్ళె. తల్లి వల్లియమ్మ. అరవభాషలో పంచలక్షణములు తెలిసిన మహావిచక్షణులు. కంబరామాయణమును అర్థప్రసంగము

చేయుటయందు వీరు మహా ప్రవీణులు. అరవభాషలో కీర్తనలు రచించిన వారిలో వీరు పదునెనిమిదవ వారు. వీరు చిన్న వయస్సులోనే మిక్కిలి విద్య నభ్యసించి వివాహము చేసికొన్న తరువాత గూడ ధర్మవరమందు విద్యనభ్యసించిరి. వీరుబంగారము, వెండివర్తకము చేయువారగుటచే వ్యాపారరీత్యా నొకప్పుడు ధర్మవరములో సంగీతముపాడుటచే నచ్చటి మఠాధిపతి వీరిక శెఖాజీయను పేరు పెట్టెను. వీరు శ్రీమద్రామాయణ కథాసందర్భము లనుసరించి ఆ యా రసములకు దగిన రాగములతో ఆరవ కాండము వరకు అరవ కీర్తనములు రచించి మణలి ముత్తుకృష్ణ మొదలియారి సభలో శ్రీ రామస్వామి దీక్షితులు మొదలైన విద్వాంసులయెదుట వినిపించి కనకాభిషేకము జెంది కీర్తిబొందిరి. తరువాత కొంతకాలమునకు వీరు శ్రీరంగము వెళ్ళి అచ్చటి దేవాలయ పూజారి కోరిక ననుసరించి 'ఏన్ పళ్ళి కొండీరయ్యా' అను కీర్తనమును యింక రామాయణ కీర్తనములు అనేకము పాడి వారిచే బహుమానములను బడసిరి. వీరికి ఇరువది మంది శిష్యులుండిరి.

14. శ్రీ గోపాలకృష్ణ భారతి:—వీరు 1811–1881 సం॥ల ప్రాంతములవారు. అరవ బ్రాహ్మణులు. తంజావూరుజిల్లా నాకిమనం గ్రామ కాపురస్తులు. తండ్రి రామస్వామి భారతి. శివభక్తులు. గొప్పవైణికులు. గోపాలకృష్ణ భారతి వేదములు పఠించి యోగవిద్య నభ్యసించిరి. సంగీతవిద్యయందును గూడ పండితులు. వీరు రక్తిరాగ, దేశీయరాగములయందే గాక, కొన్ని యపూర్వరాగములయందు గూడ గేయకల్పనా చమత్కారములు వెలయునట్లనేక కీర్తనములు గోపాలకృష్ణ ముద్రతో జెప్పియున్నారు. సంగీత కాలక్షేపములచే దొరకిన ధనమును, దాన ధర్మములకు వినియోగించుచుండెడివారు. నందనార్ చరిత్రమును నాటకముగా వ్రాసి ప్రదర్శింపించిరి. కందప్ప చెట్టియారు అను ధనవంతుడు ఈ నాటకమును చూచి బహుమతి యిచ్చెను. శెషె యను ఫ్రెంచియుద్యోగి యీనాటకము ముద్రింపించెను. ప్రస్తుతము ఒక్క ప్రతికూడ లేదని తెలియుచున్నది. జ్ఞానచిందు, జ్ఞానకుమ్మి యను గ్రంథములను, ఆయన్ పాగైనయనారు చరిత్రము, తిరునీలకాంతనయనారు చరిత్రము, కారైకాల్ అమ్మయారు చరిత్రము అను సంగీతనాటకములను వ్రాసిరి. మరియు నందిబిందు మొదలైన సంగీత లక్షణములను పునరుద్ధరించిరి. వీరు బ్రహ్మచర్య వ్రతములో డెబ్బది యేండ్లవరకు జీవించి, 1831 వ సంవత్సరము మహాశివరాత్రినాడు శ్రీపురి కేగిరి. వీరి కీర్తనములు దక్షిణాది సంగీత విద్వాంసులు ముఖ్యముగా పాడుచుండుట నేటికిని వినవచ్చును. అరవములో కీర్తనములు చేసినవారు: 1. సుందరమూర్తి స్వామి (తేవారములును చేసియున్నారు) 2. తిరుజ్ఞాన సంబంధస్వామి 3. మాణిక్యవాచకస్వామి మొదలగువారు.

15. శ్రీ స్వాతీతిరునాళ్ :— (కులశేఖర మహారాజు) వీరు 1829–1847 సంవత్సరములలో తిరువాన్కూరు మహారాజుగారు 16–4–1813 సంవత్సరములో జనన మొందిరి. సంస్కృతము, మలయాళము, అరవము, మరాటీ, హిందూస్థానీ, తెనుగు, మణిప్రవాళ భాషలయందు పండితులు అనేక పదములు, రాగమాలికలు, కీర్తనలు, వర్ణములు, తిల్లానాలు, వీటికి స్వరములు కల్పన చేసి, పద్మనాభ యను ముద్రతో నూరువందలకుపైగా రచించియుండిరని తెలియుచున్నది. విద్వాంసులను ఆదరించెడివారు. శ్రీ పరమేశ్వర బాగవతార్, శ్రీ గోవిందమారార్, శ్రీ వడివేల్ గార్లు వీరి యాస్థానమునందు పండితులుగా యుండెడివారు. శ్రీ స్వాతీతిరునాళ్ (కులశేఖర మహారాజు) గారు దక్షిణ హిందూదేశపు సంస్థానములకు చెందిన రాజకవులలో ఉన్నతపీఠ మలంకరించి యుండిరి.

16. శ్రీ సుబ్బరాయశాస్త్రి :— వీరు 1803 సం॥ రములో అనగా దుందుభి నామ సం॥ ర సింహమాస కృత్తిక నక్షత్రమున జన్మించిరి. శ్రీ శ్యామశాస్త్రిగారి యొక్క రెండవ కుమారులు. సంస్కృతము, తెనుగు, అరవము సంగీతముల యందు గొప్ప పాండిత్యము సంపాదించియుండిరి. వీరికి మొదటి గురువు వీరి తండ్రి గారే. తరువాత శ్రీ త్యాగరాజయ్యగారు. ఈయన కుమార అను ముద్రతో స్వర జతులు, స్వరసాహిత్యము, చిట్టస్వరములతో కృతులును రచించియుండిరి. వీరి యొక్క రచనలను శ్రీ త్యాగరాజయ్యగారు కొనియాడెడివారు. ఫిడేలు వాయిద్యములో ఘహాఘనులు. 1862 సం॥రం దుర్మతి సంవత్సర చాపమాస కృష్ణ దశమీ రోజు ప్రాతఃకాలమున సంధ్యావార్చి దత్తం అనుచు గంగ వదలి తా నిక రెండుగంటలలో శ్రీ పురి కేగెద నని దెల్పిరి. జనులందరు గూడిరి. ఉదయార్ పాళయంరాజుగారుగూడ వచ్చి మీకు ఏమైన కోర్కె గలదా యని ప్రశ్నింపగా (శ్రీసుబ్బరాయశాస్త్రి) అంబకు నాపై సంపూర్ణ కటాక్షము గలిగి యుండ నాకు ఏమి కావలయును. అని శ్రీవారు చెప్పిన నిర్ణీతకాలమునకే శ్రీపురి కేగిరి. వీరి కుటుంబమునకు ఆరాజుగారు చాల సహాయపడుచుండెడివారు. వీరియొక్క అంతేవాసులు (శిష్యులు) అన్న స్వామిశాస్త్రి, కంచి కాశిశాస్త్రి మొదలగువారు.

17. శ్రీ వీణకుప్పయ్యర్ :– వీరు 19–వ శతాబ్దమువారుగా తెలియుచున్నది. బ్రాహ్మణోత్తములు. వీరు సామవేద; భారద్వాజస గోత్రీకులు. శ్రీ త్యాగరాజయ్య గారి ప్రియశిష్యులు. తండ్రిపేరు సాంబమూర్తి శాస్త్రిగారు. వీరు నారాయణగౌళ రాగము పాడుటయందు మహా గొప్ప గాయకులు. అందువలన నారాయణగౌళ కుప్పయ్యర్ అను పేరుగూడ వీరికి గలదు. వీరు ఫిడేలు జంత్రము గూడ చాలా గొప్పగా వాయించువారు. సంగీత రత్నావళి, పల్లవి స్వరకల్పవల్లి అను రెండు గ్రంథములు రచించి యుండిరి. వీరికి గానచక్రవర్తి అను బిరుదు గూడ గలదు.

వీరు మహాభక్తులు. కులదైవము రాధా రుక్మిణీసమేత శ్రీ వేణుగోపాలస్వామి. అందువలన గోపాలదాస అను ముద్రతో అనేక కృతులు రచించిరి. మఱియు తానవర్ణములు గూడా రచించియుండిరి. కొచ్చిను సంస్థాన సంగీత విద్వాంసులు. మద్రాసునందు సంగీతవ్యాప్తి చేసియుండిరి. వీరికి ముగ్గురు కుమారులు గలరు. కృష్ణస్వామి, రామస్వామి, త్యాగయ్యర్‌గార్లు. గురువుగారు యింటలేని సమయములో వారి వీణను కుప్పయ్యర్ వాయించినందున కోపమునకు పాత్రులై క్షమింపబడిరి. వీరియొక్క తండ్రిగారు గొప్ప వైణికులు. వీరికి, సాంబయ్య, (సాంబమూర్తి శాస్త్రి) వాయించవలె (శివుడు దైవము) వినవలెనని కీర్తిగూడ గలదు.

18. **శ్రీ మైసూరు సదాశివరావు** :— వీరు మహారాష్ట్ర బ్రాహ్మణోత్తములు. మైసూరు సంస్థాన ఆస్థాన విద్వాంసులు. వాలాజాబాద్ వెంకటరమణ భాగవతారు గారి శిష్యులు. అనేక కృతులు, వర్ణములు, తిల్లానాలు, స్వంత ముద్రతో వ్రాసిరి. వీరి కృతులలో అనేకము స్వరసాహిత్యములను గలిగియుండుటచే మిక్కిలి రంజకములుగా యుండియున్నవి.

19. **శ్రీ పట్నం సుబ్రహ్మణ్యయ్యర్** :— వీరు 1845–1902 సం॥రముల ప్రాంతములవారు. అష్టసహస్రశాఖా బ్రాహ్మణోత్తములు. సామాన్య కవులలో గొప్పవారు. మొట్టమొదట వీరు మేళత్తూరు శ్రీ గణపతిశాస్త్రిగారియొద్ద సంగీతవిద్య నభ్యసించి పిమ్మట మానంబు చావడి శ్రీ వెంకటసుబ్బయ్యర్ గారి వద్ద అభివృద్ధి పొందిరి. మొదట వీరిగాత్రము మహాకఠినము. ఎక్కువ సాధనపై గాత్రము మెరుగుతు వచ్చినది. నూట ఎనిమిదితాళములలో, నూట ఇరువది యెనిమిది అక్షరకాలములుగల, సింహనందన తాళమున పల్లవినిగూర్చి పాడిన మహాఘనుడు. తాళజ్ఞానములో వీరికి సమకాలికులు ఆ రోజులలో లేరని తెలియుచున్నది. మొదట తిరువయ్యారులో నివసించియుండిరి. పిమ్మట కొంతకాలమునకు చెన్నపట్టణమున నివాస మేర్పాటు చేసికొని యుండిరి. అందువల్ల పట్నం శ్రీ సుబ్రహ్మణ్యయ్యర్ అను నామముతో పిలువబడిరి. వీరికి 32–వ సంవత్సరములో వివాహమైనది. కృతులు, తానవర్ణములు, జావళీలు, తిల్లానాలు, మొత్తం షుమారు నూరు రచియించి వ్రాసియుండిరని తెలియుచున్నది. బేగడరాగము వీరి స్వంతసొమ్ము. శ్రీ త్యాగరాజయ్యగారి రచన ననుసరించి, వీరు కృతులను వ్రాసియుండిరి. రాగభాగము విశదీకరించుచు గానముచేయువారు. వీరు తమ రచనలు, వేంకటేశ్వర యను ముద్రతో తెనుగు, అరవము, సంస్కృతములందు రచించి యుండిరి. వీరియొక్క ముఖ్యమైన అంతేవాసులు (శిష్యులు) రామనాథ్ శ్రీ శ్రీనివాసయ్యంగారు మొదలగువారు.

20. **శ్రీ పల్లవి శేషయ్యర్** :— వీరుతెనుగు ముఱికినాటి బ్రాహ్మణోత్తములు. సేలంజిల్లా, వెయ్‌క్కరపట్టి గ్రామకాపురస్థులు. లక్షణలక్ష్య విద్వాంసులు.

గొప్ప పల్లవిపాఠకులు. శ్రీరామభక్తులు. ఎవరును పాడలేనట్లుగా సావేరి రాగమును ఎనిమిది గంటల కాలము పాడి లోగడ సావేరి రాగము పాడినవారి నోడించిరి. వీరు శ్రీ త్యాగరాజయ్యగారి శిష్యుడగు సుబ్బయ్యర్ కుమారులు. అనేక కృతులు, వర్ణములు, తిల్లానాలు తమ స్వంత ముద్రతో రచించిన మేటి.

1. ఆంధ్రపదములు రచించిన కవులు, 2. అరవపదములు రచించిన కవులు. వివరములు :—

1. ఆంధ్రపదములు రచించినవారు :— కైలాసపతి ముద్రతో శ్రీ ఘటపల్లవి వారున్నూ, బొల్లవరము ముద్రతో శ్రీ బొల్లపురమువారున్నూ, జటపల్లి గోపాలముద్రతో శ్రీ జటపల్లి వారున్నూ, శోభనగిరి ముద్రతో శ్రీశోభనగిరివారున్నూ వినుకొండ విజయరామ ముద్రతో శ్రీ వినుకొండవారున్నూ, రామాపురముద్రతో శ్రీ శివరామపురమువారున్నూ, వేణంగి ముద్రతో శ్రీ వేణంగివారున్నూ, మల్లికార్జునముద్రతో శ్రీ మల్లికార్జునుడున్నూ, మువ్వగోపాల ముద్రతో శ్రీ క్షేత్రజ్ఞులు వీరందరు 17–వ శతాబ్దములోనివారు. మఱియు పై కవులందరు ఆంధ్రదేశమున త్రైలింగ్య బ్రాహ్మణోత్తములై యుండిరి.

2. అరవపదములు రచించినవారు :— శ్రీవైదీశ్వరన్‌కోవిల్ శ్రీ సుబ్బరామయ్యర్, శ్రీ ముత్తుతాండవరు, శ్రీ పాపవినాశ మొదలియార్, శ్రీ ఘనంకృష్ణయ్యర్, శ్రీ శంకరాభరణం నరసయ్య మొదలగువారు.

* * *


వీణ.
1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24

ఓమ్

శ్రీరస్తు

క్రొత్త

# సంగీత విద్యా దర్పణము

## 1. సంగీతోత్పత్తి

శ్లో॥ ఓంకారంచ పరబ్రహ్మ యావదోంకార సంభవః ।
అకారోకారమాకార ఏతే సంగీత సంభవాః ॥

శ్లో॥ అకారో విష్ణురూపంచ ఉకారో బ్రహ్మరూపకం ।
మకారో భర్గరూపంచ సర్వ మోంకారరూపకం ॥

తా॥ ఓంకారము పరబ్రహ్మ స్వరూపము. ఆ ఓంకారమునందే యావత్తుజగము పుట్టెను. అందులో అకార, ఉకార, మకారములచే మూడక్షరముల వలన సంగీతము పుట్టెనని భావము. అందు అకారము విష్ణుస్వరూపమనియు, ఉకారము బ్రహ్మస్వరూపమనియు, మకారము రుద్రస్వరూప మనియు, ఈ త్రిమూర్తుల స్వరూపమే ఓంకారమని యర్థము.

## 2. సంగీత విభాగము

శ్లో॥ మార్గదేశివిభాగేన సంగీతం ద్వివిధం మతమ్ ।
ద్రుహిణేన యదుద్దిష్టం యదుక్తం భరతేన చ ।

శ్లో॥ తత్ర దేశీయయా రీత్యా యత్స్యాల్లోకానురంజనమ్।
దేశే దేశే ను సంగీతం తద్దేశీత్యభిధీయతే॥

తా॥ సంగీతము మార్గమని, దేశి యని రెండు విధములు. అందు మార్గము అనగా ఈశ్వర ప్రణీతమై భరతాదులచే ప్రకటింపబడిన సంగీతము మార్గ మనంబడును. దేశి అనగా ఆ యా దేశసంబంధములగు రీతులై, ఆ యా దేశపు జనులను రంజించు సంగీతము దేశి అనంబడును.

## 3 సంగీత శబ్దార్థము

శ్లో॥ గీతవాదిత్ర నృత్యానాం త్రయం సంగీత ముచ్యతే॥

తా॥ గీత, వాద్య, నృత్యములు మూడును సంగీత మనంబడును

అన్యైశ్చ రాగస్వరైశ్చ తాళైశ్చ త్రిభిః సంగీత ముచ్యతే॥

తా॥ రాగము, స్వరము, తాళములనే మూటి చేరికయు సంగీత మనంబడును.

## 4. సంగీత ఫలితార్థం

శ్లో॥ త్రివర్గఫలదా స్సర్వే దాన యజ్ఞ జపాదయః।
ఏకం సంగీత విజ్ఞానం చతుర్వర్గ ఫలప్రదమ్॥

శ్లో॥ హారిశాదిస్తుతే ధర్మో ధనకామా నృపాదితః।
నిష్కామ స్తదనుష్ఠానా న్మోక్షమాప్నో త్యసంశయమ్॥

తా॥ దాన యజ్ఞ జపాదు లన్నియును, ధర్మార్థకామము లనే త్రివర్గఫలము నిచ్చును. ఒక్క సంగీతజ్ఞానమువలన ధర్మార్థకామమోక్షము లనే చతుర్వర్గఫలము నిచ్చును. హరిహరాదులను స్తోత్రము చేయుటవలన ధర్మమును, రాజులు మొదలగువారి వలన ధన కామములను గలుగును. ధన కామాపేక్షలేక కేవలము భగవంతుని గురించి సంగీతానుష్ఠానము చేసిన యెడల మోక్షమును నిస్సందేహముగా పొందుచున్నాడు.

## 5. నాదోత్పత్తి

శ్లో॥ ఆత్మా వివక్షమాణోయం మనః ప్రేరయతే మనః।
నాభిస్థవహ్నిమాహంతి స ప్రేరయతి మారుతమ్॥

శ్లో॥ బ్రహ్మగ్రంథిస్థితో నాదః క్రమా దూర్ధ్వపథే చరన్
నాభిహృత్కంఠమూర్ధాస్యే ష్వావిర్భవతి స ధ్వనిః
నాదేతిసూక్ష్మశ్చ పుష్టోపుష్టశ్చ కృత్రిమః
ఇతి పంచభిధాం ధత్తే పంచస్థానస్థితః క్రమాత్ ॥

తా॥ తనచేత విచారింపబడిన యీ యాత్మ మనస్సును ఉద్బోధించును. ఆ మనస్సు నాభియందున్న అగ్నిని కొట్టును. ఆ యగ్ని వాయువును ప్రేరేపించును. ఆత్మ, మనస్సు, అగ్ని, వాయువు ఈ నాలుగున్ను కారణములై నాదమును పుట్టించును. బ్రహ్మగ్రంథియందున్న ఆ నాదము ఊర్ధ్వముఖముగా సంచరించుచు క్రమముగా నాభి, హృదయము, కంఠము, మూర్ధము, ఆస్యము, వీటియందు పుట్టుచున్నది. ఈ నాదము నాభియందు అతి సూక్ష్మముగను, హృదయమందు సూక్ష్మముగను, కంఠమునందు పూర్ణముగను, శిరమునందు అపూర్ణముగను, ఆస్యమందు కృత్రిమముగను పుట్టుచున్నది.

## 6. నాదలక్షణము

శ్లో॥ న నాదేన వినా గీతం న నాదేన వినా స్వరః ।
న నాదేన వినా రాగ స్తస్మా న్నాదాత్మకం త్రయమ్॥

శ్లో॥ గీతం నాదాత్మకం వాద్యం నాదం వ్యక్తం ప్రశస్యతే ।
తద్ద్వయానుగతం నృత్యం నాదాధీన మత త్రయమ్॥

శ్లో॥ నాదేన వ్యజ్యతే వర్ణః పదం వర్ణా త్పదా ద్వచః ।
వచసో వ్యవహారోయం నాదాధీన మతో జగత్ ॥

శ్లో॥ నాదోపాసనయా దేవా బ్రహ్మ విష్ణు మహేశ్వరాః ।
భవంత్యుపాసితా నూనం తస్మా దేతే తదాత్మకాః॥

తా॥ గీతము, స్వరము, రాగము ఈ మూడున్ను నాదమును విడిచియుండవు గాన ఇవి నాదాత్మకంబు. గీతము నాదాత్మకము, వాద్యము నాదముయొక్క వివరణచే ప్రకాశింపబడుచున్నది నృత్యము గీతవాద్యముల ననుసరించి యున్నదిగాన, నీ మూడును నాదాధీనము. నాదము వలన అక్షరమును, అక్షరముచే పదమును, పదముచే వాక్యమును, వాక్యముచే లోకవ్యవహారమును,

అగుటవలన వీరితోకూడిన యావజ్జగత్తు నాదాధీనము. అట్టి నాదము నుపాసించుటకే బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముగ్గురును, ఉపాసించబడినవా రగుచున్నారు గాన, ఈ త్రిమూర్తులున్నూ నాదాత్మకులు.

## 7. నాదశబ్దార్థము

శ్లో॥ నకారం ప్రాణనామానం దకార మనలం విదుః
జాతః ప్రాణాగ్నిసంయోగా త్తేన నాదోఽభిధీయతే॥

తా॥ నాదం మను రెండక్షరములలో 'న' అను యక్షరము ప్రాణమని ప్రసిద్ధమై యుండును. 'ద' అను నక్షరము అగ్నిరూపమని చెప్పఁబడినది. ఈ కారణముచేత ప్రాణాగ్నులయొక్క సంయోగమువలన 'నాద' మను శబ్దమయ్యెను.

## 8. నాదవిభజన

శ్లో॥ ఆహతోఽనాహతశ్చేతి ద్వేధా నాదో నిగద్యతే
తత్రచానాహతం నాద మేకాగ్రస్య సమానసః॥

శ్లో॥ గురూపదిష్టమార్గేణ మహాంతః పర్యుపాసతే
దశరక్తివిహీనత్వా న్న మనోరంజకో నృణాం॥

శ్లో॥ తస్మా దాహతనాదస్య శ్రుత్యాదిద్వారతోఽఖిలమ్
గేయం వితన్యతే లోకరంజనమ్ భవభంజనమ్॥

తా॥ నాదము 'ఆహతము' 'అనాహతము' అని రెండు విధములు. అందులో అనాహత నాదము నిశ్చలమనస్సు గలవానికే సాధ్యము. ఈ అనాహత నాదమును గురువులచే నుపదేశింపబడిన మార్గము చేత ఋషు లుపాసించుచున్నారు. అది యందు రక్తిలేకపోవుటచే జనులకు మనస్సంతోషము కలుగదు గాన ఆహత నాదమును శ్రుత్యాది ముఖముగా తెలిసికొనినయెడల జనులకు ఆనందమును, పాపనాశనమును సంపూర్ణముగా చేయుచున్నది.

## 9. నాద వ్యవహారము

శ్లో॥ వ్యవహారే త్వసౌ త్రేధా హృది మంద్రోఽభిధీయతే
కంఠే మధ్యో మూర్ధ్ని తారో ద్విగుణశ్చోత్తరమ్॥

తా॥ ఈ నాదము హృదయమునందున్నప్పుడు 'మంద్ర'మనియు కంఠమందున్నప్పుడు 'మధ్య'మనియు, మూర్ధమందున్నప్పుడు 'తార' మనియు చెప్పఁబడును హృదయ కంఠ మూర్ధము అను మూఁడుస్థానములందు నేయే ప్రమాణముగా నుండునో ఆనాదము ఒకదానికంటె నొకటి ఎక్కువగలదై యుండును. కనుక వీనికి మంద్ర మధ్య తారములని పేరు కలిగియున్నది.

## 10 శ్రుతిలక్షణము

శ్లో॥ ప్రథమశ్రవణాచ్ఛబ్ద శ్శ్రూయతే హ్రస్వమాత్రకః
సా శ్రుతి స్సంపరిజ్ఞేయా స్వరావయవలక్షణా॥

శ్లో॥ శ్రుతిభ్యశ్చ స్వరా షడ్జ ఋషభ గాంధార మధ్యమాః
పంచమో ధైవత శ్చాథ నిషాద ఇతి సప్త తే॥

శ్లో॥ శ్రుతిభ్య స్స్యుః స్వరా స్స్వర్వే స్వరేభ్యో గ్రామసంభవః
గ్రామేభ్యో జాతయో జాతాః జాతిభ్యో రాగసంభవః॥

తా॥ శ్రుతియనగా శ్రవణమువల్ల ముందుగా నేశబ్దము వినబడుచున్నదో అది షడ్జమము మొదలగు స్వరావయవలక్షణముగల హ్రస్వమాత్రక శబ్దవిశేషము శ్రుతియనబడును. అట్టి శ్రుతులవలన షడ్జమము, రిషభము, గాంధారము, మధ్యమము, పంచమము ధైవతము, నిషాదములను సప్తస్వరములు కలిగెను ఈ సప్తస్వరములవలన గ్రామములును, గ్రామములవలన జాతులును, జాతులవలన రాగములును [illegible] చున్నవి.

## 11. స్వరోత్పత్తికి ప్రధానశ్రుతులు

శ్లో॥ దీప్తాయతాచ కరుణా మృదు ర్మధ్యేతి జాతయః
శ్రుతీనాం పంచ తాసాంచ స్వరేష్వేవం వ్యవస్థితః॥

తా॥ దీప్త, ఆయత, కరుణ, మృదు, మధ్య అని శ్రుతి ౫ జాతులు గలవి. ఆ జాతులు వీని భేదంబులై సప్తస్వరములయందు వ్యవస్థితి గలిగియుండును.

## 12. ద్వావింశతి శ్రుతులు

అనగా 22 శ్రుతులు

శ్లో॥ చతుశ్చతుశ్చతుశ్చైవ షడ్జమధ్యమపంచమాః
ద్వే ద్వే నిషాదగాంధారౌ త్రిస్త్రీ ఋషభధైవతౌ॥

తా॥ షడ్జమమునకు నాలుగు శ్రుతులును ఋషభమునకు మూడు శ్రుతులును, గాంధారమునకు రెండు శ్రుతులును మధ్యమమునకు నాలుగు శ్రుతులును, పంచమమునకు నాలుగు శ్రుతులును దైవతమునకు మూడు శ్రుతులును, నిషాదమునకు రెండు శ్రుతులును ఇవ్విధంబున సర్వము లేడింటికి శ్రుతులు ఇరువదిరెండు కలిగియుండును.

## 13. ద్వావింశతి శ్రుతులకు గల పేర్లు

శ్లో॥ తీవ్రా కుముద్వతీ మందా ఛందోవత్యస్తు షడ్జగాః
దయావతీ రంజనీచ రతికా ఋషభే స్థితాః॥

శ్లో॥ రౌద్రీ క్రోధీచ గాంధారే వజ్రికాథ ప్రసారిణీ
ప్రీతిశ్చ మార్జనీత్యేతాః శ్రుతయో మధ్యమా స్థితాః॥

శ్లో॥ క్షితిరక్తాచ సందీపి న్యాలాపిన్యపి పంచమే
మదంతి రోహిణీ రమ్యేత్యేతా స్తిస్రస్తు దైవతే॥

శ్లో॥ ఉగ్రాచ క్షోభిణీతి ద్వే నిషాదేవసతశ్శ్రుతీ
ఇత్యేతాసత్యసుప్రోక్తో సర్వేషు శ్రుతయో బుధైః॥

తా॥ షడ్జమమునకు తీవ్ర, కుముద్వతి మంద, ఛందోవతి యను 4 శ్రుతులును ఋషభమునకు దయావతి, రంజని, రతిక యను 3 శ్రుతులును, గాంధారమునకు రౌద్రి, క్రోధ యను 2 శ్రుతులును, మధ్యమమునకు వజ్రిక, ప్రసారిణి, ప్రీతి, మార్జని యను 4 శ్రుతులును, పంచమమునకు క్షితి, రక్త, సందీపిని, ఆలాపిని యను 4 శ్రుతులును, దైవతమునకు మదంతి, రోహిణి, రమ్య యను 3 శ్రుతులును. నిషాదమునకు ఉగ్ర, క్షోభిణి యను 2 శ్రుతులును కలిగియుండును.

## 14 శ్రుతిజాతి భేదములు

శ్లో॥ దీప్తాయతా మృదుర్మధ్యా షడ్జేత్వ ఋషభే పునః
సంస్థితా కరుణా మధ్యా మృదు ర్గాంధారకే పునః॥

శ్లో॥ దీప్తాయతా మధ్యమేచ మృదు ర్మధ్యేచ సంస్థితే
మృదు ర్మధ్యాయతే ఖ్యాతా కరుణా పంచమే స్థితాః॥

శ్లో॥ కరుణాచాయతామధ్యా ధైవతే సప్తమే పునః
దీప్తా మధ్యేతి తాసాంచ శ్రుతీనాం బ్రూమహేఽభిధామ్॥

తా॥ షడ్జమమునకు దీప్త, ఆయత, మృదు, మధ్య జాతులయందును; ఋషభమునకు కరుణ, మధ్య, మృదు జాతులయందును; గాంధారమునకు దీప్త ఆయత జాతుల యందును; మధ్యమమునకు దీప్త, ఆయత, మృదు, మధ్యజాతులయందును; పంచమమునకు మృదు, మధ్య ఆయత, కరుణ జాతుల యందును; ధైవతమునకు కరుణ, ఆయత, మధ్య జాతులయందును; నిషాదమునకు దీప్త, మధ్య జాతుల యందును శ్రుతులు కలిగియుండును.



## 15. ద్వావింశతి శ్రుతిజాతి విమర్శపథకము

| సంఖ్య | సప్త స్వరములు | శ్రుతులు | జాతులు |
|---|---|---|---|
| 1 | ,, | తీవ్ర | దీప్త |
| 2 | ,, | కుముద్వతి | ఆయత |
| 3 | ,, | మంద | మృదు |
| 4 | స | ఛందోవతి | మధ్య |
| 5 | ,, | దయావతి | కరుణ |
| 6 | ,, | రంజని | మధ్య |
| 7 | రి | రతిక | మృదు |
| 8 | ,, | రౌద్రి | దీప్త |
| 9 | గ | క్రోధ | ఆయత |
| 10 | ,, | వజ్రిక | దీప్త |
| 11 | ,, | ప్రసారిణి | అయత |
| 12 | ,, | ప్రీతి | మృదు |
| 13 | మ | మార్జని | మధ్య |
| 14 | ,, | క్షితి | మృదు |
| 15 | ,, | రక్త | మధ్య |
| 16 | ,, | సందీపిని | అయత |
| 17 | ప | ఆలాపిని | కరుణ |
| 18 | ,, | మదంతి | కరుణ |
| 19 | ,, | రోహిణి | ఆయత |
| 20 | ధ | రమ్య | మధ్య |
| 21 | ,, | ఉగ్ర | దీప్త |
| 22 | ని | క్షోభిణి | మధ్య |

## 16. శ్రుతులయొక్క స్వరస్థానములు

శ్లో॥ ప్రథమాది చతుర్థాంతం షడ్జస్యస్థాన ముచ్యతే
పంచమో సప్తమాంతంచ ఋషభస్యపదం విదుః॥

శ్లో॥ అష్టమం నవమం చాథ గాంధారస్య నికేతనమ్
మధ్యమస్థాన మాఖ్యాతం దశమా దాత్రయోదశమ్॥

శ్లో॥ చతుర్దశా త్పంచమస్తు శ్రయే సప్తదశావధి
అష్టాదశాచ్చ వింశాంతం ధైవతస్థాన మీరితమ్
చరమే ద్వే నిషాదస్య స్థానే గాయకసమ్మతే॥

తా॥ ఈ పై నుదాహరించిన 22 శ్రుతులలో మొదటినుండి 4 వ శ్రుతి వరకు షడ్జమ స్థానము 8 మొదలు 9 వ శ్రుతి వరకు గాంధారస్థానము 10 మొదలు 18 వ శ్రుతి వరకు మధ్యమస్థానము 14 మొదలు 17 వ శ్రుతివరకు పంచమస్థానము. 18 మొదలు 20 వ శ్రుతివరకు ధైవతస్థానము. 21 మొదలు 22 వ శ్రుతివరకు నిషాదస్థానము.

## 17. నియతశ్రుతుల నిర్మాణము

శ్లో॥ చతుర్థీ నియతా షడ్జే ఋషభే సప్తమీ శ్రుతిః
నవమీ కిల గాంధారే మధ్యమేచ త్రయోదశీ॥

శ్లో॥ పంచమే స్యా త్సప్తదశీ వింశీ ధైవతగోచరా
ద్వావింశాచ నిషాదస్య శ్రుతిరో నియతః శ్రుతిః॥

తా॥ సదరు 22 శ్రుతులలో షడ్జమమునకు 4 వ శ్రుతియు, ఋషభమునకు 7 వ శ్రుతియు, గాంధారమునకు 9 వ శ్రుతియు, మధ్యమమునకు 18 వ శ్రుతియు, పంచమమునకు 17 వ శ్రుతియు, ధైవతమునకు 20 వ శ్రుతియును, నిషాదమునకు 22 వ శ్రుతియును ఇట్లేర్పడిన శ్రుతులు నియతశ్రుతు లనంబడును.

## 18. శుద్ధ వికృత స్వరలక్షణము

శ్లో॥ శుద్ధాశ్చ వికృతాశ్చేతి ప్రథమం ద్వివిధా స్స్వరా
నియత శ్రుతిసంపన్నాః స్వరా శ్శుద్ధా ఇతి స్మృతాః
శ్రుత్యుత్కృష్టాపకృష్టాస్తు వికృతాః ప్రతిపాదితాః॥

తా॥ స్వరములు శుద్ధములని, వికృతములని రెండు విధములు శుద్ధము అనగా నియతములయిన శ్రుతులలో కూడుకొన్న స్వరములు వికృతములనగా, నియతశ్రుతులకు హెచ్చుగాని, తక్కువగాని అయిన స్వరములు

## 19. గ్రామమూర్ఛనలయొక్క లక్షణము

శ్లో॥ గ్రామస్స్వరసమూహస్స్యా న్మూర్ఛనాదే స్సమాశ్రయః
షడ్జగ్రామ భవే దాద్యో మధ్యమగ్రామ ఏవచ
గాంధారగ్రామ ఇత్యేత ద్గ్రామత్రయ ముదాహృతమ్॥

శ్లో॥ షడ్జమధ్యమనామానౌ గ్రామౌ గాయంతి మానవాః
నతు గాంధారనామానం స లభ్యో దేవయోనిభిః॥

శ్లో॥ గాంధారగ్రామ మాచష్టే తథా తం నారదో మునిః
ప్రవర్తతే స్వర్గలోకే గ్రామోసౌ న మహీతలే॥

శ్లో॥ క్రమా త్స్వరాణాం సప్తానా మారోహ శ్చావరోహణమ్
మూర్ఛనే త్యుచ్యతే గ్రామద్వయో తా స్సప్తసప్తచ॥

శ్లో॥ క్రమా ద్గ్రామత్రయే దేవబ్రహ్మవిష్ణుమహేశ్వరాః
హేమంతగ్రీష్మవర్షాసు గాతవ్యా స్తే యథా క్రమమ్॥

తా॥ స్వర సమూహ మూర్ఛనలతో కలిసి యున్నది గ్రామ మని తెలియందగు. అది షడ్జగ్రామ మనియు, మధ్యమగ్రామ మనియు, గాంధారగ్రామ మనియు గ్రామములు మూడువిధములు. అందులో షడ్జమధ్యమను అను పేరుగలిగినటువంటి గ్రామములును జనుల వాడుకయందు ఉన్నవి గాంధార గ్రామమును నారదుడు అభ్యసించి దేవతలకు ఉపదేశించెను. అందువలన గాంధార గ్రామము స్వర్గలోకమునందేగాని భూతలమందు వాడుకలేదు. క్రమముగా సప్త స్వరములయొక్క ఆరోహణ అవరోహణ మూర్ఛనయనియు, అటువంటి మూర్ఛనలు ఏడుచేరి గ్రామమనియు, ఒక్కొక్క గ్రామమునకు ఏడేసి మూర్ఛనల చొప్పున షడ్జమధ్యమ గ్రామములకు 14 మూర్ఛనలు కలవు. క్రమముగా ఈ షడ్జ

మధ్యమ గాంధార గ్రామములకు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అధిదేవతలు అవి హేమంత గ్రీష్మ వర్ష ఋతువులయందు పాడదగినవి.

## 20. సప్తమూర్ఛనల పేర్లు

శ్లో॥ షడ్జతూత్తరమంద్రా రజనీచోత్తరాయతా
శుద్ధషడ్జ మత్సరీకృ దశ్వక్రాంతాహిరుద్గతా॥

శ్లో॥ మధ్యమే స్యాత్తు సౌవీర హారిణాశ్వా తతః పరమ్
స్యాత్కలోపగతా శుద్ధ మధ్యా మార్గేచ కౌరవీ
హృష్యకే త్యథ తాసాంతు లక్షణం ప్రతిపాద్యతే॥

శ్లో॥ చతుర్థా పృథక్ శుద్ధాః కాకలీకలితా స్తథా
సాంతరాశ్చ ద్వయోపేతా షట్పంచాశ దితీరితాః॥

శ్లో॥ నందావిశాలసుముఖీ చిత్రాచిత్రవతీసుఖా
ఆలాపా చేతిగాంధార గ్రామే స్యుః సప్తమూర్ఛనాః॥

శ్లో॥ తాశ్చ స్వర్గే ప్రయోక్తవ్యా విశేషా స్తేన నోదితాః
తానస్యుమూర్ఛనాశుద్ధ షాడవౌడవదీరితాః॥

తా॥ షడ్జగ్రామమునకు ఉత్తరమంద్ర రజని ఉత్తరాయత, శుద్ధషడ్జ, మత్సరికృత్తు, అశ్వక్రాంత, హిరుగ్గత అని ఏడు మూర్ఛనలున్ను. మధ్యమగ్రామమునకు సౌవీర, హారిణాశ్వ, కలోపగత, శుద్ధమధ్య, మార్గజ, కౌరవి, హృష్యక అని ఏడు మూర్ఛనలున్ను. ఈ షడ్జమధ్యమ గ్రామములందలి 14 మూర్ఛనలున్ను ప్రత్యేకముగా శుద్ధము, కాకలి, సాంతారము ద్వయోపేతము అని నాలుగు భేదములు పొందుటవలన 56 మూర్ఛనలయ్యెను గాంధార గ్రామమునకు నంద, విశాల, సుముఖి, చిత్ర, చిత్రవతి, సుఖ, ఆలాప అని ఏడు మూర్ఛనలు కలవు అవి స్వర్గమందే ఉపయోగపడుటవలన వాటికి మాత్రము విశేషభేదంబు లిందు చెప్పబడలేదు.

### 21. ఇది షడ్జగ్రామ మండలము. ఇవి మూర్ఛనల పేర్లు.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని | ఇది ఉత్తరమంద్ర అను మొదటి మూర్ఛన |
| రి | గ | మ | ప | ధ | ని | స | ఇది రజని అను రెండవ „ |
| గ | మ | ప | ధ | ని | స | రి | ఇది ఉత్తరాయత అను మూడవ „ |
| మ | ప | ధ | ని | స | రి | గ | ఇది శుద్ధషడ్జ అను నాల్గవ „ |
| ప | ధ | ని | స | రి | గ | మ | ఇది మత్సరికృత్తు అను ఐదవ „ |
| ధ | ని | స | రి | గ | మ | ప | ఇది అశ్వక్రాంత అను ఆఱవ „ |
| ని | స | రి | గ | మ | ప | ధ | ఇది హిరుగ్గత అను ఏడవ „ |

### 22. ఇది మధ్యమగ్రామ మండలము. ఇవి మూర్ఛనల పేర్లు.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| మ | ప | ధ | ని | స | రి | గ | ఇది సౌవీర అను మొదటి మూర్ఛన |
| ప | ధ | ని | స | రి | గ | మ | ఇది హారిణాశ్వ అను రెండవ „ |
| ధ | ని | స | రి | గ | మ | ప | ఇది కలోపగత అను మూడవ „ |
| ని | స | రి | గ | మ | ప | ధ | ఇది శుద్ధమధ్య అను నాల్గవ „ |
| స | రి | గ | మ | ప | ధ | ని | ఇది మార్గ అను ఐదవ „ |
| రి | గ | మ | ప | ధ | ని | స | ఇది పౌరవి అను ఆఱవ „ |
| గ | మ | ప | ధ | ని | స | రి | ఇది హృష్యక అను ఏడవ „ |

ఈ ప్రకారముగా మూర్ఛనలు శార్ఙ్గదేవరత్నాకరమందు విశేషించి చెప్పబడియున్నవి.

### 23. షడ్జశబ్దార్థము

శ్లో॥ నానాకంఠ మురస్తాలు జిహ్వాదంతాంశ్చ సంస్పృశమ్
షడ్జ స్సంజాయతే యస్మా త్తస్మా త్షడ్జ ఇతి స్మృతః॥

అన్యచ్చ॥ ఏతే స్వరాస్తు జాయంతే షడ్జాత్తే ఋషభాదయః
తేన షడ్జ ఇతి ప్రోక్తః స్వరోయం స్వరవేదిభిః॥

తా॥ నాసిక, కంఠము, ఉరమ్ము, తాలువు, జిహ్వా, దంతములు అను నీయాఱు స్థానములయందు బుట్టునదిగాన షడ్జమనంబడును. * మఱియు, ఋషభము మొదలగు ఆరుస్వరములు షడ్జమువలన జనించుటచే షడ్జమనంబడును.

## 24. స్వరశబ్దార్థము

శ్లో॥ స్వతో రంజయతి శ్రోతృచిత్తం స స్వర ఉచ్యతే॥

తా॥ స్వ, స్వకీయముగ రం, రంజించునది గాన స్వరమని చెప్పంబడును.

## 25. సప్తస్వరధ్వని దృష్టాంతములు

శ్లో॥ షడ్జం మయూరో వదతి గావో ఋషభాషిణః
అజావికంతు గాంధారం క్రౌంచః క్వణతి మధ్యమమ్॥

శ్లో॥ పుష్పసాధారణేకాలే పికః కూజతి పంచమమ్
ధైవతం హేషతే వాజీ నిషాదం బృంహతే గజః॥

తా॥ షడ్జస్వరమువలె నెమలి కూయును.

ఋషభ స్వరమువలె వృషభంబు ధ్వనించును.
గాంధార స్వరమువలె మేక శబ్దించును.
మధ్యమ స్వరమువలె క్రౌంచపక్షి పలుకును.
పంచమ స్వరమును వసంతఋతువునందు కోకిల కూయును.
ధైవత స్వరమువలె గుఱ్ఱము ధ్వనించును.
నిషాద స్వరమువలె ఏనుగు ఘీంకరించును.

## 26. సప్తస్వరములు . నామములు

శ్లో॥ షడ్జఋషభ గాంధారం మధ్యమం పంచమ స్తథా
ధైవతంనిషాదశ్చైవ సప్తస్వర విధీయతే॥

తా॥ ఈ సప్తస్వరములకు షడ్జమము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము, దైవతము, నిషాధము అని యౌగికనామములు. వీనికి ప్రతిగా నుచ్చారణ సౌకర్యార్థ సంజ్ఞలు స, రి, గ, మ, ప, ధ, ని అను నీ యేడువర్ణములు ఏడు స్వరములుగా వేర్పరచబడినవి. ఈ సప్తస్వరంబులకు, ప్రకృతియని, వికృతియని రెండు నామములు. వానిలో షడ్జస్వరమును, పంచమ స్వరమును

చెప్పుటకు ప్రకృతిగానే చెప్పబడినవి. తక్కిన రి, గ, మ, ధ, ని అని అయిదు స్వరములును, ప్రకృతి వికృతి భేదములు కలిగియుండుటచే పై చెప్పిన సప్తస్వరములును పదియాఱు భేదములు కలుగుచున్నవి వాని పేర్లు క్రింద వ్రాయబడియున్నవి

## స్వరముల ప్రకృతి వికృతి భేదములు

| ప్రకృతి | | వికృతి | వికృతి |
|---|---|---|---|
| స | షడ్జమము | లేదు | లేదు |
| రి | శుద్ధఋషభము | చతుశ్శ్రుతిఋషభము | షట్శ్రుతి రిషభము |
| గ | శుద్ధగాంధారము | సాధారణగాంధారము | అంతర గాంధారము |
| మ | శుద్ధమధ్యమము | ప్రతిమధ్యమము | లేదు |
| ప | పంచమము | లేదు | లేదు |
| ధ | శుద్ధధైవతము | చతుశ్శ్రుతిధైవతము | షట్శ్రుతి ధైవతము |
| ని | శుద్ధనిషాదము | కైశికనిషాదము | కాకలినిషాదము |

ఈ ప్రకృతి వికృతిచే కలిగిన పదియాఱు స్వరములును ఆరోహణావరోహణ గతిగా మూర్ఛనలై అనేక మూర్ఛనలచేత. అనంతా వై రాగాః యని అసంఖ్యేయములుగా అనేక రాగములను కల్పించుచున్నవి ఈస్వరములు ఒకదానికంటె నొకటి హెచ్చుచు పోయెనేని ఆరోహణమనియు తగ్గుచువచ్చెనేని అవరోహణమనియు చెప్పబడును. వీటియందు షడ్జమపంచమములను ఆధారముగా శ్రుతికూర్చుకొని జంత్ర గాత్రములయందు వాడుకొనవలయును

## 27 స్థాయి ప్రకరణము

అనుభవమందు చతుశ్రుతిఋషభమును, శుద్ధ గాంధారమును. ఒక స్థానమందే పుట్టుచున్నవి ఈ ప్రకారము షట్శ్రుతి ఋషభమునకు సాధారణగాంధార మనియు, చతుశ్రుతి ధైవతమునకు శుద్ధనిషాద మనియు షట్శ్రుతిధైవతమునకు కైశికనిషాద మనియు. ఒకధ్వనికే రెండేసి నామములు వాడుకయందున్నవి. గాన ప్రకృతి వికృతిచే గలిగిన స్వరస్థానములు పండ్రెండున్ను నామములు పదియాఱున్ను కలిగియున్నవి వాని వివర మీక్రింద వ్రాయబడుచున్నది

## ఉదాహరణము

ఈ పదియాఱు నామములు

| | | | |
|---|---|---|---|
| షడ్జమము | స | | 1 |
| శుద్ధఋషభము | రి | | 2 |
| చతుశ్శ్రుతి ఋషభము<br>శుద్ధగాంధారము | రి<br>గ | ఈ రెంటికి<br>ధ్వని ఒకటే | 3 |
| షట్శ్రుతిఋషభము<br>సాధారణ గాంధారము | రి<br>గ | ఈ రెంటికి<br>ధ్వని ఒకటే. | 4 |
| అంతర గాంధారము | గ | | 5 |
| శుద్ధమధ్యమము | మ | | 6 |
| ప్రతిమధ్యమము | మ | | 7 |
| పంచమము | ప | | 8 |
| శుద్ధదైవతము | ద | | 9 |
| చతుశ్శ్రుతి దైవతము<br>శుద్ధనిషాదము | ద<br>ని | ఈ రెంటికి<br>ధ్వని ఒకటే | 10 |
| షట్శ్రుతి దైవతము<br>కైశికి నిషాదము | ద<br>ని | ఈ రెంటికి<br>ధ్వని ఒకటే | 11 |
| కాకలి నిషాదము | ని | | 12 |
| షడ్జమము | స | | - |

ఈ పండ్రెండు స్వరములు

ఇట్లు యీపై చెప్పిన షడ్జమును మొదలు ఆరోహణగతిగా మరల షడ్జమునందుట ఒకస్థాయి యనంబడును. అది మంద్రము మధ్యము. తారము అని త్రివిధము. వీటి యన్నిటిలో మంద్రస్థాయి తక్కువ దయినది. మధ్యమస్థాయి మంద్రతారములకు మధ్యనుండునది. తారస్థాయి ఈ రెంటికంటె హెచ్చైనది.

## 28. ఉదాహరణము

| మంద్రస్థాయి | మధ్యస్థాయి | తారస్థాయి |
|---|---|---|
| | | · · · · · · · |
| స రి గ మ ప ధ ని | స రి గ మ ప ధ ని | స రి గ మ ప ధ ని |
| · · · · · · · | | |

ఇందు నక్షత్రసంజ్ఞగల గురుతులు, స్వరములకు క్రింద నుండెనేని మంద్రస్థాయియనియు, స్వరములకు పైనుండెనేని తారస్థాయి యనియు, అట్లు లేకుండెనేని మధ్యస్థాయి యనియు సూచించుచున్నవి. మఱియు, ఈ నక్షత్రము గురుతులవలన స్వరావళి గీతవర్ణకృతులు మొదలగు పాటలయొక్క స్వరములు ఈ స్థాయియందు ఉంటున్నవని తెలిసికొనవచ్చును.

## 29. దశవిధ గమకములు

శ్లో॥ ఆరోహ మవరోహంచ ఢాలుస్ఫురితకంపితాః
ఆహతః ప్రత్యాహతశ్చ త్రిపుచ్ఛాందోళమూర్ఛనాః॥

| | | |
|---|---|---|
| 1. | ఆరోహణము | సరిగమ పదనిస |
| 2. | అవరోహణము | సనిదప మగరిస |
| 3. | ఢాలు | సప, సమ, సగ, సరి, సస |
| 4. | స్ఫురితము | ససరిరి గగమమ |
| 5. | కంపితము | పాపపపప, ఒక్క స్థానమునందు నిలిచి తంత్రి నల్లార్చుట |
| 6. | ఆహతము | సరి రిగ గమ |
| 7. | ప్రత్యాహతము | సని నిద దప |
| 8. | త్రిపుచ్ఛము | ససస, రిరిరి, గగగ, మమమ |
| 9. | ఆందోళము | సరిసపాప, రిగరిమామ |
| 10. | మూర్ఛన | సరిగమపదని, రిగమపదనిస |

## 30. వాదిస్వర లక్షణము

శ్లో॥ చతుర్విధ స్వరా వాదీ సంవాదీచ వివాద్యపి
అనువాదితతోప్యత్ర ప్రోక్తాదీచ చతుర్విధం॥

తా॥ వాది, సంవాది, వివాది, అనువాది యని స్వరములు నాలుగు విధములు.

## ఉదాహరణము

వాదిస్వరము— సరిగమపధనిస . రిగమపధనిస . గమపధనిస - మపధనిస .
పధనిస - ధనిస . నిస . స

సంవాదిస్వరము— సనిధపమగరిస . నిధపమగరిస . ధపమగరిస - పమగరిస -
మగరిస . గరి-రిస స.

వివాదిస్వరము— సమ్మగరి - సరిగమ . రిప్పమగ . గిగమగ - గద్ధపమ
గమపధ . మన్నిధప - మపధప . ధన్నినిధ - పధనిస

అనువాదిస్వరము— సరిగ . రిగమ - గపమ - మపధ . ధనిస

ఈ నాలుగు విధములున్ను స్వరసంచారములలో ముఖ్యములై యున్నవి,

## 31. సప్తతాళములు

శ్లో॥ ధ్రువోమఠ్యరూపకశ్చ ఝంపా త్రిపుట ఏవచ
ఆటతాళేకతాళశ్చ సప్తతాళాః ప్రకీర్తితాః॥

తా॥ ధ్రువతాళము, మఠ్యతాళము, రూపకతాళము, ఝంపెతాళము, త్రిపుటతాళము, అటతాళము, ఏకతాళము అని తాళములు ఏడు.

## 32. సప్తతాళములు ఏర్పరచినవారు

శ్లో॥ భరతోదత్తిళశ్చైవ ఆంజనేయో మతో ధ్రువః॥

తా॥ భరతాచార్యులును, దత్తిళాచార్యులు, ఆంజనేయులును కలిసి ధ్రువతాళమును ఏర్పరచినారు.

శ్లో॥ మఠ్యతాళస్య కర్తారో మతంగార్జునకోహలాః॥

తా॥ మతంగ మహామునిన్ని, అర్జునుడున్ను, కోహలాచార్యులును కలిసి మఠ్యతాళమును చేసినారు.

శ్లో॥ ఆంజనేయః కుంభజోపి యాజ్ఞవల్క్యాస్తు రూపకే॥

తా॥ ఆంజనేయులున్ను, కుంభజోపి అనగా అగస్త్యులున్ను, యాజ్ఞవల్క్యుడును కలిసి రూపకతాళమును చేసినారు.

శ్లో॥ నందీశో భరతో శౌనః ఝంపాయాంచైవ సప్తధా॥

తా॥ నందికేశ్వరుడు, భరతాచార్యులు, శౌనకాది మహామునియు కలిసి ఝంపె తాళము చేసినారు.

శ్లో॥ నిశాచరపతిః బ్రహ్మా త్రిపుటే శంఖపాలకః॥

తా॥ నిశాచరపతి అనగా రావణాసురుడున్ను, బ్రహ్మదేవుడున్ను, శంఖపాలకుడును కలిసి త్రిపుటతాళమును చేసినారు.

శ్లో॥ బలిః కౌమార దేశేంద్రా ఆటతాళ సముద్భవః॥

తా॥ బలిచక్రవర్తియు, దేవేంద్రుడును, కుమారస్వామియు కలిసి ఆటతాళము చేసినారు.

శ్లో॥ మహతాంచాపి సర్వేషాం ఏకతాళ సమం విదుః॥

తా॥ సమస్తమైనవారి అనుమతుల ప్రకారము ఏకతాళమును సమముగ చెప్పినారు.

## 33. సప్తతాళముల అంగలక్షణము

శ్లో॥ లఘుచద్రుతద్విలఘుచ ధ్రువతాళాంగ మేవచ। I O I I
„ లఘుద్రుత లఘుశ్చైవ మత్యతాళే ఇతి స్మృతః I O I
„ ద్రుతమేకం లఘుర్యేకో రూపకస్య ప్రకీర్తితః॥ O I
„ లఘుచానుద్రుతంచైవ ద్రుతో ఝంపేతికీర్తితః I ◡ O
„ లఘుద్రుత ద్రుతశ్చైవ త్రిపుట తాళాంగ మేవచా॥ I O O
„ లఘుద్వంద్వం ద్రుతద్వంద్వం అటతాళాంగ మేవచా॥ I I O O
„ ఏకతాళే లఘుస్మృతః॥ ... ... I

తా॥ ధ్రువతాళమునకు ఒక ద్రుతము మూడు లఘువులును. మత్యతాళమునకు రెండు లఘువులు ఒక ద్రుతమును, రూపకతాళమునకు ఒక ద్రుతము ఒక లఘువును, ఝంపెతాళమునకు లఘువు అనుద్రుతము ద్రుతమును. త్రిపుటతాళమునకు

లఘువు రెండు ద్రుతములును, అటతాళమునకు రెండు లఘువులు రెండు ద్రుతములును, ఏకతాళమునకు ఒక లఘువును ఈ [illegible] భరతాచార్యులు మొదలగువారి వలన నియమించబడినవి

## 34. సప్త తాళములకు ఘాతలు

ఘాత అనగా చేతితో కొట్టెడు దెబ్బకు పేరు

శ్లో॥ ధ్రువతాళే చతుర్ఘాతే మఠ్యకాయాం త్రియోమతః
రూపకేతు ఝంపాయాం త్రయం త్రిపుటే చ త్రయం
అటతాళేతు చత్వారో ఏకతాళేతు ఏకకః॥

తా॥ ధ్రువతాళమునకు ఘాతలు నాల్గును, మఠ్యతాళమునకు ఘాతలు మూడును, రూపక తాళమునకు ఘాతలు రెండును, ఝంపెతాళమునకు ఘాతలు మూడును, త్రిపుటతాళమునకు ఘాతలు మూడును అటతాళమునకు ఘాతలు నాల్గును ఏకతాళమునకు ఘాత ఒకటియు నుండునని భరతాచార్యులవారు చెప్పబడెను. మఱియు పాటలు మొదలగునవి పాడుటయందు తాళము మరిత్వరగా వేయవలసినపుడు, ఆ యా తాళములు ఘాతలచేతనే వేయబడును. ఇదియుమగాక, కంచు మొదలగు లోహతాళములతో వాయించునపుడు ఆ యా తాళములు ఘాతలవల్లనే వేయబడును

## 35. తాళములయొక్క షడంగములు

| షడంగముల పేర్లు | అంగ సంజ్ఞ | అక్షర కాలము |
|---|---|---|
| అనుద్రుతము | ◡ | 1 |
| ద్రుతము | ० | 2 |
| లఘువు | । | 4 |
| గురువు | S | 8 |
| ప్లుతము | । S S | 12 |
| కాకపాదము | + | 16 |

## 36 తాళమునకు గల జాతులు

| ఐదుజాతుల పేర్లు | అక్షరములు |
|---|---|
| చతురశ్రజాతి | 4 |
| తిశ్రజాతి | 3 |
| మిశ్రమజాతి | 7 |
| ఖండజాతి | 5 |
| సంకీర్ణజాతి | 9 |

ఈ షడంగములలో అనుద్రుతము, ద్రుతము లఘువు అనే ఈ మూడంగములు మాత్రము పై నుదహరించిన సప్త తాళములయందు నుపయుక్తములై యున్నవి. తక్కినవి నూటొక్క తాళములయందు ప్రయోగింపబడి యున్నవి. మఱియు ఈ తాళములకైనను అనుద్రుతము ఒక అక్షరమును, ద్రుతము రెండక్షరములును, లఘువు నాలుగక్షరములును కలిగియుండును. ఇందులో లఘువు మాత్రము జాతి భేద మగుచున్నది. లఘువును జాతిభేదముగా వేయుటకు చేతివ్రేళ్ళయొక్క పేర్లను దెలిసియుండవలయును గాన. వాటి పేర్లు క్రింద వ్రాయబడినవి.



౫ ఈ అంకెగలది, అంగుష్ఠమనే వ్రేలు.
౪ ఈ అంకెగలది, తర్జని వ్రేలు
౩ ఈ అంకెగలది, మధ్యమ వ్రేలు.
౨ ఈ అంకెగలది, అనామికమను వ్రేలు.
౧ ఈ అంకెగలది, కనిష్ఠకయనే చిటికిని వ్రేలు

ఈ ఐదు వ్రేళ్ళయందు చతురశ్ర, త్రిశ్ర, మిశ్ర, ఖండ, సంకీర్ణములనే ఐదు జాతుల లఘువులను వేసెడి క్రమ మెటులనో చూడుడు.

| | |
|---|---|
| చతురశ్రజాతి లఘువు | వేయవలసినపుడు, తొలుతఘాతయు, తరువాత చిటికెనవ్రేలును, అటువలెనే అనామిక, మధ్యమవ్రేలువరకు నాలుగక్షరములు వేయుట చతురశ్రజాతి లఘు వనంబడును. |
| త్రిశ్రజాతి లఘువు · | ఘాత మొదలుకొని అనామిక మను వ్రేలువఱకు మూడక్షరములు వడుపుట త్రిశ్రజాతి లఘు వనంబడును. |
| మిశ్రజాతి లఘువు | ఘాత మొదలుకొని అంగుష్ఠమువఱకు బోయి మరల చిటికెన వ్రేలువఱకు ఏడు అక్షరములు వేయుట మిశ్రజాతి లఘు వనంబడును |
| ఖండజాతి లఘువు · | ఘాత మొదలు తర్జని వ్రేలువఱకు ఐదక్షరములు వేయుట ఖండజాతి లఘు వనంబడును. |
| సంకీర్ణజాతి లఘువు | ఘాత మొదలు అంగుష్ఠమనే వ్రేలువరకు బోయి, మరల చిటికెన, అనామిక, మధ్యమ వ్రేలువరకు తొమ్మిదక్షరములు క్రమముగా వేయుట సంకీర్ణజాతి లఘు వనంబడును. |

ఇందువల్లనే సప్తతాళములు ఐదుజాతులచే ముప్పదిఐదు తాళము లగుచున్నవి. వాటి వివర మిక్రింద వ్రాయబడుచున్నది.

## ముప్పదియైదు తాళముల విమర్శ పథకము

| క్రమసంఖ్య | సప్త తాళముల పేర్లు | తాళ అంగ చిహ్నలు | త్రిశ్రజాతి | | చతురశ్ర జాతి | | ఖండజాతి | | మిశ్రజాతి | | సంకీర్ణజాతి | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | తాళములు | సంఖ్య | తాళములు. | సంఖ్య | తాళములు | సంఖ్య | తాళములు | సంఖ్య | తాళములు | సంఖ్య |
| 1 | ధృవ | ।○।। | మణి | 11 | శ్రీకర | 14 | ప్రమాణ | 17 | పూర్ణ | 23 | భువన | 29 |
| 2 | మఠ్య | ○। | సార | 8 | సమ | 10 | ఉదయ | 12 | ఉదీర్ణ | 16 | రావ | 20 |
| 3 | రూపక | ○। | చక్ర | 5 | పత్తి | 6 | రాజ | 7 | కుల | 9 | బిందు | 11 |
| 4 | ఝంపె | ।◡○ | కదంబ | 6 | మధుర | 7 | చణ | 8 | సుర | 10 | కర | 12 |
| 5 | త్రిపుట | ।○○ | శంఖ | 7 | ఆది | 8 | దుష్కర | 9 | లీల | 11 | భోగ | 13 |
| 6 | అట | ।○○ | గుప్త | 10 | లేఖ | 12 | విదళ | 14 | లోయ | 18 | ధీర | 22 |
| 7 | ఏక | । | సుధ | 3 | మాన | 4 | రత | 5 | రాగ | 7 | వసు | 9 |

## 37 రాగస్థానముల విమర్శ

ఈ గ్రంథమందుండు స్వరాలంకారగీతములకు గల రాగముల యొక్క మేళము ఏవోనవో వాటిపైనే నుదాహరింపబడియున్నవి. ఆ యా రాగస్థానములను ఈ క్రింద వ్రాయబడియున్న గురుతులనుబట్టి తెలిసికొనవలయును.

శు—అని వ్రాసియుండు గుఱుతు, శుద్ధమనియు
చ—అని వ్రాసియుండు గుఱుతు, చతుశ్శ్రుతియనియు
ష—అని వ్రాసియుండు గుఱుతు, షట్శ్రుతియనియు
సా—అని వ్రాసియుండు గుఱుతు, సాధారణగాంధార మనియు
అం—అని వ్రాసియుండు గుఱుతు, అంతరగాంధార మనియు
ప్ర—అని వ్రాసియుండు గుఱుతు, ప్రతిమధ్యమనియు
కై—అని వ్రాసియుండు గుఱుతు, కైశికనిషాద మనియు
కా—అని వ్రాసియుండు గుఱుతు, కాకలినిషాద మనియు
నూహించవలెను.

## ఉదాహరణము

### మాయామాళవగౌళ రాగము

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| నెం. 1 | స | రి | గ | మ | ప | ధ | ని | స | స ని ధ ప మ గ రి స |
| | ,, | శు | అం | శు | ,, | శు | కా | ,, | ఇది అవరోహణము |

నెం 2. మాయామాళవగౌళ—స, శు రి, అం గ, శు మ, ప, శు ధ, కా ని.

ఇట్లు పై నుదాహరించిన ప్రకారము రాగముయొక్క ఆయా స్థానములను దెలియుటకై 1 వ నెంబరు పద్ధతిగాను, 2 వ నెంబరు పద్ధతిగాను, స్వరముల క్రిందగాని, ప్రక్కనుగాని, ఏయే అక్షరములు గుఱుతులుగా వ్రాసియుండునో ఆ స్వరములను ఆయా స్థానములని యెఱుంగవలెను.

మఱియు పై నుదాహరించిన 1, 2 నెంబర్లుగల మాయామాళవగౌళ రాగము యొక్క స్వరస్థానము లెవ్వి యనగా, షడ్జమము, శుద్ధరిషభము. అంతర గాంధారము, పంచమము, శుద్ధదైవతము, కాకలి నిషాదము అనునవి. ఇట్లే అన్ని రాగముల యొక్క స్వరస్థానములు ఇవి ఇవి యని గ్రహించవలయును.

## 38. శ్రుతిజేయు పద్ధతి

జంత్రగాత్రాదులయందు సంగీతమునభ్యసించువారలు ముఖ్యముగా శ్రుతిని జేసికొను విధమును దెలిసికొనుండవలెను. సంగీతమునకు మూలాధారమైనట్టి శ్రుతి అట్టి శ్రుతిని దెలిసియుండుట సంగీతవిద్య నభ్యసించు ప్రతిమనుజునకు నావశ్యకము. ఇప్పుడు శ్రుతిని గూర్చుకొను విధము తెలియక, పాడుచున్న వారిని అనేకులను జూచుచునే యున్నారము. మఱియు కొందఱు జంత్రములు గలవారున్ను శ్రుతిని జేయు విధము దెలియక ఒకరి సహాయమును కోరుట కలదు. అట్టి సహాయులు లేనప్పుడు మిక్కిలి కష్టతరము గాన, శ్రుతిజ్ఞానమును ముఖ్యముగా గలిగియుండవలయును. తంబురను గాని, ఫిడేల్‌ను గాని శ్రుతిని జేయునపుడు తొలుత పడ్జమ తంత్రిని హెచ్చించి పీటవద్దనుండి బిరడాలకు సమీపమున నుండు మెట్టువద్దకు ఒక దారమును పై చెప్పిన మెట్టువద్దనుండి కొలిచి, ఆ కొలత చివర దేనితోనైనను గుఱుతు జేసి ఆ గుఱుతుమీద మనవ్రేలు ఉంచి మీటినట్లయిన, అది పంచమ స్వరము పలుకును. ఆ నాదములో రెండవతంత్రిని జేర్చిన యెడల శ్రుతియగును. ఆ శ్రుతిని 'పా, పా' యని యూహించి పాడుకొనవలెను.

ఇట్టి అపూర్వమైన ఈ సులభమార్గము విద్యార్థుల కత్యంతోపయుక్తము.

## 39. ఫిడెల్ వాయిద్య ప్రకరణము

1. ఫిడెల్, వీణ మొదలగు జంత్రవాద్యముల నభ్యసించువారును, గాత్రవిద్య నభ్యసించువారును ఈ గ్రంథమందుండు స్వరావళి మొదటనుండి గీతములవఱకు సాధకముచేయు విధములను గమనింపుడు ఫిడెల్ యందు ప్రథమకాలములో స్వరములు వాయించవలసినపుడు, విళంబముగా నొక్కొక్క కమానుగీతకు ఒక్కొక్క స్వరము పలుకులాగునను, ఆయొక్క కమానులోని రెండవకాలమున రెండేసి స్వరములు పలుకులాగునను, మూడవ కాలమున కమాను ఒకటికి నాలుగేసి స్వరముల చొప్పునను, నాల్గవ కాలమున కమాను ఒకటికి ఎనిమిదేసి స్వరముల చొప్పునను ఇవ్విధంబున స్వరావళి, జంటలు, అలంకారములు, గీతములు మొదలగునవి ఫిడెల్ యందు సాధకము చేయవలెను.

2. గాత్ర[illegible]గు స్వరావళి మొదలగునవి సాధకము చేయవలసినపుడు, చేతితో వేసెడు తాళాక్షరమునకు ప్రథమకాలమున వ్రేలికి ఒక స్వరము చొప్పునను, రెండవకాలమున వ్రేలికి రెండేసి స్వరముల చొప్పునను, 3వ కాలమున వ్రేలికి నాల్గేసి స్వరముల చొప్పునను, నాల్గవకాలమున వ్రేలికి ఎనిమిదేసి స్వరముల చొప్పునను తాళమునకు సరిపోల్చుకొని గాత్రములయందు సాధకము చేయవలయును. మఱియును ఫిడెల్ వాయించువారికి కమానుయొక్క నడకచేతనే తాళగతిని దెలియుటకు హేతువగుచున్నది వీణ మొదలగు నఖవాద్యములవారికి మీటుయొక్క నడకయే తాళగతిని దెలుపును గాత్రపాఠకులకు చేతియొక్క నడకవలననే తాళగతిని దెలియుచున్నది.

ఈ పై జెప్పిన పద్ధతుల ప్రకారము స్వరావళి మొదలగునవి అనులోమ, విలోమ క్రమమున సాధకము జేసినయెడల తాళముయొక్క కాలపరిమాణము దృఢపడుటకు హేతువగుచున్నది.

## 40. అనులోమ, విలోమ క్రమము

అనులోమ మనగా— ఫిడెల్ యందు ప్రథమకాలముగా కమాను చేయుచు, ఆ కమాను లోనే క్రమముగా 1-2-3-4 కాలములవఱకు స్వరములను పలికించునది 'అనులోమ' మనబడును.

విలోమ మనగా—స్వరములను ప్రథమ కాలముగా నడుపుచు, కమానుచేత 1-2-3-4 కాలములుగా వాయించునది 'విలోమ' మనబడును.

మఱియు, గాత్రమునందు నభ్యసించువారలు చేతితో ప్రథమకాలముగా తాళము వేయుచు నోటితో 1-2-3-4 కాలములు స్వరము పాడుట అనులోమ మనంబడును. స్వరములను ప్రథమకాలముగా పాడుచు, చేతితో వేసెడు తాళాక్షరములను 1-2-3-4 కాలములు నడిపించునది విలోమ మనంబడును. ఇట్లు స్వరము లన్నిటియందును అనులోమ విలోమ క్రమమున సాధకము చేయవలయును.

## 41. వీణావాయిద్య ప్రకరణము

వీణకు సప్తతంత్రులు గలవు. అందు 1. అనుమంద్రము, 2. మంద్రము, 3. మంద్ర పంచమము, 4. షడ్జమము, అనగా నాల్గున్నూ పైనవేయు తంత్రులు ప్రక్కన శ్రుతికి, తాళమునకు ఉపయుక్తముగ మూడు తంత్రులు అమర్చియుండును. 1. షడ్జమము, 2. పంచమము, 3. తారము కలవు. వాయించునప్పుడు కుడిచేతితో మీటుచు, దాని కమర్చియున్న 24 మెట్లనగా రెండుస్థాయిలు. దానిలో స్వరములకు యెడమచేతియొక్క వ్రేళ్ళతో మెట్టుమీద అదిమిపెట్టి ఆ యా స్వరములను పలికించవలయును. షడ్జమము నాల్గవతీగెయై యున్నది. ఆ తీగెయే మధ్యమస్థాయికి ప్రారంభ షడ్జమము. అందువల్ల మీటినయెడల ఆ షడ్జమమే పల్కును. (స) శుద్ధరిషభము. మేరువుగాక మొదటిమెట్టు శుద్ధరిషభము పల్కును. నాల్గవమెట్టు అంతర గాంధారము. అయిదవమెట్టు శుద్ధమధ్యమము. ఏడవమెట్టు పంచమము. ఎనిమిదవమెట్టు శుద్ధదైవతము. పదకొండవమెట్టు కాకలినిషాదము. పండ్రెండవమెట్టు తారషడ్జమము. ఈ మెట్లనుపయోగించిన యెడల మనకు సంగీతమును ప్రారంభించు మాయామాళవగౌళరాగ స్థానములు అగును. విశేషము లన్నియు గురుముఖతః తెలిసికొనవలయును.

## 42. గోటువాయిద్య ప్రకరణము

ఈ వాయిద్యము వీణననుసరించియె యన్ని విషయములు ఉండును. కాని వీణకు వలె దీనికి మెట్లుండవు. వీణమాదిరిగానే మీటుచు యెడమచేతియొక్క చిన్న కొయ్యముక్కనుపట్టి దానితో పైతంత్రులమీద ఆయాస్వరముల ధ్వనులనుబట్టి వాయించవలయును.

## 43. ఫ్లూటువాయిద్య ప్రకరణము

ఇది వేణు (అనగా వెదురు) చేత తయారుచేయబడి సప్తరంధ్రములు కల్గియుండును. దానియొక్క మొదటిలో ఒక పెద్ద రంధ్రముండును. దానిలోనే గాలి వదలుచు యీ యేడు రంధ్రములనే సగముమూత, పాతికమూత వ్రేళ్ళతో మూయుటవల్ల [illegible] స్థానములు కలుగుచున్నవి. ఇది అనుభవవేద్యము.

## 44. షట్కాలముల విమర్శ

ప్రథమ కాలము: సా , , , , , , , , , , , , , , , , , , , , , , , , , , , , , , ,||
రెండవ కాలము: సా , , , , , , , , , , , , , , , రీ , , , , , , , , , , , , , , ,||
మూడవ కాలము: సా , , , , , , , రీ , , , , , , , గా , , , , , , , మా , , , , , , ,||
నాల్గవ కాలము: సా , , రీ , , గా , , మా , , పా , , ధా , , నీ , , సా , ,||
ఐదవ కాలము: సా రీ గా మా పా ధా నీ సా సా నీ ధా పా మా గా రీ సా||
ఆరవ కాలము: సరిగమపధనిససనిధపమగరిససరిగమపధనిససనిధపమగరిస||

తాళముయొక్క ఒక యక్షరమునకు మాత్రమే వ్రాయబడెను గాన తాళాంతము వరకును ఇట్లే యూహించునది.

ఓమ్

శ్రీరస్తు

# క్రొత్త
# సంగీతవిద్యాదర్పణము

## వందన శ్లోకము

శ్లో॥ చైతన్యం సర్వభూతానాం నిర్వృతిర్జగదాత్మనామ్
నాదబ్రహ్మతదానంద మద్వితీయ ముపాస్మహే॥

సంగీతము నాదప్రధానంబై యంత్రగాత్రములయందు సర్వవిద్యాసమూహముచే నత్యంత మధురమై, శశు పశు ఫణ్యాదులకును పారవశ్య దాయకంబై ఐహికాముష్మిక సుఖ దాయకంబునై యొప్పుచుండు శాస్త్రము. అట్టి సంగీతశాస్త్రమును నభ్యసించువారలు తొలుత శ్రుతి కూర్చుకొని పిమ్మట స రి గ మ ప ధ ని స. స ని ద ప మ గ రి స అను నీ స్వరములను ఆరోహణ అవరోహణగతిగా, ఆదితాళము వేసికొని, కాలము కలిపి హెచ్చుతక్కువలు గానియక తాళమునకు సరిపడుచుకొని, మందరవిళంబముగా ప్రథమకాలమును, పిమ్మట ద్వితీయకాలమును, అనంతరము తృతీయకాలమును, తదనంతరము చతుర్థకాలమును, క్రమముగా ఆ యా రాగములయొక్క సర్వస్థానములను గురుతెఱిగి సాధకము చేయవలెను.

మఱియును, ఆదితాళము ఒక్క లఘువును, రెండు ద్రుతములను గలది. దీని అంగసంజ్ఞ । ౦ ౦ ఇందు నిలువు గీటుగల గురుతు లఘువనియు, గుండు సున్నాలు రెండు ద్రుతము లనియు తెలియవలెను. ఈ ఆదితాళము యొక్క లఘు ద్రుతములను వేసెడి క్రమ మెటువలెనంటే, తొలుత లఘువును పిమ్మట రెండు ద్రుతములను వేయవలెను లఘువు అనగా ఘాత మొదలు మధ్యమ వ్రేలు వఱకును నాలుగక్షరములు వేయునది

ద్రుత మనగా, దెబ్బ విసి వేయుట అందు విసి యనగా, దెబ్బవేసిన చేతిని కుడివైపున విసరుట ఇట్లే రెండవ ద్రుతమున్ను వేయవలెను. దీని వివర మిక్రింద వ్రాయబడుచున్నది

# 1. రాగస్వరావళివరుసలు

15 వ మేళకర్త, స - శురి - అంగ - శుమ - ప - శుధ - కాని

మాయామాళవగౌళ రాగము - ఆదితాళము. 8 అక్షరములు

| । ఇది లఘువు | | | | ○ ఇది ద్రుతము | | ○ ఇది ద్రుతము | |
|---|---|---|---|---|---|---|---|
| ఘాత | చిటికిన వ్రేలు | అనామిక వ్రేలు | మధ్య వ్రేలు | దెబ్బ | ఊపి | దెబ్బ | ఊపి |
| | | | ప్రథమ | కాలము | | | |
| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ |
| స̇ | ని | ధ | ప | మ | గ | రి | స |
| | | | రెండవ | కాలము | | | |
| సరి | గమ | పధ | నిస̇ | స̇ని | ధప | మగ | రిస |
| | | | మూడవ | కాలము | | | |
| స రి గ మ | ప ధ ని స̇ | స̇ ని ధ ప | మ గ రి స | స రి గ మ | ప ద ని స̇ | స̇ ని ద ప | మ గ రి స |
| | | | నాల్గవ | కాలము | | | |
| సరిగమపధనిస̇ | సనిధపమగరిస | సరిగమపధనిస | సనిధపమగరిస | సరిగమపదనిస̇ | స̇నిధపమగరిస | సరిగమపధనిస̇ | స̇నిధపమగరిస |

ఇట్లు ఈ క్రింద వ్రాసియుండు స్వరముల అన్నిటియందును, పై జెప్పిన 1, 2, 3, 4 కాలముల పద్ధతిని సాధకము చేయవలయును. షట్కాలములను సాధకము చేయువారు షట్కాలముల విమర్శ వ్రాయబడిన పద్ధతినిజూచి తెలుసుకొనవలెను.

2. స రి గ మ - స రి గ మ - స రి గ మ - ప ధ ని స̇
స̇ ని ధ ప - స̇ ని ధ ప - స̇ ని ధ ప - మ గ రి స॥

3. స రి గ మ - స రి స రి - స రి గ మ - ప ధ ని స̇
స̇ ని ధ ప - స̇ ని స̇ ని - స̇ ని ధ ప - మ గ రి స॥

4. స రి గ మ - పా స రి - స రి గ మ - ప ధ ని స̇
స̇ ని ధ ప - మా స ని - స̇ ని ధ ప - మ గ రి స॥

5. స రి గ మ - ప మ గ రి - స రి గ మ - ప ధ ని స̇
స̇ ని ధ ప - మ ప ధ ని - స̇ ని ధ ప - మ గ రి స॥

6. స రి గ మ - ప మ ధ ప - స రి గ మ - ప ధ ని స̇
స̇ ని ధ ప - మ ప గ మ - స̇ ని ధ ప - మ గ రి స॥

7. స రి గ మ - స మ గ రి - స రి గ మ - ప ధ ని స
స̇ ని ధ ప - స ప ధ ని - స̇ ని ధ ప - మ గ రి స॥

8. స రి గ మ - పా గ మ - పా , , - పా , ,
గ మ ప ధ - ని ధ ప మ - గ మ ప గ - మ గ రి స॥

9. సా ని ధ - నీ ధ ప - ధా ప మ - పా పా
గ మ ప ధ - ని ధ ప మ - గ మ ప గ - మ గ రి స॥

10. స రి గ మ - ప ధ ని స̇ - రీ̇ సా̇ - ని ధ ని స̇
ని ని - ధ ప ధ ని - ధా ధా - ప మ ప ధ
పా పా - మ గ మ ప - మా మా - గ రి గ మ
ప ని ధ ని - మ గ రి స - స̇ ని ధ ప - మ గ రి స॥



## 2. మోహనరాగము—ఆదితాళము

### 8 అక్షరములు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| స | రి | గ | ప | ధ | స̇ | స̇ ధ ప గ రి స |
| ,, | చ | అం | ,, | చ | ,, | అవరోహణము |

1. సా రి గ - ప ధ సా - సా ధ ప . గ రి సా ||
2. స రి గ రి - గ ప ధ స̇ - స̇ ధ ప గ - రి గ రి స ||

3. సా రి గ . రి గ ప - గా ప ధ - పా ధ స̇ ||
సా ధ ప - ధా ప గ - పా గ రి . గా రి స ||

4. స రి రి గ - పా ప గ - ధ ధ పా - గ గ పా ||
ప ధ సా - స̇ ద ధ ప . స̇ ద ధ ప - ప గ రి స ||

5. స రి గ రి - గ ప గ ప - గ ప ధ స̇ - సా సా
రి̇ స̇ ధ ప . స̇ ధ ప గ - ధ ప గ రి̇ - ప గ రి స ||

6. స రి గ ప - ధ ప గ ప . గ రి గ ప - గ ప ధ స̇
స ధ ప గ - ప గ ప ధ - స̇ ధ ప గ - ప గ రి స ||

7. స రి గ రి - గ ప ధ ప - గ రి గ ప - గ ప ధ స̇
స̇ ధ ప ధ - ప గ రి స - స̇ ధ ప గ - ప గ రి స ||

8. స రి గ రి - గా రి గ - పా , , - సా , ,
గ ప ధ ప - ధ స̇ ధ ప - గ ప ధ ప - గ గ రి స

9. స రి గ రి - గ ప గ రి - స రి గ మ - గ ప ధ స̇
స̇ ధ ప ధ - ప గ ప ధ - స̇ ధ ప గ - ప గ రి స ||

10. స రి గ రి - గా రి గ - ప గ పా . ధ ప ధా ||
గ ప ధ ప - ధ స̇ ధ ప - గ ప ధ ప - ధ రి గ గ ||

## 3. తోడిరాగము—ఆదితాళము

### 8 అక్షరములు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ధ | ని | స̇ | స̇ ని ధ మ గ రి స |
| [illegible] | [illegible] | సా | [illegible] | [illegible] | [illegible] | .. | అవరోహణము |

1. స రి గ మ - ధ ని స̇ా - స̇ ని ధ మ - గ రి సా ||

2. స రి గ మ . గ మ గ మ - గ మ ధ మ - ధ ని స̇ా
స̇ ని ధ మ - ని ధ మ గ - ధ మ గ రి - మ గ రి స ||

3. స రి గ మ . ధ మ గ రి - స రి గ మ - ధ ని స̇ా
స̇ ని ధ మ - గ మ ధ ని - స̇ ని ధ మ - గ రి సా ||

4. స రి గ మ - రి గ మ ధ - గ మ ధ ని - మ ధ ని స̇
స̇ ని ధ మ - ని ధ మ గ - ధ మ గ రి - మ గ రి స ||

5. స రి గ మ - మ ని ధ మ - స రి గ మ - ధ ని స̇ా
స̇ ని ధ మ - గ రి గ మ - స̇ ని ధ మ - గ రి సా ||

6. స రి గ మ - ధ మ గ మ - స రి గ మ - ధ ని స̇ా
స ని ధ మ . గ మ ధ మ - స̇ ని ధ మ - గ రి సా ||

7. స రి గ మ . ధా గ మ . ధా , , . ధా ,,
గ మ ధ ని . స̇ ని ధ మ . గ మ గ రి . గ రి సా ||

8. స రి గ రి . రి గ మ గ . గ మ ధ మ . ధ ని స̇ా
స̇ ని ధ ని . ని ధ మ ధ . ధ మ గ మ . గ రి సా ||

9. స రి గ మ . ధ మ ని స . స రి గ మ . ధ ని స̇ా ||
స̇ ని ధ మ . గ మ రి గ . స ని ధ మ . గ రి సా ||

10. స రి గ మ . ధ ని స̇ా . రి̇ స̇ స̇ ని . ని ద ధ మ
ని ధ ధ మ . మ గ మ ని . ధ మ మ గ . మ గ రి స ||

## 4. ధీరశంకరాభరణము—ఆదితాళము

### ౮ అక్షరములు

| ఆ | స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ,, | ,, | చ | అం | శు | ,, | చ | కా | ,, | అవరోహణము |

1. స రి గ మ - ప ధ ని స̇ - సా̇ ,, - సా̇ ,,
ధ ని స̇ రి̇ - స̇ ని ధ ప - స̇ ని ధ ప - మ గ రి స॥

2. స రి గ మ - ప ధ ని స̇ - సా̇ ,, - సా̇ ,,
ధ ని స̇ రి̇ - స̇ స̇ రి̇ స̇ - స̇ రి̇ స̇ ని - ధ ప మ ప
ధ ని స̇ రి̇ - స̇ ని ధ ప - స̇ ని ధ ప - మ గ రి స॥

3. స రి గ మ - ప ధ ని స̇ - సా̇ ,, - సా̇ ,,
ధ ని స̇ రి̇ - గ̇ రి̇ స̇ రి̇ - స̇ రి̇ స̇ ని - ధ ప మ ప
ధ ని స̇ రి̇ - స̇ స̇ రి̇ స̇ - స̇ రి̇ స̇ ని - ధ ప మ ప
ధ ని స̇ రి̇ - స̇ ని ధ ప - స̇ ని ధ ప - మ గ రి స॥

4. స రి గ మ - ప ధ ని స̇ - సా̇ ,, - సా̇ ,,
ధ ని స̇ రి̇ - గ̇ మ̇ గ̇ రి̇ - స̇ రి̇ స̇ ని - ధ ప మ ప
ధ ని స రి̇ - గ̇ రి̇ స̇ రి̇ - స̇ రి̇ స̇ ని - ధ ప మ ప
ధ ని స̇ రి̇ - స̇ స̇ రి̇ స̇ - స̇ రి̇ స̇ ని - ధ ప మ ప
ధ ని స̇ రి̇ - స̇ ని ధ ప - స̇ ని ధ ప - మ గ రి స॥

5. స రి గ మ - ప ధ ని స̇ - సా̇ ,, - సా̇ ,,
ధ ని స̇ రి̇ - గ̇ మ̇ ప̇ మ̇ - గ̇ మ̇ గ̇ రి̇ - స̇ ని ధ ప
ధ ని స̇ రి̇ - గ̇ మ̇ గ̇ రి̇ - స̇ రి̇ స̇ ని - ధ ప మ ప
ధ ని స̇ రి̇ - గ̇ రి̇ స̇ రి̇ - స̇ రి̇ స̇ ని - ధ ప మ ప॥

ధ ని స రి - స స రి స - స రి స ని - ధ ప మ ప
ని ని స రి - స ని ధ ప - స ని ధ ప - మ గ రి స

స రి
స రి గ మ - ప ధ ని స - సా , , - సా , ,
సరిగరిరిస - నిసరిసని - ధనిసనినిధ
మ ప ధ ని - స ని ధ ప - మ గ రి స॥

7. స రి గ మ - ప ధ ని స - సా , , - సా , ,
గరిరిససని రిససనినిధ - సనినిధధప -
నిధధపపమ - ధపపమమగ - మపగమపధ
స ని ధ ప - స ని ధ ప - మ గ రి స॥

8. స రి గ మ - ప ధ ని స - సా , , - సా , ,
సస్సరిసని - నిన్నిసనిధ - దద్ధనిధప
పప్పధపమ - మమ్మపమగ - మపగమపధ
స ని ధ ప - స ని ధ ప - మ గ రి స

9. స రి గ మ - ప ధ ని స - సా , , - సా , ,
సరి గారిస - నిసరిసని - ధనిసానిధ
పధనిధప - మపధాపమ - గమపామగ
మ ప ధ ని - స ప ధ ప - మ గ రి స॥

10. స రి గ మ - ప ధ ని స - సా , , - సా , ,
సా రి గ రి స - ని స రి స ని - ధా ని స ని ధ
పా ధ ని ధ ప - మా ప ధ ప మ - గా మ ప మ గ
మ ప ధ ని - స ని ధ ప - మ గ రి స॥

## 6. మధ్యమావతిరాగము - ఆదితాళము

### 8. అక్షరములు

| స | రి | మ | ప | ని | స | స̇ ని ప మ రి స |
|---|---|---|---|---|---|---|
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | కై | ,, | అవరోహణము |

1. సా రి మా - ప ని సా̇ - సా̇ ని ప - మ రి సా॥

2. స రి మ ప - మ ప ని స̇ - స̇ ని ప మ - ప మ రి స॥

3. స రి మ స - ని ప ని స̇ - స̇ ని ప మ - రి మ రి స॥

4. స రి మ రి - మ ప ని ప - స̇ ని ప ని - ప మ రి స॥

5. స రి మా - ప మ ని ప - స రి మ ప - మ ప ని స̇
స̇ ని పా - మ ప రి మ - స̇ ని ప మ - ప మ రి స॥

6. స రి మ రి మా - మ ప ని ప నీ - స̇ ని సా̇ -
ప ని స̇ ని - స̇ రి̇ స̇ ని - ప ని స̇ ని - ప మ రి స॥

7. స రి మా ప - ని ప మ రి - స రి మ ప - ని ప ని స̇
స̇ ని ప మ - రి మ ప ని - స̇ ని ప మ - రి మ రి స॥

8. స రి మ రి - రి మ ప మ - మ ప ని ప - ని ని సా̇
స̇ ని ప ని - ని ప మ ప - ప మ రి మ - రి రి సా॥

9. సా రి మా ప మ రి స - స రి మ ప - ని ని సా̇॥
సా̇ ని ప - మ ప ని స̇ - స̇ ని ప మ - రి రి సా॥

10. స రి మ రి - రి మ ప ని - మ ప ని స̇ - సా̇ సా̇
స̇ రి̇ స̇ రి̇ స̇ ని - ప ని స̇ ని ప మ - రి మ రి స॥ -



# జంట వరుసలు

## 1. మాయామాళవగౌళ—ఆదితాళము

### 8 అక్షరములు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
| శు | అం | శు | ,, | శు | కా | ,, | అవరోహణము |

1. స స రి రి - గ గ మ మ - ప ప ద ధ - ని ని స̇ స̇
స̇ స̇ ని ని - ద ధ ప ప - మ మ గ గ - రి రి స స॥

2. స స రి రి - గ గ మ మ - రి రి గ గ - మ మ ప ప
గ గ మ మ - ప ప ద ధ - మ మ ప ప - ద ధ ని ని
ప ప ద ధ - ని ని స̇ స̇ - స̇ స̇ ని ని - ద ధ ప ప
ని ని ద ధ - ప ప మ మ - ద ధ ప ప - మ మ గ గ
ప ప మ మ - గ గ రి రి - మ మ గ గ - రి రి స స॥

3. స స రి రి - గ గ రి రి - స స రి రి - గ గ మ మ
రి రి గ గ - మ మ గ గ - రి రి గ గ - మ మ ప ప
గ గ మ మ - ప ప మ మ - గ గ మ మ - ప ప ద ధ
మ మ ప ప - ద ధ ప ప - మ మ ప ప - ద ధ ని ని
ప ప ద ధ - ని ని ద ధ - ప ప ద ధ - ని ని స̇ స̇
స̇ స̇ ని ని - ద ధ ని ని - స̇ స̇ ని ని - ద ధ ప ప
ని ని ద ధ - ప ప ద ధ - ని ని ద ధ - ప ప మ మ
ద ధ ప ప - మ మ ప ప - ద ధ ప ప - మ మ గ గ
ప ప మ మ - గ గ మ మ - ప ప మ మ - గ గ రి రి
మ మ గ గ - రి రి గ గ - మ మ గ గ - రి రి స స॥

4. స రి రి గ - స రి రి గ - స స రి రి - గ గ మ మ
రి గ గ మ - రి గ గ మ - రి రి గ గ - మ మ ప ప
గ మ మ ప - గ మ మ ప - గ గ మ మ - ప ప ద ధ

మ ప ప ధ - మ ప ప ధ - మ మ ప ప - ద ధ ని ని
ప ద ధ ని - ప ద ధ ని - ప ప ద ధ - ని ని స̇ స̇
స̇ ని ని ధ - స̇ ని ని ధ - స̇ స̇ ని ని - ద ధ ప ప
ని ద ధ ప - ని ద ధ ప - ని ని ద ధ - ప ప మ మ
ధ ప ప మ - ధ ప ప మ - ద ధ ప ప - మ మ గ గ
ప మ మ గ - ప మ మ గ - ప ప మ మ - గ గ రి రి
మ గ గ రి - మ గ గ రి - మ మ గ రి - రి రి స స

## 2. మోహనరాగము—ఆదితాళము

### 8 అక్షరములు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| స | రి | గ | ప | ధ | స̇ | స̇ ధ ప గ రి స |
| | చ | అం | ,, | చ | ,, | అవరోహణము |

1. స స రి రి గ - స రి గ - స స రి రి - గ గ ప ప
రి రి గ గ ప - రి గ ప - రి రి గ గ - ప ప ద ధ
గ గ ప ప ధ - గ ప ధ - గ గ ప ప - ద ధ స̇ స̇
స̇ స̇ ద ధ ప - స̇ ద ప - స̇ స̇ ద ధ - ప ప గ గ
ద ధ ప ప గ - ధ ప గ - ద ధ ప ప - గ గ రి రి
ప ప గ గ రి - ప గ రి - ప ప గ గ - రి రి స స

2. సా స - రీ రి గ గ - స స రి రి - గ గ ప ప
రీ రి - గా గ ప ప - రి రి గ గ - ప ప ద ధ
గా గ - పా ప ద ధ - గ గ ప ప - ద ధ స̇ స̇
పా స̇ - దా ధ ప ప - స̇ స̇ ధ ధ - ప ప గ గ
దా ధ - పా ప గ గ - ద ధ ప ప - గ గ రి రి
పా ప - గా గ రి రి - ప ప గ గ - రి రి స స

3. స స రి - సా రి స రి - స స రి రి - గ గ ప ప
రి రి గ - రీ గ రి గ - రి రి గ గ - ప ప ద ధ

గ గ ప - గా ప గ ప - గ గ ప ప - ద ధ స స
స స ధ - సా ధ స ధ - స స ద ధ - ప ప గ గ
ధ ధ ప - ధా ప ధ ప - ద ధ ప ప - గ గ రి రి
ప ప గ - పా గ ప గ - ప ప గ గ - రి రి స స॥

4. స సా - రీ గ స రి - స స రి రి - గ గ ప ప
రి రీ - గా ప రి గ - రి రి గ గ - ప ప ద ధ
గ గా - పా ధ గ ప - గ గ ప ప - ద ధ స స
స సా - ధా ప స ధ - స స ద ధ - ప ప గ గ
ద ధా - పా గ ధ ప - ద ధ ప ప - గ గ రి రి
ప పా - గా రి ప గ - ప ప గ గ - రి రి స స॥

---

## ౩. శుద్ధతోడి రాగము—ఆదితాళము

### 8 అక్షరములు

| స | రి | గ | మ | ధ | ని | స | సనిధమగరిస |
|---|---|---|---|---|---|---|---|
| ,, | శు | సా | శు | శు | కై | ,, | అవరోహణము |

1. స స రి - స స రి స రి - స స రి రి - గ గ మ మ
రి రి గ - రి రి గ రి గ - రి రి గ గ - మ మ ద ధ
గ గ మ - గ గ మ గ మ - గ గ మ మ - ద ధ ని ని
మ మ ధ - మ మ ధ మ ధ - మ మ ద ధ - ని ని స స
స స ని - స స ని స ని - స స ని ని - ద ధ మ మ
ని ని ధ - ని ని ధ ని ధ - ని ని ద ధ - మ మ గ గ
ద ధ మ - ద ధ మ ధ మ - ద ధ మ మ - గ గ రి రి
మ మ గ - మ మ గ మ గ - మ మ గ గ - రి రి స స॥

2. స స స - రి రి రి గ గ - స స రి రి - గ గ మ మ
రి రి రి . గ గ గ మ మ . రి రి గ గ - మ మ ద ధ
గ గ గ . మ మ మ ద ధ . గ గ మ మ - ద ధ ని ని
మ మ మ . ద ధ ధ ని ని . మ మ ద ధ . ని ని స̇ స̇
స̇ స̇ స̇ - ని ని ని ద ధ   స̇ స̇ ని ని - ద ధ మ మ
ని ని ని . ద ధ ద మ మ . ని ని ద ధ ; మ మ గ గ
ద ధ ధ - మ మ మ గ గ - ద ధ మ మ - గ గ రి రి
మ మ మ - గ గ గ రి రి - మ మ గ గ - రి రి స స

3. స స రి గా - స రి గ - స స రి రి - గ గ మ మ
రి రి గ మా - రి గ మ - రి రి గ గ - మ మ ద ధ
గ గ మ ధా - గ మ ధ - గ గ మ మ - ధ ధ ని ని
మ మ ధ ని - మ ధ ని - మ మ ద ధ - ని ని స̇ స̇
స̇ స̇ ని ధా - స̇ ని ధ - స̇ స̇ ని ని - ద ధ మ మ
ని ని ధ మా - ని ధ మ - ని ని ద ధ - మ మ గ గ
ద ధ మ గా - ధ మ గ - ద ధ మ మ - గ గ రి రి
మ మ గ రీ - మ గ రి - మ మ గ గ . రి రి స స

4. స సా రి . సా రి గ - స స రి రి   గ గ మ మ
రి రీ గ . రీ గ మ . రి రి గ మ - మ మ ద ధ
గ గా మ - గా మ ధ . గ గ మ మ - ద ధ ని ని
మ మా ధ . మా ధ ని . మ మ ద ధ - ని ని స̇ స̇
స̇ సా ని . సా ని ధ . స̇ స̇ ని ని . ద ధ మ మ
ని నీ ధ . నీ ధ మ . ని ని ద ధ - మ మ గ గ
ద ధా మ - ధా మ గ - ద ధ మ మ . గ గ రి రి
మ మా గ . మా గ రి - మ మ గ గ . రి రి స స

## 4. ధీరశంకరాభరణము—ఆదితాళము

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
| ,, | చ | అం | శు | ,, | చ | కా | ,, | అవరోహణము |

1. స స రి రి - గా స రి - స స రి రి - గ గ మ మ
రి రి గ గ - మా రి గ - రి రి గ గ - మ మ ప ప
గ గ మ మ - పా గ మ - గ గ మ మ - ప ప ద ధ
మ మ ప ప - ధా మ ప - మ మ ప ప - ద ధ ని ని
ప ప ద ధ - నీ ప ధ - ప ప ద ధ - ని ని స̇ స̇
స̇ స̇ ని ని - ధా స̇ ని - స̇ స̇ ని ని - ద ధ ప ప
ని ని ద ధ - పా ని ధ - ని ని ద ధ - ప ప మ మ
ద ధ ప ప - మా ధ ప - ద ధ ప ప - మ మ గ గ
ప ప మ మ - గా ప మ - ప ప మ మ - గ గ రి రి
మ మ గ గ - రీ మ గ - మ మ గ గ - రి రి స స

2. స స రి గ - స రి గ రి - స స రి రి - గ గ మ మ
రి రి గ మ - రి గ మ గ - రి రి గ గ - మ మ ప ప
గ గ మ ప - గ మ ప మ - గ గ మ మ - ప ప ద ధ
మ మ ప ధ - మ ప ధ ప - మ మ ప ప - ద ధ ని ని
ప ప ధ ని - ప ధ ని ధ - ప ప ద ధ - ని ని స̇ స̇
స̇ స̇ ని ధ - స̇ ని ధ ని - స̇ స̇ ని ని - ద ధ ప ప
ని ని ధ ప - ని ధ ప ధ - ని ని ద ధ - ప ప మ మ
ద ధ ప మ - ధ ప మ ప - ద ధ ప ప - మ మ గ గ

ప ప మ గ - ప మ గ మ - ప ప మ మ - గ గ రి రి
మ మ గ రి - మ గ రి స - మ మ గ గ - రి రి స స॥

౩. స రి గా - సా రి గ - స స రి రి - గ గ మ మ
రి గ మా - రీ గ మ - రి రి గ గ - మ మ ప ప
గ మ పా - గా మ ప - గ గ మ మ - ప ప ద ధ
మ ప ధా - మా ప ధ - మ మ ప ప - ద ధ ని ని
ప ద నీ - పా ధ ని - ప ప ద ధ - ని ని స̇ స̇
స̇ ని ధా - సా̇ ని ధ - స̇ స̇ ని ని - ద ధ ప ప
ని ద పా - నీ ద ప - ని ని ద ధ - ప ప మ మ
ధ ప మా - ధా ప మ - ద ధ ప ప - మ మ గ గ
ప మ గా - పా మ గ - ప ప మ మ - గ గ రి రి
మ గ రీ - మా గ రి - మ మ గ గ - రి రి స స॥

౪. స స స స - రి రి రి రి - గ గ గ గ - మ మ మ మ
రి రి రి రి - గ గ గ గ - మ మ మ మ - గ గ గ గ
గ గ గ గ - మ మ మ మ - ప ప ప ప - ద ద ధ ధ
మ మ మ మ - ప ప ప ప - ద ధ ద ధ - ని ని ని ని
ప ప ప ప - ద ధ ద ధ - ని ని ని ని - స̇ స̇ స̇ స̇
స̇ స̇ స̇ స̇ - ని ని ని ని - ద ద ద ధ - ప ప ప ప
ని ని ని ని - ద ద ద ధ - ప ప ప ప - మ మ మ మ
ద ధ ద ధ - ప ప ప ప - మ మ మ మ - గ గ గ గ
ప ప ప ప - మ మ మ మ - గ గ గ గ - రి రి రి రి
మ మ మ మ - గ గ గ గ - రి రి రి రి - స స స స॥

## ౬. మధ్యమావతి రాగము—ఆదితాళము

### ౩ జంటస్వరములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| రి | మ | ప | ని | స̇ | ఆరోహణము |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | అవరోహణము |

౧. స స రి రి - స స రి రి - స స రి రి - మ మ ప ప
రి రి మ మ - రి రి మ మ - రి రి మ మ - ప ప ని ని
మ మ ప ప - మ మ ప ప - మ మ ప ప - ని ని స̇ స̇
స̇ స̇ ని ని - స̇ స̇ ని ని - స̇ స̇ ని ని - ప ప మ మ
ని ని ప ప - ని ని ప ప - ని ని ప ప - మ మ రి రి
ప ప మ మ - ప ప మ మ - ప ప మ మ - రి రి స స

౨. స స రి రి - స రి స రి - స స రి రి - మ మ ప ప
రి రి మ మ - రి మ రి మ - రి రి మ మ - ప ప ని ని
మ మ ప ప - మ ప మ ప - మ మ ప ప - ని ని స̇ స̇
స̇ స̇ ని ని - స̇ ని స̇ ని - స̇ స̇ ని ని - ప ప మ మ
ని ని ప ప - ని ప ని ప - ని ని ప ప - మ మ రి రి
ప ప మ మ - ప మ ప మ - ప ప మ మ - రి రి స స

౩. సా రి స - సా రి స - స స రి రి - మ మ ప ప
రీ మ రి - రీ మ రి - రి రి మ మ - ప ప ని ని
మా ప మ - మా ప మ - మ మ ప ప - ని ని స̇ స̇
సా̇ ని స̇ - సా̇ ని స̇ - స̇ స̇ ని ని - ప ప మ మ
నీ ప ని - నీ ప ని - ని ని ప ప - మ మ రి రి
పా మ ప - పా మ ప - ప ప మ మ - రి రి స స

4. స రీ - రి మా రి స - స స రి రి - మ మ ప ప
రి మా - మ పా మ రి - రి రి మ మ - ప ప ని ని
మ పా - ప నీ ప మ - మ మ ప ప - ని ని స̇ స
ప నీ - ని సా̇ ని స̇ - స̇ స̇ ని ని - ప ప మ మ
ని సా̇ - ప మా ప ని - ని ని ప ప - మ మ రి రి
ప మా - మ రీ మ ప - ప ప మ మ - రి రి స స

## జంట వరుసలు సమాప్తము

ఈ పైనుదాహరించిన స్వరావళి మొదటినుండి జంట వరుసలు కడపటి వరకును ఆ యా రాగములయొక్క స్వరస్థానములను దెలిసి సాధకము జేసిన యెడల, ముందు రాబోవు అనేక రాగములలో నుండెడి గీతములు, వర్ణములు, కృతులు మొదలగువాటిని బహుసులభముగా తమకై తామే పాడుకొనుటకు హేతువగుచున్నది. అదెట్లనిన, ఏ రాగములకైనను, ముఖ్యముగా, శుద్ధరిషభము - చతుశ్రుతి రిషభము - సాధారణ గాంధారము - అంతర గాంధారము - శుద్ధమధ్యమము - ప్రతిమధ్యమము - శుద్ధధైవతము - చతుశ్రుతి ధైవతము - కైశిక నిషాదము - కాకలి నిషాదము అను నీ పది స్వరస్థానములను దెలియునటుల కొన్ని రాగములలో స్వరావళివరుసలు, జంటలు మొదలగునవి వ్రాయుటయ్యెను. కాన, సంగీత మవలంబించు ప్రతివారును సదరు రాగ స్వరావళి మొదలగునవి తప్పక సాధకము చేయవలయును. ఇట్లు అనేకులు త్వరలో వృద్ధిపొందుచున్నారు.

మఱియును, స్వరావళి మొదలగు వరుసలను మాత్రము యీ పై జెప్పిన స్వరస్థానములను బాగుగా గుర్తెఱిగిన ఉపాధ్యాయులవల్ల నేర్చుకొనవలయును.

# అలంకారములు

## 1. మాయామాళవగౌళ రాగము

| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
|---|---|---|---|---|---|---|---|---|
| ,, | శు | అం | శు | ,, | శు | కా | ,, | అవరోహణము |

### చతురశ్రజాతి ధ్రువతాళము—14 అక్షరములు

1.

| I | O | I | I |
|---|---|---|---|
| స రి గ మ<br>రి గ మ ప | గ రి<br>మ గ | స రి గ రి<br>రి గ మ గ | స రి గ మ<br>రి గ మ ప |
| గ మ ప ధ<br>మ ప ధ ని | ప మ<br>ధ ప | గ మ ప మ<br>మ ప ధ ప | గ మ ప ధ<br>మ ప ధ ని |
| ప ధ ని స̇<br>స̇ ని ధ ప | ని ధ<br>ధ ని | ప ధ ని ధ<br>స̇ ని ధ ని | ప ధ ని స̇<br>స̇ ని ధ ప |
| ని ధ ప మ<br>ధ ప మ గ | ప ధ<br>మ ప | ని ధ ప ధ<br>ధ ప మ ప | ని ధ ప మ<br>ధ ప మ గ |
| ప మ గ రి<br>మ గ రి స | గ మ<br>రి గ | ప మ గ మ<br>మ గ రి గ | ప గ గ రి<br>మ మ రి స |

### త్రిశ్రజాతి ధ్రువతాళము—11 అక్షరములు

2.

| I | O | I | I |
|---|---|---|---|
| స రి గ | రి స | స రి గ | రి గ మ |
| రి గ మ | గ రి | రి గ మ | గ మ ప |
| గ మ ప | మ గ | గ మ ప | మ ప ధ |
| మ ప ధ | ప మ | మ ప ధ | ప ధ ని |
| ప ధ ని | ధ ప | ప ధ ని | ధ ని స̇ |
| స̇ ని ధ | ని స̇ | స̇ ని ధ | ని ధ ప |
| ని ధ ప | ధ ని | ని ధ ప | ధ ప మ |
| ధ ప మ | ప ధ | ధ ప మ | ప మ గ |
| ప మ గ | మ ప | ప మ గ | మ గ రి |
| మ గ రి | గ మ | మ గ రి | గ రి స |

## మిశ్రజాతి ధ్రువతాళము—23 అక్షరములు

| । | o | । | । |
|---|---|---|---|
| సరిగమపధని | ధప | సరిగమపధప | సరిగమపధని |
| రిగమపధనిస | నిధ | రిగమపధనిధ | రిగమపధనిస |
| సనిధపమగరి | గమ | సనిధపమగమ | సనిధపమగరి |
| నిధపమగరిస | రిగ | నిధపమగరిగ | నిధపమగరిస॥ |

## ఖండజాతి ధ్రువతాళము—17 అక్షరములు

| । | o | । | । |
|---|---|---|---|
| సరిగమప | మగ | సరిగమగ | సరిగమప |
| రిగమపధ | పమ | రిగమపమ | రిగమపధ |
| గమపధని | ధప | గమపధప | గమపధని |
| మపధనిస | నిధ | మపధనిధ | మపధనిస |
| సనిధపమ | పధ | సనిధపధ | సనిధపమ |
| నిధపమగ | మప | నిధపమప | నిధపమగ |
| ధపమగరి | గమ | ధపమగమ | ధపమగరి |
| పమగరిస | రిగ | పమగరిగ | పమగరిస॥ |

## సంకీర్ణజాతి ధ్రువతాళము—29 అక్షరములు

| । | o | । | । |
|---|---|---|---|
| సారీగమపధని | ధప | సారీగమపధప | సారీగమపధని |
| రీగామపధనిస | నిధ | రీగామపధనిధ | రీగామపధనిస |
| సానీధపమగరి | గమ | సానీధపమగమ | సానీధపమగరి |
| నీధాపమగరిస | రిగ | నీధాపమగరిగ | నీధాపమగరిస |

## 2. హనుమత్తోడిరాగము

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
| ,, | శు | సా | శు | ,, | శు | కై | ,, | అవరోహణము |

### చతురశ్రజాతి మధ్యతాళము—10 అక్షరములు

| | ○ | ı |
|---|---|---|
| స రి గ రి | స రి | స రి గ మ |
| రి గ మ గ | రి గ | రి గ మ ప |
| గ మ ప మ | గ మ | గ మ ప ధ |
| మ ప ధ ని | మ ప | మ ప ధ ని |
| ప ధ ని ధ | ప ధ | ప ధ ని స̇ |
| స̇ ని ధ ని | స̇ ని | స̇ ని ధ స |
| ని ధ ప ధ | ని ధ | ని ధ ప మ |
| ధ ప మ ప | ధ ప | ధ ప మ గ |
| స మ గ మ | ప మ | ప మ గ రి |
| మ గ రి గ | మ గ | మ గ రి స |

### త్రిశ్రజాతి మధ్యతాళము—8 అక్షరములు

| | ○ | ı |
|---|---|---|
| స రి గ | స రి | స రి గ |
| రి గ మ | రి గ | రి గ మ |
| గ మ ప | గ మ | గ మ ప |
| మ ప ధ | మ ప | మ ప ద |
| ప ధ ని | ప ధ | ప ధ ని |
| ధ ని స̇ | ధ ని | ధ ని స̇ |
| స̇ ని ధ | స̇ ని | స̇ ని ధ |
| ని ధ ప | ని ధ | ని ధ ప |
| ధ ప మ | ధ ని | ధ ప మ |
| ప మ గ | ప మ | ప మ గ |
| మ గ రి | మ గ | మ గ రి |
| గ రి ప | గ రి | గ రి స |

## మిశ్రజాతి మఠ్యతాళము—16 అక్షరములు

| । | ○ | । |
|---|---|---|
| స రి గ మ ప ధ ప | మ గ | స రి గ మ ప ధ ని |
| రి గ మ ప ధ ని ధ | ప మ | రి గ మ ప ధ ని స̇ |
| స̇ ని ధ ప మ గ మ | ప ధ | స̇ ని ధ ప మ గ రి |
| ని ధ ప మ గ రి గ | మ ప | ని ధ ప మ గ రి స |

## ఖండజాతి మఠ్యతాళము—12 అక్షరములు

| । | ○ | । |
|---|---|---|
| స రి గ మ గ | స రి | స రి గ మ ప |
| రి గ మ ప మ | రి గ | రి గ మ ప ధ |
| గ మ ప ధ ప | గ మ | గ మ ప ధ ని |
| మ ప ధ ని ధ | మ ప | మ ప ధ ని స̇ |
| స̇ ని ధ ప ధ | స̇ ని | స̇ ని ధ ప మ |
| ని ధ ప మ ప | ని ధ | ని ధ ప మ గ |
| ధ ప మ గ మ | ధ ప | ధ ప మ గ రి |
| ప మ గ రి గ | ప మ | ప మ గ రి స |

## సంకీర్ణజాతి మఠ్యతాళము—20 అక్షరములు

| । | ○ | । |
|---|---|---|
| సా రీ గా మ ప మ | గ మ | సా రీ గా మ ప ధ |
| రీ గా మా ప ధ ప | మ ప | రీ గా మా ప ధ ని |
| గా మా పా ధ ని ధ | ప ధ | గా మా పా ధ ని స̇ |
| సా̇ నీ ధా ప మ ప | ధ ని | సా̇ నీ ధా ప మ గ |
| నీ ధా పా మ గ మ | గ మ | నీ ధా పా మ గ రి |
| ధా పా మా గ రి గ | మ గ | ధా పా మా గ రి స |

## 3. ధీరశంకరాభరణము

| స | రి | గ | మ | ప | ధ | ని | సం | సం ని ధ ప మ గ రి స |
|---|---|---|---|---|---|---|---|---|
| - | చ | అం | శు | - | చ | కా | - | ఆరోహణావరోహణము |

చతురశ్రజాతి రూపకము—6అ

| | ౦ | । |
|---|---|---|
| 1. | స రి | స రి గ మ |
| | రి గ | రి గ మ ప |
| | గ మ | గ మ ప ధ |
| | మ ప | మ ప ధ ని |
| | ప ధ | ప ధ ని సం |
| | సం ని | సం ని ధ ప |
| | ని ధ | ని ధ ప మ |
| | ధ ప | ధ ప మ గ |
| | ప మ | ప మ గ రి |
| | మ గ | మ గ రి స |

మిశ్రజాతిరూపకము—9అ

| | ౦ | । |
|---|---|---|
| 3. | స రి | స రి గ స రి గ మ |
| | రి గ | రి గ మ రి గ మ ప |
| | గ మ | గ మ ప గ మ ప ధ |
| | మ ప | మ ప ధ మ ప ధ ని |
| | ప ధ | ప ధ ని ప ధ ని సం |
| | సం ని | సం ని ధ సం ని ధ ప |
| | ని ధ | ని ధ ప ని ధ ప మ |
| | ధ ప | ధ ప మ ధ ప మ గ |
| | ప మ | ప మ గ ప మ గ రి |
| | మ గ | మ గ రి మ గ రి స |

తిశ్రజాతి రూపకము—5అ

| | ౦ | । |
|---|---|---|
| 2. | స రి | స రి గ |
| | రి గ | రి గ మ |
| | గ మ | గ మ ప |
| | మ ప | మ ప ధ |
| | ప ధ | ప ధ ని |
| | ధ ని | ధ ని సం |
| | సం ని | సం ని ధ |
| | ని ధ | ని ధ ప |
| | ధ ప | ధ ప మ |
| | ప మ | ప మ గ |
| | మ గ | మ గ రి |
| | గ రి | గ రి స |

ఖండజాతి రూపకము—7అ

| | ౦ | । |
|---|---|---|
| 4. | స రి | స రి గ మ ప |
| | రి గ | రి గ మ ప ధ |
| | గ మ | గ మ ప ధ ని |
| | మ ప | మ ప ధ ని సం |
| | సం ని | సం ని ధ ప మ |
| | ని ధ | ని ధ ప మ గ |
| | ధ ప | ధ ప మ గ రి |
| | ప మ | ప మ గ రి స |

### సంకీర్ణ జాతి రూపకము— 11 అక్షరములు

| ೦ | । |
|---|---|
| స రి | స రి గ మ ప రి గ మ ప |
| రి గ | రి గ మ ప ధ గ మ ప ధ |
| గ మ | గ మ ప ధ ని మ ప ద ని |
| మ ప | మ ప ధ ని స̇ ప ధ ని స̇ |
| స̇ ని | స̇ ని ధ ప మ ని ధ ప మ |
| ని ధ | ని ధ ప మ గ ధ ప మ గ |
| ధ ప | ధ ప మ గ రి ప మ గ రి |
| ప మ | ప మ గ రి స మ గ రి స |

## 4. మేచకళ్యాణి

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స ని ధ ప మ గ రి స |
| ,, | చ | అం | ప్ర | ,, | చ | కా | ,, | అవరోహణము |

### చతురశ్రజాతి ఝంపెతాళము— 7 అక్షరములు

| | ◡ | ○ |
|---|---|---|
| స రి గ రి | గ | మా |
| రి గ మ గ | మ | పా |
| గ మ ప మ | ప | ధా |
| మ ప ధ ప | ధ | నీ |
| ప ధ ని ధ | ని | సా̇ |
| స̇ ని ధ ని | ధ | పా |
| ని ధ ప ధ | ప | మా |
| ధ ప మ ప | మ | గా |
| ప మ గ మ | గ | రీ |
| మ గ రి గ | రి | సా॥ |

## త్రిశ్రజాతి జంపెతాళము—6 అక్షరములు

2.

| । | ⌣ | ○ |
|---|---|---|
| స రి గ | రి | గా |
| రి గ మ | గ | మా |
| గ మ ప | మ | పా |
| మ ప ధ | ప | ధా |
| ప ధ ని | ధ | నీ |
| ధ ని స̇ | ని | సా |
| స̇ ని ధ | ని | ధా |
| ని ధ ప | ధ | పా |
| ధ ప మ | ప | మా |
| ప మ గ | మ | గా |
| మ గ రి | గ | రీ |
| గ రి స | రి | సా॥ |

## మిశ్రజాతి జంపెతాళము—10 అక్షరములు

3.

| । | ⌣ | ○ |
|---|---|---|
| స రి గ స రి స రి | గ | మా |
| రి గ మ రి గ రి గ | మ | పా |
| గ మ ప గ మ గ మ | ప | ధా |
| మ ప ధ మ ప మ ప | ధ | నీ |
| ప ధ ని ప ధ ప ధ | ని | సా |
| స̇ ని ధ స̇ ని స̇ ని | ధ | పా |
| ని ధ ప ని ధ ని ధ | ప | మా |
| ధ ప మ ధ ప ధ ప | మ | గా |
| ప మ గ ప మ ప మ | గ | రీ |
| మ గ రి మ గ మ గ | [illegible] | సా॥ |

## ఖండజాతి ఝంపెతాళము — 8 అక్షరములు

| । | ◡ | ○ |
|---|---|---|
| స రి గ స రి | గ | మా |
| రి గ మ రి గ | మ | పా |
| గ మ ప గ మ | ప | ధా |
| మ ప ధ మ ప | ధ | నీ |
| ప ధ ని ప ధ | ని | సా̇ |
| స̇ ని ధ స̇ ని | ధ | పా |
| ని ధ ప ని ధ | ప | మా |
| ధ ప మ ధ ప | మ | గా |
| ప మ గ ప మ | గ | రీ |
| మ గ రి మ గ | రి | సా॥ |

## సంకీర్ణజాతి ఝంపెతాళము — 12 అక్షరములు

| । | ◡ | ● |
|---|---|---|
| సా రీ గ మ స రి గ | మ | పా |
| రీ గా మ ప రి గ మ | ప | ధా |
| గా మా ప ధ గ మ ప | ధ | నీ |
| మా పా ధ ని మ ప ధ | ని | సా̇ |
| సా̇ నీ ధ ప స̇ ని ధ | ప | మా |
| నీ ధా ప మ ని ధ ప | మ | గా |
| ధా పా మ గ ధ ప మ | గ | రీ |
| పా మా గ రి ప మ గ | రి | సా॥ |

## 5. నటభైరవి రాగము

| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
|---|---|---|---|---|---|---|---|---|
| " | చ | సా | శు | " | చ | కై | " | అవరోహణము |

చతురశ్రజాతి త్రిపుటతాళము—8 అక్షరములు

1.

| I | O | O |
|---|---|---|
| స రి గ రి | స రి | గ మ |
| రి గ మ గ | రి గ | మ ప |
| గ మ ప మ | గ మ | ప ధ |
| మ ప ధ ప | మ ప | ధ ని |
| ప ధ ని ధ | ప ధ | ని స̇ |
| స̇ ని ధ ని | స̇ ని | ధ ప |
| ని ధ ప ధ | ని ధ | ప మ |
| ధ ప మ ప | ధ ప | మ గ |
| ప మ గ మ | ప మ | గ రి |
| మ గ రి గ | మ గ | రి స ‖ |

త్రిశ్రజాతి త్రిపుటతాళము—7 అక్షరములు

2.

| I | O | O |
|---|---|---|
| స రి గ | స రి | గ మ |
| రి గ మ | రి గ | మ ప |
| గ మ ప | గ మ | ప ధ |
| మ ప ధ | మ ప | ధ ని |
| ప ధ ని | ప ధ | ని స̇ |
| స̇ ని ధ | స̇ ని | ధ ప |
| ని ధ ప | ని ధ | ప మ |
| ధ ప మ | ధ ప | మ గ |
| ప మ గ | ప మ | గ రి |
| మ గ రి | మ గ | రి స ‖ |

## మిశ్రజాతి త్రిపుటతాళము—11 అక్షరములు

౩.

| I | O | O |
|---|---|---|
| స రి గ మ ప మ గ | రి గ | మ ప |
| రి గ మ ప ధ ప మ | గ మ | ప ధ |
| గ మ ప ధ ని ధ ప | మ ప | ధ ని |
| మ ప ధ ని స̇ ని ధ | ప ధ | ని స̇ |
| స̇ ని ధ ప మ ప ధ | ని ధ | ప మ |
| ని ధ ప మ గ మ ప | ధ ప | మ గ |
| ధ ప మ గ రి గ మ | ప మ | గ రి |
| ప మ గ రి స రి గ | మ గ | రి స॥ |

## ఖండజాతి త్రిపుటతాళము—9 అక్షరములు

౪.

| I | O | O |
|---|---|---|
| స రి గ మ ప | రి గ | మ ప |
| రి గ మ ప ధ | గ మ | ప ధ |
| గ మ ప ధ ని | మ ప | ధ ని |
| మ ప ధ ని స̇ | ప ధ | ని స̇ |
| స̇ ని ధ ప మ | ని ధ | ప మ |
| ని ధ ప మ గ | ధ ప | మ గ |
| ధ ప మ గ రి | ప మ | గ రి |
| ప మ గ రి స | మ గ | రి స॥ |

### సంకీర్ణజాతి త్రిపుటతాళము — 13 అక్షరములు

| | । | ○ | ○ |
|---|---|---|---|
| 5. | స రి గ మ ప మ గ రి స | రి గ | మ ప |
| | రి గ మ ప ధ ప మ గ రి | గ మ | ప ధ |
| | గ మ ప ధ ని ధ ప మ గ | మ ప | ధ ని |
| | మ ప ధ ని స̇ ని ధ ప మ | ప ధ | ని స̇ |
| | స̇ ని ధ ప మ ప ధ ని స̇ | ని ధ | ప మ |
| | ని ధ ప మ గ మ ప ధ ని | ధ ప | మ గ |
| | ధ ప మ గ రి గ మ ప ధ | ప మ | గ రి |
| | ప మ గ రి స రి గ మ ప | మ గ | రి స |

## 6. హరికాంభోజిరాగము

| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
|---|---|---|---|---|---|---|---|---|
| ,, | చ | అం | శు | ,, | చ | కై | ,, | అవరోహణము |

### చతురశ్రజాతి అటతాళము — 12 అక్షరములు

| | । | । | ○ | ○ |
|---|---|---|---|---|
| 1. | స రి గ మ | స రి గ మ | పా | పా |
| | రి గ మ ప | రి గ మ ప | ధా | ధా |
| | గ మ ప ధ | గ మ ప ధ | నీ | నీ |
| | మ ప ధ ని | మ ప ధ ని | సా̇ | సా̇ |
| | స̇ ని ధ ప | స̇ ని ధ ప | మా | మా |
| | ని ధ ప మ | ని ధ ప మ | గా | గా |
| | ధ ప మ గ | ధ ప మ గ | రీ | రీ |
| | ప మ గ రి | ప మ గ రి | సా | సా॥ |

## త్రిశ్రజాతి అటతాళము — 10 అక్షరములు

2.

| । | । | ○ | ○ |
|---|---|---|---|
| స రి గ | స రి గ | మా | మా |
| రి గ మ | రి గ మ | పా | పా |
| గ మ ప | గ మ ప | ధా | ధా |
| మ ప ధ | మ ప ధ | నీ | నీ |
| ప ధ ని | ప ధ ని | సా̇ | సా̇ |
| స̇ ని ధ | స̇ ని ధ | పా | పా |
| ని ధ ప | ని ధ ప | మా | మా |
| ధ ప మ | ధ ప మ | గా | గా |
| ప మ గ | ప మ గ | రీ | రీ |
| మ గ రి | మ గ రి | సా | సా॥ |

## మిశ్రజాతి అటతాళము — 18 అక్షరములు

3.

| । | । | ○ | ○ |
|---|---|---|---|
| స రీ గా మ ప | సా రీ గా మ ప | ధా | ధా |
| రి గా మా ప ధ | రీ గ మా ప ధ | నీ | నీ |
| గ మా పా ధ ని | గా మ పా ధ ని | సా̇ | సా̇ |
| స నీ ధా ప మ | సా̇ ని ధా ప మ | గా | గా |
| ని ధా పా మ గ | నీ ధ పా మ గ | రీ | రీ |
| ధ పా మా గ రి | ధా ప మా గ రి | సా | సా॥ |

## ఖండజాతి అటతాళము — 14 అక్షరములు

4.

| I | I | ○ | ⊙ |
|---|---|---|---|
| స రీ గా | సా రి గా | మా | మా |
| రి గా మా | రీ గ మా | పా | పా |
| గ మా పా | గా మ పా | ధా | ధా |
| మ పా ధా | మా ప ధా | నీ | నీ |
| ప ధా నీ | పా ధ నీ | సా | సా |
| స నీ ధా | సా ని ధా | పా | పా |
| ని ధా పా | నీ ధ పా | మా | మా |
| ధ పా మా | ధా ప మా | గా | గా |
| ప మా గా | పా మ గా | రీ | రీ |
| మ గా రీ | మా గ రీ | సా | సా॥ |

## సంకీర్ణజాతి అటతాళము — 22 అక్షరములు

5.

| I | I | ○ | ⊙ |
|---|---|---|---|
| సరీ గామాపధ | సారి గామాపధ | నీ | నీ |
| రిగామాపాధని | రీగమాపాథని | సా | సా |
| సనీధాపాగమ | సానిధాపామగ | రీ | రీ |
| నిధాపామాగరి | నీధపామాగరి | సా | సా॥ |

## 7. చక్రవాకము

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
| ,, | శు | అం | శు | ,, | చ | కై | ,, | అవరోహణము |

చ. ఏకతాళము — 4 అ. మి. ఏకతాళము — 7 అ.

1.

|
సరిగమ
రిగమప
గమపధ
మపధని
పధనిస̇
స̇నిధప
నిధపమ
ధపమగ
పమగరి
మగరిస॥

త్రి. ఏకతాళము—3 అ.

2.

|
సరిగ
రిగమ
గమప
మపధ
పధని
ధనిస̇
స̇నిధ
నిధప
ధపమ
పమగ
మగరి
గరిస

3.

|
సరిగమపధనిస̇
రిగ మపధనిస̇
స̇నిధపమగరి
నిధపమగరిస

ఖం. ఏకతాళము—5 అ.

4.

|
సరిగమప
రిగమపధ
గమపధని
మపధనిస̇
స̇నిధపమ
నిధపమగ
ధపమగరి
పమగరిస

సం. ఏకతాళము—9 అ.

5.

|
సరిగమప రిగమప
రిగమపధ గమపధ
గమపధని మపధని
మపధనిస̇ పధనిస̇
స̇నిధపమ నిధపమ
నిధపమగ ధపమగ
ధపమగరిపమగరి
పమగరిసమగరిస॥

ఇట్లు ఒక్కొక్క రాగమునకు ఐదేసి అలంకారముల చొప్పున ఏడు రాగములలో ముప్పదియైదు అలంకారములు సంపూర్ణము.

# స్వరస్థానములయొక్క ప్రమాణములు

★

**సంగీతవిద్యార్థులారా !**

ఈ గ్రంథముయొక్క రాగస్వరావళి మొదలగునవి సాధకము చేయుటకు, ఆ యా రాగములయొక్క స్వరస్థానములను బాగుగ గుర్తెఱిగిన ఉపాధ్యాయులవల్ల నేర్చుకొనవలయునని జెప్పియుంటిని. అట్టి ఉపాధ్యాయులు తటస్థించని యెడల మీకోర్కె నిష్ఫలమేకదా ! గాన, అట్టి కొరత నివారింపబూని, మీకై మీరే ఆ యా రాగములయొక్క స్వరస్థానముల గుర్తెఱిగి సాధకము జేసుకొనులాగున, ఈ క్రిందివాటి ప్రమాణములను ఏర్పఱచియున్నాను.

**అది యెట్లనగా,**

ఈ గ్రంథముయొక్క 22 వ పేజీలో చెప్పబడిన శ్రుతి కొలత ప్రకారము శ్రుతి చేసికొని, పిమ్మట ఒక కాగితపు పేలికను కత్తిరించి ఆ కాగితముచే ఫిడిలు మెట్టువద్దనుండి పీటవరకు కొలిచి ఆ కొలిచిన కాగితమును మూడుభాగములుగ మడచి అందులో మూడవభాగమగు కాగితమును తిరిగి ఎనిమిది భాగములుగ మడచి మడతలు తెలియునట్లు పెన్సిలుతోగాని, ఇంకుతోగాని గుఱుతులు జేసికొని సదరు 8 భాగములుగ మడచిన కాగితములో, ఫిడిలు మెట్టువద్దనుండియే ఒకటిన్నర భాగము శుద్ధరిషభమునకును, సదరు మెట్టువద్దనుండియే మూడవ భాగము చతుశ్రుతిరిషభము శుద్ధగాంధారమను ఈ రెంటికిని, నాల్గవ భాగము షట్ఛ్రుతిరిషభము సాధారణగాంధార మను ఈ రెంటికిని, ఐదవభాగము అంతరగాంధారమునకును, ఆరవభాగము శుద్ధమధ్యమమునకును, ఏడవభాగము ప్రతిమధ్యమమునకును, ఎనిమిదవ భాగము పంచమమునకును, ఇవ్విధంబున ఫిడిలు పలకమీద గుఱుతులు వేసికొన

వలయును. ఇవి షడ్జమతంత్రిమీద పలికేస్థానములు. ఇదేరీతిగా శుద్ధ రిషభస్థానమే పంచమ తంత్రిమీద శుద్ధధైవతమును, చతుశ్రుతి రిషభ స్థానమే పంచమ తంత్రిమీద చతుశ్రుతి ధైవతము శుద్ధనిషాద మను రెండును, షట్ఛ్రుతిరిషభము, సాధారణగాంధారముగల స్థానమే పంచమ తంత్రిమీద షట్ఛ్రుతిధైవతము కైశికనిషాద మను రెండును, అంతర గాంధారస్థానమే పంచమతంత్రిమీద కాకలినిషాద మను శుద్ధ మధ్యమ స్థానమే పంచమ తంత్రిమీద హెచ్చు షడ్జమమును, ప్రతి మధ్యస్థానమే పంచమతంత్రిమీద శుద్ధరిషభమును, షడ్జమతంత్రిమీద పంచమస్థానమే పంచమతంత్రిమీద హెచ్చు చతుశ్రుతిరిషభమును, ఇవియే అన్ని రాగములను దెలియందగిన స్వరస్థానములు. ఇట్లు ఆ యా కొలతల ప్రకారము గురుతులు వేసికొని ఆయా రాగములలో వ్రాయబడియున్న స్వరావళివరుసలు, జంటలు, అలంకారములు మొదలగునవి సాధకము చేయవలయును. సదరు పన్రెండు స్వరస్థానములను గుర్తెరిగిన పిమ్మట ఏయే రాగములలోనుండెడి గీతములుగాని, వర్ణములుగాని, కృతులు గాని అతిసులభముగా గ్రహించుటకు హేతువగుచున్నది.



ఓమ్

శ్రీరస్తు

క్రొత్త

# సంగీతవిద్యాదర్పణము

## పిళ్ళారి గీతములు

### మలహరిరాగము—రూపకతాళము 6 అక్షరములు. ౦।

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | మ | ప | ధ | స | సధపమ | గ | రిస |
| ,, | శు | శు | ,, | శు | ,, | ,, | అం | ,, |

1. మప-ధస̇స̇రి̇ । రి̇స̇-ధపమప । రిమ-పధమప । ధప-మగ రిస
శ్రీఇ-గణనథ । సింధు-ఉరవర్ణ । కరు-ణాసగర । కరి - వదఅన
సా-రి మగరి । సరి గ రి సా । రిమ-పధమప । ధప-మగరిస సా॥
లం-బొఒదర । లకు మికరా । అం-బఅసుత । అమ-రవినుత ॥లం॥
మప-ధస̇స̇రి̇ । రి̇స̇-ధపమప । రిమ-పధమప । ధప-మ గ రి స ॥సా॥
సిద్ధ-చఅరణ । గణ-సెఎవిత । సిద్ధి-వినయక । తెఎ-నమొనమొ ॥లం॥
మప-ధస̇స̇రి̇ । రి̇స̇ధపమప । రిమ-పధమప । ధ ప - మ గ రి స ॥సా॥
సక-లవిద్యఅ । ఆది-పుఉజిత । సఅ-ర్వొఒత్తమ । తెఎ-నమొనమొ ॥లం॥

### మలహరిరాగము—రూపకము 6. అ. ౦।

2. ధ ప - మగ రి స । రి మ-పధమప । ధరి̇-రి̇స̇ధప । ధ ప-మ గ రి స ।
కుం-దగౌఉర । గౌఉ-రిఇవర । మం-దిరఅయ । మఅ-నమకుట ।
పా-రి̇రి̇ । ధ ప-మగరిస - సరి-మాగరి । సరి-గరిసా॥
మం-దారా । కుసు-మఅకర - మక-రందం । వఅ-సితువా॥

ధప-మగరిస । రిమ _ పధమప । ధరి-రిసధప । ధప-మగరిస॥
హేఎ-మకూఉట । సిం - హాఅసన । విరూ-పఅఅక్ష । కరు-ణాఅకర ।
శా - రీ రీ । ధప-మగరిస । సరి-మాగరి - సరి - గరిసా॥
మం - దారా । కుసు - మఅకర । మక-రందం । వఅ - సితువా॥
ధ ప - మ గ రి స । రిమ - పధమప । ధరి - రిసధ ప - ధప - మగరిస ।
శం - కరుఉమ । మం - దఅకిని । మం - దిరఅయు । మఅ - నమకుట ।
శా - రీ రీ । ధ ప - మగరిస । సరి - మాగరి । సరి - గ రి సా॥
మం - దారా । కుసు - మఅకర । మక - రందం । వఅ - సితువా।

## మలహరిరాగము—త్రిపుటతాళము 7 అ. 100

3. ధస స-ధపమప । ద ధ ప-మమపా - దధస-ధపమప । దధప-మ గ రి స।
కెరఉ - నిఇరను - కెరెగా-జ అల్లి । వరవ - పడెవవ । కంంతి కఅణిరో ।
సరి రి - సరి సరి । ధధప-మగ రి స । ధపధ-సాధప । ధధప - మగరిస॥
హరియ-కరుణవో । శాఅద-భఅగ్యవ । హరిస-మార్పణె । మఅడి -బతుకెరో॥
ధసస - ధపమప । ధధప - మమపా । దధస - ధపమప । ధ ధప-మగ రిస ।
త్రిఇపు-రం దర । విఠల రాఅయ । చరణ _ కమలవ । నోఒడి-బతుకెరో ।
సరి రి - సరిసరి - ధధప-మగ రి స । ధ పధ-సాధ ప । ధధప-మగరిస॥
హరియ - కరుణదో - శఅద - భఅగ్యవ । హరిసమార్పణె । మఅడి బతుకెరో॥

## మలహరిరాగము—త్రిపుటతాళము 7. అ. 100

4. రిసధ - సాసా । మగ రి-మమపా । సధా । ధ ప మ ప । ధధప - మగరిస ।
పదుమ నాభా । పరమ-పురుషా । పరం జ్యోఒఒతి । స్వరుఉ-పఅఅఅ ।
విదుర-వంద్యా । విమల - చరితా । విహం - గ అ అది । శోఒషా-ణఅఅఅ ।
పమప ధసధస । రిసధ - ససధప । ధ ధప-పాప్పమ । రి మమ - పాపా ।
ఉదధి-నివఅస । ఉరగ - శయఅన । ఉ ఉన్న-తోన్న త । మహిఇ-మాఅ।
గ ధ ప-పాప్పమ । రీ మ-మగరి స । సాస్స-దధధప । పాప్ప మగరిస ॥రి॥
మదుసు లోత్తమ । యాజ్ఞ-రఅక్షక । యాజ్ఞ శిఇక్షక । రామ-నఅఅమ ॥ప॥
ధసా-ధపమప । దధప-మ గ రి స । రిసా-ధపమప । దధప - మగరిస ।
విభీ-షణపఅ । లకొఅ-నమొనమొ । ఇభా-వ రదఅ । యశఅ-నమొనమొ ।
పమ ప-ధసధస - రిసధ-ధస ధ ప । దధప-పాప్పమ । రిమమ - పాపా ।
శశిఅ-ప్రదసుమ । నొఒర-ధాఅఅసు । కేంద్ర-మనోఒ । రంంజ-నాఅ ।
దధప-పాప్పమ । రీమ-మగరిస । సాస్స దధధప । పాప్ప - మగరిస ॥రి॥
అభిఇ-న్నావపు । రంద-రఅఅవి । ఠాల్ల-భఅల్లరె । రామ_నఅఅమ ॥ప॥

## దేశాక్షిరాగము—త్రిపుటతాళము 7 అక్షరములు 100

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | ప | ధ | స | స | ని | ధప | మ | గ రి స |
| ,, | చ | అం | ,, | శు | ,, | ,, | కై | ,, | శు | ,, |

5. మగరి - మగరిస । స ని ధ - సా రి రి । మగరి - సనిధ ప । దధప - మగరిగ।
భయస-మయదేవ । ఉఉన్ని- దేవశ్రీ । వెంక - టఅ చల । దెఎవ -నలఅరె ।
గ ప ధ - ప ధ ప ధ । స ని ధ సా సా॥
శ ర ళ - మ ని ద ని । శు భా వ అ - రే రే॥
మగరి - మగరిస । స ని ధ - సారిరి । మగరి - సనిధప । దధప - మగరిగ ।
శ్రీఇపు-రందర । వి ఠ ల - రాయశ్రీ - వెం క - టా అచల । దెఎవ నలఅరె ।
గ ప ధ - ప ధ ప ధ । స ని ధ - సా సా॥
శ ర ళ - మ ని ద ని । శు భా అ - రే రే॥

## శుద్ధసావేరి—త్రిపుటతాళము 7 అక్షరములు 100

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| స | రి | మ | ప | ధ | స | స ధ ప మ రి స |
| ,, | చ | శు | ,, | చ | ,, | అవరోహణము |

6. రిమరి - రిసధస । సాస్స - ధ పమప । దధస-ధా ధ ప - పమరి-ధధధప।
అఆన - లెఎకర । వూన్ని - బొఒల్లతి । సకల శాస్త్రపు - రఆణ-దీఇనం।
పాప్ప - దధధప । పాప్ప - మపధప । పమరి - స రి స రి - పమప-సరిసరి ।
తాళ - దిఇనం । తాళ - పరిఘుతు । శేఎరె - ఎ ఎ ఎ ఎ - ఎఎఎ - ఎఎఎఎ ।
పపధ - పపమరి । రి స రి - మామా । ధపధ - సాసా - రిరిస - ధపమప ।
ఎఎఎ - ఎఎఎఎ । సేఎతు - వాహా । పరిఘు తం న్నం - జటాఅ-జూఉఉట
దధస - ధాధప । పమరి - దధధప । పాప్ప - దధధప - పాప్ప-మపధప।
సకల - శాస్త్రపు।రాఅణ - దీఇనం । తాళ - దీ ఇనం - తాళ - పరిఘుతు।
పమరి - సరిసరి । పమప - స రి స రి । పపధ - పపమరి - రిసరి - మామా।
శేఎగె - ఎఎఎఎ । ఎఎఎ - ఎ ఎ ఎ ఎ । ఎఎఎ-ఎ ఎ ఎ ఎ-సేఎతు - వాహా
ధపధ - సాసా॥
పరిఘు - తంన్నం॥

# ఘనరాగగీతములు

## నాటరాగము—ఆదితాళము 8 అ. 100

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ప మ రి స |
| ,, | చ | అం | శు | ,, | చ | కా | ,, | అవరోహణము |

1. స̇స̇నిప - పమగమ । పస̇స̇ని - పస̇సా । సమమమ - రిగమప ।
వారివార - విమఉత । అమరపు - జితురే । వఅమన - రుఉఉప ।
మమరిస - ససనిప - ధని̣ సరి - ససరీ - స̇స̇నిప - మమరిప ॥
ఏఏఏక - దంంంత - చతురుఉ - ర్భుజయ - లంబోఒ - ధరుఉరె ॥
మమమరి - రిరిసస - నీపమ - పాంపా - పస̇స̇ని - పనిపమ -
సకలసి - ఇద్ధిఫల - దాయకు - శేరే - పఆశంం - కుశధర -
గమపని - పస̇సా - సమమమ - రిగమప - మమరిస - ససని̣ధ̣ -
ధీశాఅను - ధరుశే - వాఅమన - రుఉఉప - ఏఏఏక - దంంంత -
ధని̣సరి - ససరీ - స̇స̇నిప - మమరిస ॥
చతురుఉ - ర్భుజయ . లంంబోఒ - ధరుఉరె ॥

## గౌళరాగము—రూపకతాళము 6 అ. 01

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | రి | మ | ప | ని | స̇ | స̇ ని ప మ గ మ రి స |
| ,, | శు | అం | శు | ,, | ,, | ,, | కా | ,, | అవరోహణము |

2. రీ - రిసని̣స - రిమ - రీరిస - మరి - పమగమ - రిగమ - రిరిస -
శ్రీ - రఆఆమ- చం-ంంద్ర - సఅ - కెఎఎత - పురవ - అఅస -
సరి - రిసని̣ధ̣ - ని̣స-రీరిస - పమప-రిరిస - రిరి - మమగమ -
ముని-జనమఅ-నస-వాంంస-నిఖిలలోఒక-పఅ-అలనధు -
రిరి - రిసని̣స - రిరి - రిసరిమ - సని̣-సరిమరి-పమ-రిరిసా
రిఇ - ఇఇఇణ - కఉ-సఅల్యఅ-భఅ-అఅఅగ్య - రుఉ - ఉఉపా॥

శీ మమపా । పప - మగమా । రిరిమ - గామ । రిమరిరిసా ।
దాశరథే । పుఉ । రయమే । వఅం । ఛాం । తవ వందే ।
రిమ-రిపపమ । రిసమరి - పమ । రిమ - పనిమప । సరి-మపనిప
పఅ-దకమల । మని శంooo । కృప-అఅళోఒ । గఅ-నఘణితి-
పా - రిమరిమ । పని సనిపమ । రిపమ । రిగమ । రిస-మరిరిస ।
మా-కలఇయ । ముద-మతులం । దెఎహి-మెఎఎ । భోఒ-ఒఒఒఒ ।
సరి-రిసనిధ । ధుధ--రిరిరిస । రిరిపపమమ । రిమరిరిసా ॥
స్వఅ-అఅఅమిజ్ఞ । పఅ-లయమం । గురుముఉఉ ర్తి । నఅ-అమకం । ॥

## అరభిరాగము—త్రిపుటతాళము 7 అక్షరములు 100

| స | రి | మ | ప | ధ | స̇ | స̇ | ని | ధ ప మ | గ | రిస |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ,, | చ | ఘ | ,, | చ | ,, | ,, | కా | ,, | అం | ,, |

౧. పాప-మమపా । మగరి-సరిమగ । రిరిస-ధధరిస । రీ, - రీసరి ।
శేరి-శ్రీఇరా । అఅమ-చంoooo । ooo-oooo । ద్రా, - అరఘు ॥
మగరి-రిసపా । పమమ-పాపా । పమప-మగరిరి । మగరి సరిసస ।
వంంశ-తిలకా । రాఅఘువేంద్రా । అఅఅ-అఅఅఅ । అఅఅఅ- అఅఅఅ ।
ధధరి-సరిసస । ధపా-దధధప । పమప-ధససా । రిసరి - మగరిరి ।
అఅఅ-అఅఅఅ । అఅ - శ్రితజన । పాఒప-కఅరే । సిఇఇ-తఅఅమ ।
మగరి-మమపమ । పాప - పాపా । పమప - ధససరి । మగరి - సరిసస ।
శోఒఒ--రంజన । శేరి - ధీరా । రఅవ - ణఅసుర । అంత - కఅరిఎ ।
దథరి-సరిసస॥ ధసస - దధధప । పమప - ధససా । సాప-దధథప ॥
అఅఅ - ఇయ్య ఇయ్య । అఅఅ-ఇయ్యఇయ్య । అఅఅ ఇయ్యరే । దీన జనము ।
పమప - మగరిస ॥పాప॥
దాఅర - మఅమవ ॥శేరి॥

## శ్రీరాగము — ధ్రువతాళము 14 అ. ౧౦॥

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప | రి | మ | ప | ని | ప | స ని ప | ధ | ని ప మ రి | గ | రి స |
| ,, | చ | ఖ | ,, | కై | ,, | ,, | చ | ,, | సా | ,, |

4. మమపాపానిప -నినిసాసా । గరిపసనిప - మసనిని - సాసా ।

మీఇనాక్షీజయ - కఅమాక్షీ । కంంకటీఇక - వాఅమఅ - క్షీ ఈ ।

రీ గ రి సా - రీ సా - ససనిప । పసనిపసని । పమపని - పపమా ।

అప్రతిభా - ప్రభా వొఒన్నత - మధురమధుర - సాఅలంం - కాఅర ।

రీ మా పా - నిసరీ - రిగ రిస । రీప్పమాప - రిప పమ - రిగరిస ।

ఓంకారా - కలితా - లఅఅప । యూద్ధమిత్ర - మధుకై ఇ - ఇఇటభ ।

గరిస - సనిప - నిపపమ-రి గరి స । సని ధనినిస - రిమమప - నిపపమ ।

ఖండ - చండ - దండను - జాఅఅణు । మదయఅఅఅ - అఅవళు - యఅవన ।

రీపమమరి - రిగ రిస - సాసా । రీ రి గ రి స - నిసరిగ - రి రి స ని ।

కా ర్తికఎయ జననీఇ - రే రే । కౌత్యఆయని - కఅళిరు - ధ్రఅఅణి।

పాస్తిపా పాన్నిని సాసా । నిసరి గరిస సరిససనిప - మ ప ।

వీ జా నీ - గ్వాఅఅ - అణీ । క అరణకర - నఖశిఖరం - జయ ।

ప నిపామా - ప పమరి - రి గ రి స । రిపమ - రిపమ - రిమమప - పపసని ।

మధురావం - ప్రెఎఎణ - జిఇఉరె । అఇయ్యా - తిఇయ్యా - అ ఇ్యం వఇఇయ ।

పసనిపసని - సనిసరి - రిగరిస । నిసరి మపని - పపమరి - రిగ రిస ।

అఇ్య తిఇ్య - అఇ్యం । వఅఇ్య । అఅఅఅఅ - అఅఅఅ - అఅఅఅ ।

పాస సనిప - నిపపమ - రిగ రి స ॥మమ॥

చొక్క నఅథ - సఅఅమి జిఇఉరె॥ మీఇ॥

## భైరవిరాగము—ధ్రువతాళము 14 అ. ।0॥

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
| ,, | చ | సా | శు | ,, | చ | కై | ,, | అవరోహణము |

5. గ రిగమపా-మగ రిగ - మప మా । పధనినిధప - మని ధప-మగరి స ।
శ్రిఇర అమా-చంద్రఅ- శ్రి త పా । అరిజఅఅత - సమఅఅ -అఅఅ స్త ।
సరిస - పమప-గ రిగమ- గ గరిస । రి రిగగ - మమగగ - రి గమపమమ ।
కఅఅ - ళ్యాఅణ గుణఅభి- రఅఅమ । సిఇతఅ - ముఖంఅం-భోఅఒఒఒరుహా।
పధధ - నినిస̇ -పధనిస̇ - రి̇గ̇రి̇స̇ । నిరి̇స̇-గ̇రి̇స̇ - నిని ధమ-పధనిస̇ ।
చంచ - రీ ఇఇ-ఇఇఇఇ - ఇఇఇకు । ని రంం తరంం - మంంగళ -మఅఅత।
పధప - స̇నిస̇ - ప ధ మ ప - మ గ రి స ‖ గరి ‖
నోఒఒ-తుఉఉ-ఉఉఉఉ-ఉఉఉఉ ‖ శ్రిఇ ‖

## ధీరశంకరాభరణము — మఠ్యతాళము 10 అ. ।0।

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
| ,, | చ | అం | శు | ,, | చ | కా | ,, | అవరోహణము |

6. స̇నిసా - ధనిస̇నిధప । మ గమప ధప - మగ రిస । ససపా - మగమరిగా ।
శ్రిఇగో-విందాఅఅఅ। హరెఎఎమధు - సుఉదన । వనమా - అఅఅఅలా ।
పససా ని స̇-ధ నీ స̇। రీ స̇ని - ధ నిస̇ని ధప । సాసాసా । స̇నిధప ।
గరుడాధ్వజ-ముకుంద। శ్రీధర - శ్రిఇరఘుపతే । సం ంం । కరమణ ।
మగమపాప్ప-మగరిస । రి̇రి̇ ని - స̇స̇ధ-నినిప-ధ । ధమ-పపగ-మమరిగా ।
మందరాంగ -జయజయ। శ్రిఇఇ -రాఅమ-సీఇఇ-తా । అభి -రఅఅ-మఅఅఅ ।
సరి గమపా -ధనిసా । రి̇ రి̇ స̇నిధప - మగరిస ‖ స̇ ని ‖
మఅఅఅఅం -పఅహీ । ప అట్టఅఅభి - రాఅ ఆమ ‖ శ్రిఇ ‖

## కాంభోజిరాగము—ఆదితాళము అ. 8 100

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | స̇ | స̇ | ని | ధ ప మ గ రి స |
| ,, | చ | అం | శు | ,, | చ | ,, | ,, | కై | అవరోహణము |

7. సానిప - ధధసా । ధ స̇ రి̇ గ̇ - మ̇గ̇గ̇రి̇ । స̇రి̇స̇స̇ - నినిధప ।
మందర - ధఆశే । మొఒక్షము - రఆఆరె । దఇత్యకు-లంతక ।
దధపమ - గమపా । గపధస̇ - నినిధప - దధపప - మ గ రి స ।
పఆవన - మూఉర్తే - పదశుభ-రెఎఎఖ । మకుటమ-యుఉఊర ।
గపపధ - ధస̇స̇రి̇ । రి̇స̇మ̇గ̇ -రి̇గ̇రి̇స̇ । స̇రి̇స̇స̇ - నినిధప ।
అఅఅఅ - అఅఅఅ - అఅఅఅ - అఅఅఅ । దఇత్యకు - లంతక ।
దధపమ - గమపా । గః ధస̇ । నినిధప । దధపవ - మగరిస ॥సా॥
పఅవన - మూఉర్తే । పదశుభ - రెఎఎఖ । మకుటమ - యుఉఊర ॥మం॥

## మేచకల్యాణి—త్రిపుటతాళము అ. 7 100

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని | స̇ | స̇ ని ధ ప మ గ రి స |
| ,, | చ | అం | ప్ర | ,, | చ | కా | ,, | అవరోహణము |

8. స̇స̇స̇ - నిధనిస̇ । నిధప - ధపమప । గమప - పదధని । ధపమ - పగరిస ।
కమల - జాఅదళ । విమల - సునయన । కరివ - రదకరు । ణం-బు - ధేఎఎ।
ధ̣ధ̣ధ̣ - గగగా । మపా - మగరిస । రీ, - సా,, । గమప - మపధప ।
కరుణ - శరధే । కమ లఅఅఅ । కాం - తా,, । కేఎసి - నరకాఅ ।
నిధప - ధపమప । గమప - పదధని । ధపమ - పగరిస । ధ̣ధ̣ధ̣ గగగా ।
సురవి - ధేఎదన - వరద - వైఎలఅ । సురపు-రోఒత్తమ। కరుణ-శరధే ।
మపా - మగరిస । రీ, సా ,, ॥స̇స̇స̇॥
కమ - లఅఅఅ । కాం - తా,, ॥కమల॥

## శుద్ధతోడిరాగము—ధ్రువతాళము 14 అ. 10॥

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ధ | ని | ప | సనిధమగరిస |
| ,, | శు | సా | శు | శు | కై | ,, | అవరోహణము |

౨. సానిధధా - ధనిసరి - గాగా । గమధమగరి - గారిని సాసా ।
ఆ రె ఎ రే - దశరథ - రాజా । కల శంబుధి - చంద్రము - శే శే ।
నీ స గ రి గ మగరిస - సానిధ । ధారిరీ - గగ రిగ - రినిసా ।
తాటక అఆ - గఅర్వవి - భే ద న । గాధేయా - క్రతుపఅ - లనుశే ।
గామాధా - ధ మగరి - గాగా । మగరిగరి స - నిగరి స - సానిధ ।
పాసాణా - ప్రఅణద - పాదా । కమలపరఅ - అగకణు - శేరెఎ ।
ధని సరిగా - రిగమా - మగగా । గ రి రీ రీ - గరి సని - సాసా ।
భవకొఒదం-డవిఖం - డన పం । డితుశేశే - క్షితిజఅ - నాధా ।
గ రి గ మ - మనిధమ - గమ గాగా । మగ రిగరిస - నిగ రిస - సానిధ ॥
భృగుర అ - మఅవలె - యపరోపా । కరణచణఅ - కృపణజ-నా వ న॥
ధారిరీ - గమగధ - ధాధా । ధాధమగరి - గారిని - సరిగమ ।
ఆరేరే - దశ రథ - రాజా । భామణపరి - పాలను - రెఎరెఎ
ధనిసరిగమ - సారిని - సరిగమ । గమ ధామా - గగరిగ - రినిసా ।
వఅలిభెఎఎ - ఏదన - రవితన । యఅమోదా - పఅలను - రెఎరే ।
గ రిససాని - ధాధగ - గారిస । నీ సరిగా - మ గ రి స - సానిధ ।
సంధురాజ - బంధన - బంధురె । రావణనీ - ద్రఅవణు - రే రె ఎ ।
ధధరిరి - గగమమ - దధనీసా । నిసని దధా ధమగమ - గగ రిస ।
విభిఇఇ - ఇఇమణ - సామ్రాజ్య । భిషెఎఎకూ - మహిపట - లనురెఎ ।
గరిసని ధధ - గరి గస - రినిధధ । మగ రిగ రిస - నిగరిస - సానిధ॥సా
సుమహితనయ-సుమహిత-నయశ్రీఇ । రఘునఅయక - జయవర - దాయక ॥ఆ

## సావేరిరాగము—రూపకతాళము 6 అక్షరములు ౦:

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | మ | ప | ధ | ని | స | రి | ధపమ | గ | రి స |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

10. ధగ - రిమమా । మగ - గారిస । గా - రిరిగ । రిరి - సధపా ।
[illegible] - కమలా । కుచ - కుంకుమ । శాం - కితలాం । చను - [illegible] ।
దధ - పమపా । పమ - గరిసరి । పమ - గరిగమ । గరి - సాసా ॥
[illegible] - రాయరే । ఖగ - వరవాహన । [illegible] - [illegible] । [illegible] - [illegible] ॥
రిరి - సానిధ । సరి - మాగరి । మా - పధపమ । పధ - సానిస ॥
[illegible] - [illegible] । భుజ - విక్రమ । శా - [illegible] । [illegible] - [illegible] ॥
[illegible] - మమపప । ధప - ధపమా । పధ - సానిధ । నిధ - పధమా ॥
[illegible] - పరదళ । [illegible] - [illegible] । [illegible] - దేవిమి । [illegible] [illegible] ॥
ధప - మగరిస । రిమ - గరిసా [illegible]
[illegible] - [illegible] । [illegible] - అసురే [illegible]

## ఆనందభైరవి—చ. ఏకతాళము 4 అక్షరములు ।

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స | గ | [illegible] | గ | మ | ప | ధ | ప | ని | స | [illegible] |
| [illegible] | [illegible] | [illegible] | సా | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

11. ని ధనిస । సానిస । గరిసని । నిధపమ । పపపధ । నిధపమ ।
కమలను । లోచని । విమలత । [illegible] । [illegible] । గళమున ।
[illegible] । గరిసా । సారి । నిగగమ । గమపమ । గరిసా ।
[illegible] । [illegible] । బింబా । [illegible] । [illegible] । దంత ।
[illegible] । మాగరి । గారిస · సాసా । పపమగ । మమగరి ।
[illegible] । కుంకుమ । అంకిత । [illegible] । [illegible] । కస్తూరి ।
గగరిస సాసా । పగరిగ - మగమా । మనిధని - స ధనిస ।
[illegible] [illegible] . [illegible] - [illegible] । [illegible] - [illegible] ।

గరిసరి స ధపమ । పపపధ - సధపమ  గపపమ-గ రిసా

[illegible] । మురళి [illegible] [illegible] !

రా ని పగ సరి ; గమపమ-గరిసా ॥సనిధ॥

వింటా-ఉ అవ ర । విధుమం-డల శే ఖమి

## మోహనరాగము—రూపకతాళము 7 అక్షరములు ౧।

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| స | రి | గ | ప | ధ | ṡ | స ధ ప గ రి స |
| .. | ఆ | రో | .. | హ | ణము | అవరోహణము |

17 గగ-పాపా । ధప సాసా । రీస-దధ పా । ధప-గ గరీ

వర-వీణా । మృదు-పాణీ । వన-రుహలో । చన-రాణీ ।

గరి-ధపధా । ధప గ గరీ । గగ ధపగా । పగ గరిసా ।

సురు-చిరాం బర సవేణీ । సుర-నుత  కల్యాణీ ।

గగ-గగదగ । దగ-పాపా । గగ-ధ పధా । ధప - సాసా

నిరు-పమశుభ । గుణ-లోలా । నిర-తజయా । ప్రద-శీలా ।

ధస-రిరిపప । ధప దధ ధప । గ ప-ధపపప । ధప-గ గ రి స

వర దప్రియ । రంగ-నాయకి । వాం-ఛితఫల । దా-యకి ।

సగ గాగా । గరి - సగరీ । సరి - ప గ రి స ॥గరి॥

సర-సీజా । స న-జ న నీ । జయ-జయజయ ॥వర॥

## నవరోజ రాగము—రూపకతాళము 6 అ. ౧।

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ప̣ | ధ̣ | ని̣ | స | రి | గ | మ | ప | మ గ రి స ని̣ ధ̣ ప̣ |
| - | ఆ | రో | - | హ | ణ | ము | - | అవరోహణము |

18. ధని-సరిగా । మగ-మాగరి । గమ - పాపస । గరి-సనిధా ।

గిరి-ధరమా । ధవ మాధవ । రాధి— కేశవ । పర-వీణలో ।

పని-ధధపా । ధని-సరిగా । మగ-మాగరి । గరి-సాసా ॥

భవ-కరుణా । సతి-ని విధే । భువ-నావన । కం-సారి

మగ-మపమగ । ధప - మపమగ - రిగ-మపమగ । రిగ-మగరిస ।

మురు-చిర ముని । సుర-మునిగణ · వినుత-శేరుచరణ । కంస-సహరణ ·

గరి-సని̣ధా̣ | సని̣-ధ̣ధ̣పా | ధ̣ని̣-సరిగా | రిగ_మాగరి |
సర-సిజలో | చన-క రు ణా | స లి-లనిధే | భువ - నా వ న ‖
గరి-సాసా‖ధ̣ని̣‖
కం-సారే ‖గరి‖

## బేగడరాగము—త్రిపుటతాళము 7 అక్షరములు ౧౦౦

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| సగ | రి | గ | మ | ప | ధ | ని | ధస | స̇ ని ధ ప మ గ రి స |
| ,, | చ | అం | శు | ,, | చ | కా | ,, | అవరోహణము |

14. మగమ -పాధప | నిధప_మగమప | ప ధప-స̇నిరి̇స̇ |
సఅర-స్వాతిఇ | నఅ న-న్నఅలిరె | యఅలి_కుణిసలి
మగరి-స̇రి̇నిస̇ | ప ధ ప-నీ ధ ప | మపధ-మా గరి |
యఆశ్-నుగ్రహా | దిఇంది - నాన్నము | ఖదలి-మాధుఉ |
గా, - గామప | గరిస-గరిగమ ‖ పద ప - స̇నిరి̇స̇ |
ర్యా,-శ్రీలలి | తవచ-వంగళు | జనియి-సుఉగెఎ |
మగరి-స̇రి̇నిస̇ ‖ పధప-స̇నిధప | మపధ | మా గ రి |
చుువళి_శుఉభఅ | వరద_వఅల్మిఇ | కిముని - పేర్దను |
గా, - గామప | గరిస_సాసా ‖మగమ‖
శ్రీ, - రాముని | శుభచ-రిత్రం ‖సఅర‖

## నీలాంబరిరాగము—త్రిపుటతాళము 7 అక్షరములు ౧౦౦

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ప | ని | స | స̇ ని ప మ గ రి గ స |
| ,, | చ | అం | శు | ,, | చ | ,, | కై | ,, | అవరోహణము |

15. సారి-రిరిస్ని̣ | సగగ - మాగమ | రి గ రి_మామా | మగగ - సాసా |
జాన-కీఇఈ | రమణ_తే ఎ ఎ | న మొఒ - ఓ ఓ | న మొఒ - ఓ ఓ |
ససస-పాపా | ధ పమ-పమగా | మపా-మపమగ | గరిమ - గా సా |
దనుజ-శిక్షా | పటొఒ-మునిమా | నసా-అ అఅబ్జ | రఅజ-తాంత్రఘె |

పాస-సాసా । స ని ప-పమ మగ । గామ-పధపమ । పమగ రిమమా ।
గాన-మాఅ । ధువుర్య-లాఒలుప । రామ-చంద్ర । దఅఅ-శ రథే ।
గరిమ-గాగస । ససరి - రిసస్ని । సగగ - మామా । గమప - పాపా ।
రఅఅ-అఘువ । నితర - మెఎఏ । తవక్ప - పా ఆం । సురు-చి-రం ం ।
మగమ - ప ని ధ ని । పధప పమమగ । పమగ - రిమగస । సని ప-పమమగ ।
జగఅ-న్న అ అ ధ । తఅవ-కి ఇ ఇన । భజన-మనిశం । దెఎహి-ఖోఒఒఒ ।
గ రి మ-గాసా । నిసరి - గమగమ । గమప - మపసా । సనిప - పమమగ ।
స్వఅఅ-ఆమిన్ । అఅఅ-అఅఅఅ । అఅఅ-అఅ అ । ఇయం-వఇ ఇయం ।
పమగ - రిమగస । సనిప - పమమగ । గరిమ - గాసా ।'సారి॥
ఇఇయ - తిఇ ఇయ । జయఅ - శ్రీఇఇఇ । గురము-ఊర్తే ।జానా॥

## ధన్యాసిరాగము—ధ్రువతాళము - అ 14. । 0 ॥

(లక్షణగీతము)

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స | గ | మ | ప | ని | స | సని | ధ | పమగ | రి | స |
| ,, | సా | శు | ,, | కై | ,, | ,, | శు | ,, | శు | ,, |

16. పప నినిసా-నిసగా-మగ రిస. । నిధపనిసా-నిసమగ - గరిసా ।
జయకరుణా - సిం౦ - ౦౦ధో౦ఒ । తవపఅదాం - బుజమతు - లం ం ।
గా మా పా - గమ పమ - గరిసా । నిసానిధ - పనిసగ - గరిసా ।
ధ్యాయామి - శ్రీఇఇఇ - కంఠా । భాక్తావళి - పఅలన - చణరే ।
గగ మామమ - నినిసస - గగమా । గమాపమప-గమ పగ - మగ రిస ।
ధఅన్యాఅసి - రఅఅఅ - అఅగం । గఅ అఅఅ - యఅఅఅ-అఅఅమి ।
నిధపనిసా - గమపమ - గరిసా । పమప - గమప - నిపగమ - గగరిస ।
శ్రుణుతఅఅ - లఅక్షణ - మఖిలం । అ అష్ట - చఅధి-కఅఅరి - జఅవ్యం ।
నిసాగమప - గ మా గ - గరిరిస । సానిధపని - సగగరి - గరిసా ।
ఘోషాఉఉఉ - ఉఉఉ - ఉఉఉడవ । సం౦౦౦౦౦ - పుఉఉఉ - ఉఉర్ణం ।

పాపాగగ - మాపప - గమపా । సపాన్నిధప - పాన్నిధ - పన్నిపా ।
ఆఆ ఆఆ - గోఒఒ - ఒఒహే । రిధాక్ష్యఆఆ - ఆఆఆ-ఆఆ-క్షం ।
ధన్నిసాగా - న్ని ధ న్ని స-మగరిస మ గ ప మ ప ని-గ గ మ మ-ప ద ని ని ।
అవరోఒఓ - హేఎఎఎ-ఎఎఎఎ । తి తి తితితిత - తితితిత - తి తిర్థం ।
గమపగరిస-మగమప-ని ని పా । స ని సా ని స - ప ప పా - ని ని ధ ప ।
ముంంంంద్ర-మఆఆఆ-ఆ ఆ ఆ । ధ్యత ఆ ఆర - గ రి గ ం - నె ం ం ం ।
పామపమగ-మాగగ - రి రి పా । పా న్ని ధ ధ న్ని - ధ గ మ ప-మగరిస ।
గాధఆఆఆ-ఆ లసి - త ం ం । నా ద జై వ త - ధు రి ఇ ఇ - ఇఇఊ ।
పమగ రిసప-మపమగ-గ రి రి స । న్ని ధ ధ న్ని న్ని ప - గ గ రి ప - గరిపా ॥
గురుముతితిత-తితితిత తిత త్రైవే । ప్రసిఇఇఇఇ-ఇ ఇ ఇ ఇ - ఇఇద్ధా ॥

## ముఖారిరాగము—ధ్రువతాళము 14 అక్షరములు. ౧౦ ॥

| స | రి | మ | ప | ధ | ని | ధ ప | ప ని ధ ప మ | గ | రి స |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ,, | ది | ,, | ,, | ద | కై | ,, | ,, | పా | ,, |

17. ధ్దపాపా-రిమగరి-మమపా । నిదధాపా - మా గ గ - రి రిపా ॥
వసుదేవా-సుతవర దే వ వి । దయచూడం - దా ర ం - దయచే ।
రిరిమమపా-నిధపమ-పాపా । నిదాధపా - పామాగ - గరి ।
శ్రీ ం ంంవా-వందనా-రిశే సురావరా - గౌరా - ధీవరా
మాగ గ రి-న్నిన్నిధా-పాపా । రిమపనిదధ - పామమ - గ రి పా ।
నారిజనా-వసుధా-వింధో । బంధురళి - గందరు - రివే ।
మమపాపా-నిధపమ-మమాగరి । పమాపమా - గరిమా - గ రి పా ।
గోపాలా-గోఒఒఒ-పఆలక । గ రి ధ దా - కరచా - రసుకే ।
ధన్నిధపాప-రిప రిప-రిమమప । ప మ ప - నిధప-ప ని ధ ద-మ గ రి స ధధ ।
ఉల్లకోమ్మ-విభువం-ంం వవ । గొఒమ్మ - గొఒమ్మి పతిరఆ-క్క-అచ్చు రి టాకు

## 16. మేళకర్త. చక్రవాకము—త్రిపుటతాళము. 7 అ.

(లక్షణగీతము)

| స | రి | గ | మ | ప | ధ | ని | స | స ని ధ ప మ గ రి స |
|---|---|---|---|---|---|---|---|---|
| ,, | శు | అం | శు | ,, | చ | కై | ,, | అవరోహణము. |

18. రి రి ప ని సరిస - నిధని పధనిస - గ రి గ మ గ రి స - ని రి రి సా సా -
హారిఎ కృఉఉష్ణ-వఆసుదెఎఎవ - ముకుఉంద మఆలఅ - శ వృఉ శే శే
నిధని సరిసరి - గా రిగామగ - రి సా ని ధ ని స - రి గా గ మ గా -
అం౦౦ ౦౦తర - గాఅంథాఅర - చ తూశ్ర్యతి దై ఇ - వ తాస్వర కై
మపమ గరిగమ - పమప మగమప- ధ ని దదా ని ధ - నిధప మపధని -
శి కి ని షఅఅద - ఇతరశుఉఉద్ధ - అ అ అ రో ఒహ . అవరో ఒఒఒహ
సానిసా నిధ - నిస నిధ పధని - స ని ధ ప మపధ - ని ధప మగమప -
సంంపూఉర్ణ - సఅగ్రహాంన్యఅ - స అ అ అ అం శ - త్రిపుటయుఉఉక్త
ధ నిధ పమపధ - పామగామగ - రీ స ని ధ ని స - నిధపమపధని -
మెఎఎళఅఅధి - కొఅ అఅర - చ క్ర వ అ అ క - రఅఅఅఅఅగ
స రి గ మపధని - సనిధ పమగరి - స రి రి సరి సా ..
మ వ ధ అఅరంఅ - శ్రీఇశ రఅఅమ - నమొఒ నఅమో.

## 28. మే. జన్యం. ఖమాసురాగము—త్రిపుటతాళము. 7 అ.

(లక్షణగీతము)

| స | మ | గ | మ | ప | ద | ని | స | స ని ద ప మ గ రి స |
|---|---|---|---|---|---|---|---|---|
| ,, | శు | అం | శు | ,, | చ | కై | ,, | అవరోహణము. |

19. సపగ పపమగ - పపధనిధధప - మగస గపధని - పపమ గసగప -
హా రిఎ జయజయ-శఅమలవఅరణ-శకటఅఅసుర మదవి భం౦౦౦

మమగ పాసా - గగా ససగగ - పపమ గపమమ - గాౕస గపపమ -
జనుఊ శే శే - చతూశ్శ్రుతిరిష - భఅఆ అం తర - గాఅంధఆఆర
గ సా గ ప పా- ధపా మమగప - గపమ గపపమ - గపథ నిథధప -
చతూశ్శ్రుతి దై - వతా స్వరకైఇ - శికిని షఆఆద - యితర శుఉఉద్ధ
మమమమమగస - గపమ గపపప - ధనిధ ధపమగ - పపధ నిపధని -
అఆఆరో ఒఒవా - శి ఇ వ ఆఆర్జిత - అవరో ఒఒఒవా - రివఅ అ అ ర్జి త
ససప నిథనిస - శి శీ పనిధప - ధ ని ప నిథనిప - శిథ శాథని - శా
షమని మమవక్ర - చతుఉఉశ్రుతి - ని ష థ మిఇశ్రిత - పాగ్రహాంవ్యఅ
ససా నిసిథప - ధనిధ పమగప - ధనిధ పధనిస - రిపా నిధపమ -
స ఆ అఆఅంశ - త్రిపుటయుఉఉక్త-హారికఆఅంభోఒ-జిమేళజనిత
గపా ధనిధని - ధాప మమగస - సగప ధనిసరి - పనిధ పమగస -
కమా అఆఆపు - రాఅ ఆఆఆగ - మవధఆఆరయ - శిఇఇరఅఅమ
గపమ మగసా॥
వ మెంఓ సఆవో॥

## నాటకురంజి—త్రిపుటతాళము 7 అ. 100

| స | రి | గ | మ | ధ | ని | ప ధ ని స | స ని ధ మ గ స |
|---|---|---|---|---|---|---|---|
| ,, | చ | అం | శు | ద | కై | ,, | అవరోహణము |

20. పాని - థ రి పా । నిధని - పగసా । నిధని - పమగప । నిని ప - నినిథమ॥
శేర - సుర ర ం । రితఅ - చరణా । అగణి - తగుణఅ । లంం - కృతురవి॥
మగమ- నినిధమ । నిధని - పగసా । నినిప - నినిథమ । నిథమ- మమగప॥
షరసి - జాఆసవ । సంం - మతురే । అఅఅ - ఆఅఆఅ । అఖ్య - ఖ్యఖ్య॥

గగస - మగమా । నిధమ - నినిధమ । నిధని - సారిస । సారి - సమగస ॥
సం - గిఇతా । సఅఅ -హిఇఇత్య । భరత - విద్యఅ । నంద -సహితురె ॥
సరిగ - మమగస । సరిస -ని ధ ని స । రిరిస - మమగస । సమగ -మమగస ॥
సరసి - జఅ సన । సరవి -హాఒమణ । సురుచి-రఅనవ । సెరుం - దెఎఎవి ॥
ని - - నని ధ మ । మమప -మమగస ॥సాని॥
శ్రీశ- విజయాఅ । వరద - రఅఅజ ॥రేరె॥

## బిలహరిరాగము—మఠ్యతాళము 10 అ. 101

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స | రి | గ | ప | ధ | స | స | ని | ధ ప | మ | గ రి స |
| ,, | చ | అం | ,, | చ | ,, | ,, | కై | ,, | శ | ,, |

21. సారి రిగగపా - మ గ । పా - మగధాధా - మగ । పాధని - పధాపమగ ।
పాలయవఅగే - శ్వర । వంది-దిబుధాఅ - వళి । పాఅరి - జఅ అఅత ॥
రి గా రి - సరిసన్నిధా । పా రి గ - సారిగపా । గగాదధా - ని ధ పా ।
నమామి - తవచరణం । వాంఛతి - ధీరపిషే । గ అనఘై - ఖ అత్యా ॥
ధ ధమాగగ - మగరిస । నిధాని - పాధపమగ । పాపా - ధపమగరిస ॥
మహిమానం - ంంతన । గఅఅ - అఅ అతుం । కృష్ణ - తటవఅసిఙ ।
రిగ మగగరి - రిసన్నిధ । ధధసా - రిగసరిసా । సాసాన్నిధ - సాన్నిధ ।
కవ లిఇఇఇ - ఇఇవన । మ ం ం - దిరజయురే । చంంద్రక - ళాఅవ
సరిగారిగ - పామగ । పాపా - ధప పధపా । మగారిగా - ధపమగ ।
తంం ంఅ - ంం స । నాఅ - గభుఉమణా । లిరాగరా - అఅజిత ।
దాదానిధ-ధనిపా । పా ధని-పాధపమగ । పాధ స నీ - ధ ని ధ ప ।
కూఊద్ధఅ-అఅఅ । స్ఫాటిక-దేఎఎఎహా । గానసమూ - ఉఉఉద్ర ।
ధానిధ-పాధపమగ । పధాసనిసధని - పధ । ప ధనీ - ధనిధపమగ ।
శాఅగ-పీ ఇ ఇఇచి । ఖిరాఅఅజమఅ - అన । క అలా - అఅఅఅఅది ।

ప ధ రిసాసని ధ-పద । ప సనిధని - ప ధ ప మగ । గపపధధస - సనినిధ ।
నఉఉఉవఉఉ-కఅ । మఅఅఅఅ - అఅఅర్యేఎ । స్వర సఉఉఉఉ-అఉఉఉ ।
ప ధ సా-పధాపమగ - సనిసధనిప-ధపమగ । దధనిపధప- మ గ రి స ।
శ్రుతి-వాఅఅఅయన - నఅదఅ ప్రఅ-వఅఅద । విలసితశం - భో ఒ ఒ ఒ ।
రిగమరిగరి - సనిధా । స రిగ మగరి-గ రి రి । ధ సరి - స రి సనిధా ।
అఅఅఅఅ- అఅఅ । అఅఅఅఅఅ-అఅఅ । ముదందె - ఎహిమేఎఏ ।
స రి గ రి రి గ - స రి సా॥ సా రి రి॥
గురుమఉఉఉ - ఉఉ ర్తే॥ పాలయ॥

## మలయమారుతము—రూపకము 6 అక్షరములు । ౦

ఉమ్మిడిశెట్టి వెంకటస్వామి నాయుడుగారిచే రచింపబడినది

| స | రి | గ | ప | ధ | ని | స | స ధ ప గ రి స |
|---|---|---|---|---|---|---|---|
| ,, | శు | అం | ,, | చ | కై | ,, | అవరోహణము |

22. సా-ని ధ సీ । ధని-సరిసా । ధని-సనిధప । గప-ధనిధా ।
శ్రీ-లా ఒ లా । శ్రిత-పఅలా । పెఎ-వితపుర । గణ-లీఇలా ।
పగ-పధ నిధ । సని-దధపా । గప-ధనిధ ప । గ ప-గరిపా ।
కచ-కుచధర । సుమ-మఅలా: కర-సరసిజ । పరి-పఅలా ।
సా-స్సనిధప । ధని-సాసా । ధని-సరి గరి । గప-గరిసా ।
సూ-నృతవ్రత । సుచ-రిత్రీ । సుర-చిరశుభ । తర-గఅత్రీ ।
గా-పగపా । గప-ధనిదా । పగ-పధనిధ । సని-ధధపా ।
పా-రసలో । చన-ధఅత్రీ । సుర-నుతజఅ । నకి-పుఉత్రీ ।
గ ప-ధనిధప । గప-గరిసా । రిస-నిధనిస । రీ రీ - సా॥ సా।
సుర-తరకుచ : వెఎ-ణిధగా । నర-వరమతి । కళ్యా-ణీ ॥శ్రీ॥

గీతములు సంపూర్ణము

ఆరో - సరిగపధస - అవ - సధపగరిస

# జతిస్వరము

స. చరి. అంగ. ప. చధ. స

## 28 మే. హరికాంభోజి జన్యము, మోహనరాగము - ఆదితాళము

| | । లఘువు | ౦ ద్రుతము | ౦ ద్రుతము |
|---|---|---|---|
| ప॥ | సా , , , , దా పా గా రీ ధా | పా , , , , గా | రీ సా ధా̣ రీ |
| | సా , , , , ధా̣ పా̣ ధా̣ సా రీ | , , గా , , పా | , , దా , , రీ̇॥ |
| చ॥ (1) | రి̇ రి̇ గ̇ - స̇ స̇ రి̇ - ద ద స̇ - ప ప ద - గ గ ప - రి | రి గ - స రి రి గ గ ప | ప ద - ద స̇ ద ద రీ̇॥ |
| (2) | దా ద సా̇ ప ప ద - గా గ పా రి రి గ | సా స రీ గ గ రి | పా̣ ప గా ద ప రి̇॥ |
| (3) | దా ద గా̇ రి̇ రి̇ గ - పా ప రీ̇ స̇ స̇ రి̇ | గా గ సా̇ ద ద స̇ | రి ప గ ద ప స̇ ద రి̇॥ |
| (4) | సా̇ రి̇ గ̇ రి̇ స̇ రీ̇ - స̇ రి̇ స̇ ద సా̇ - ద స̇ | ద ప దా గ ప ప ద | ద స̇ ద రి రీ̇ , , |
| | రి̇ రి̇ గ̇ దా - స̇ స̇ రి̇ పా - ద ద స̇ గా - ప | ప ద రీ - గ గ ప స | రి ప గ ద ప స̇ ద రి̇॥ |
| (5) | సా̇ రి̇ గ̇ రి̇ స̇ రీ̇ - ద స̇ ద రీ̇ రి̇ - స̇ రి̇ | స̇ గా̇ గ̇ - రి̇ గ̇ రి̇ ప̇ | , ప̇ గ̇ ప̇ రి̇ గా̇ గ̇ |
| | స̇ రి̇ గ̇ సా̇ ద ప̇ - ప̇ ద స̇ పా గ రి - స రి | గ సా , రీ గా | గ ప ప ద ద స̇ ద రి̇॥ |
| (6) | రీ̇ , , , , - స̇ రి̇ రి̇ గ̇ స̇ రి̇ ద స̇ - ప ద | రీ̇ , , , , - ద స̇ | స̇ రి̇ ద స̇ ప ద గ గ |
| | దా , , , , - గ ప ప ద గ ప రి గ స స | రీ , , , , - రి రి | దా , , , , - ద ద |
| | రీ̇ , , , , - రి̇ రి̇ గా̇ , , , , - ప̇ ద̇ | గ̇ ప̇ రి̇ గ̇ స̇ రి̇ ద స̇ | ప ద గ ప ద స̇ ద రి̇॥ |

శ్రీరస్తు

# స్వరజతులు

## 1. చక్రవాకము - ఆదితాళము

16. మేళకర్తరాగము
శురి-అంగ-శుమ-ప-చధ-కెని.

ఉమ్మడిశెట్టి వెంకటస్వామినాయుడు గారిచే
రచింపబడినది

ఆ. సరిగమపధనిస
అ. సనిధపమగరిస

| | । లఘువు | ౦ ద్రుతము | ౦ ద్రుతము |
|---|---|---|---|
| పల్లః॥ | మా, గా, రీ - సా సా, ధ నీ | రీ, సా, - ధా | నీ సా, - రి రీ ॥మా॥ |
| | మం, చీ, స - మాయా, మిదే | రా, తా, - నా | మనో, - హరా ॥మం॥ |
| 1. | మాప్పమా గా - మా, గ రీ స రి - | గా, సా నీ | సా, ని - ధనిసరి ॥మా॥ |
| | మాంచిమాటా - లెం, చినన్న ఉ - | గాం, చ వే సిం - | కాం,చ - నఅంగ ॥మం॥ |
| 2. | మాపమగరి సరి - గామగరిస నిస - | రీ సధాని సరి - | గా రి స నీ స రి ॥మా॥ |
| | పంచశరుడు విలు - వంచిశరములిటు - | పొంచివేయనిక - | నించుక నోర్వను ॥మం॥ |
| 3. | మనిధాపమ - పధపామగ - మగరిస - | ధాని సా ని - ధ ని | రీ , , సా , , - |
| | మరుబారికి - యికతాళగ - లేమర - | మారాముల్గ - యింటి | సే, , - రా , , - |

| | | |
|---|---|---|
| ధాని̣సాని̣ - ధని̣ స రి స - ని̣ స రి గ. - | మా గ - గా రి - రీ | స - సాన్ధి - ధని̣సరి ‖మా‖ |
| వేరుమాట - వలదు నీవు - న అన్నిక - | వా రి - జా తు - నే | ర - మేమి - బ్రోచవర ‖మం‖ |
| 4. పాధ - ప ధనిధాప - గామగరి సని̣ - | రీ, సా, - ధ ని | స రి స ని̣ - ధ ని̣ స రి - |
| నీదు - స్మరణగాక - వేఱెఎఱుగను - | లే, రా, - మ రి | మ రి ని ను - బా గ డె ద- |
| గా, మా, - గమ-పధపమ - గ రి స రి - | మా గ గా రి స రి - | గా రి రీ స ని̣ స - |
| రా, రా, సద యుండ వ ని - ముదమున- | సుం ద రా ం గ ని ను - | పొంద గోరి తిని - |
| రి స సా ని̣ ధా̣ - ని̣ సా రి గా , , - | గా మ పామ - ప ధ | ని ధా ప ధ ని సా - |
| ఇందు రావదే - మ నందు రా , , - | మం ద యాన - ని ం | ద జే య త గు రా - |
| రీస - సాని - నీ ధ - ధా ప - పమపద - | నీ , ధా , - ప మ | పధపమ - గ రి స రి ‖మా‖ |
| ఏర - తాళ - జా ల - లే ర - వరసుకు - | మా, రా , - మ వ | వినిగను - గొనుమిక ‖మం‖ |
| 5. పా ధ ని పా , , - ప ధ ప మ గా , , - | రీ గ స రీ , , - | గ మ గ రి సా , , - |
| జా ల ము సే , , - యక విన రా , , - | సామిగ నా , , - | మ ది గ న రా , , - |
| ధా̣ని̣ ధ̣ధా̣ , , - ధ̣ ని̣ స రి గా , , - | గ మ ప మ పా , , - | ధ ని స ని ధా , , - |
| చాలురయా , , - వ గ ల ను రా , , - | సమ జా మి జే , , | స ర స ను రా , , - |
| పధ పా - మ ప మా - గమపమగా , , - | గ మ ప మ గ రి స ని - | ధ̣ ని̣ స రి సా , , - |
| చల మే - ల ర తా - శగలె ఎరా , , - | మ రు డె వ శ ర ము లు - | బ ర పెను రా , , - |
| ధా̣, నీ̣ సా రి - నీ̣, సా రీ గ | సా, రీ గా మ - | రీ, గామా ప - |
| రో, తాళన్న - దూ, రానాడ - | మా, రాగా దు - | మా, రాకా ర - |
| ప మ గ మ పా , , - పా ధ ని ధా , , - | పధనిస - నిధపదు - | పధపమ - గ రి స రి ‖మా‖ |
| సు కు మ అ రా - గో రి తి రా , , - | వెంకట - వరదుడ - | వేఎగ మె- గ ల య ర ‖మం‖ |

28. మే. జన్యరాగము
చరి. అంగ. శుమ. ప. చధ. కైని

## 2. ఖమాసు - ఆదితాళము

ఆ. స మ గ మ ప ధ ని స
అ. స ని ధ ప మ గ రి స

| | । లఘువు | ౦ ద్రుతము | ౦ ద్రుతము |
|---|---|---|---|
| ప\|\| | సా , , - సా నీ - ధాపా, - మ గా | మా , , - , , - గా | మా పా , దా ని \|\|సా\|\| |
| | సా , , అంబా - శివా , - యనా | వే , , - , , - రా | జి తా, గి రి \|\|సాం\|\| |
| 1. | సా , రి ని , , - ప ధా , - ని సా, - ధ | పా , స మా , - గ | మా , ప - ధా , ని \|\|సా\|\| |
| | శాం భవి , - మనో, - హరా, - ప | రా త్పరా , - కృ | పా , క , రా , శ్రీ \|\|సాం\|\| |
| 2. | సా రీ స ని - నీ సా ని ధ - ధా నీ | ధ ప - మా గా మగ - | సమా - గమపధని \|\|సా\|\| |
| | నీ వే గు రు - దైవం బని - యే వే | ళ ను - సేవింపుచు - | సదా - మదిని శివ \|\|సాం\|\| |
| 3. | స రి స ని సా , , - ని స ని ధ నీ , , - | ధ ని ధ ప ధా , , | ప ధ ప మ పా , , |
| | ప ర మ ద యా , , - ని ధి వ ను చూ , , - | మ రు వ క నా , , | హృ ద యము నా , , |
| | స స స స-మ మ మ మ-పపపప-ధ ధ ధ ధ - | నిసనిస - నిధ పా - | ధ పమగ - మపధని \|\|సా\|\| |
| | మహాదేవ - మహాప్రభో-సుందర-న అయక - | సుకవర - దాయకా , | భవభయ - హరశివ \|\|సాం\|\| |
| 4. | ధ స ని ధ - పమగమపా , , - పధనిధ - | పమగ గ - మా , , - | స నిధ ని - ధపధ ని \|\|సా\|\| |
| | శ్రీ ర ఘు ఘు - రపురము నా , , - వరములో - | సగుహారు - నీ , , - | నిరతము - నుదలచి \|\|సాం\|\| |
| 5. | సా , , - , , స ని నిదధప - పమ మ గ | మా , , - , , ప ధ | నిధమ - గ మపధ ని - |
| | శ్రీ , , - , , శుభ కర శశి - మకు టధ | రా , , - , , జ య | విజయ - త్రిపురహర - |

| | | |
|---|---|---|
| సమగససాసా - సరిససనినీ - | నిసనిధదా ధా - | పధపమ - పా పా - |
| శ్రితజనలోలా - ద్భుతగుణశీలా - | కృతనితపా లా - | పతితుని - వే ళా - |
| సమామ - గపాప - మదాధ - పనీని - | ధరీరి - నిసాస | నిసనిధ - పా , , |
| ముదంబ - లరంగ - పదాబ్జ - ములందు - | పదంబు - లు జేర్చ | పశుపతి - నీ , , - |
| మాపమ - పాధప - ధానిధ - నీసని - | సారిస - రీసని | సరిసానిధపమ - |
| జ్ఞానము - ధ్యానము - స్నానము - మానము - | దానము - మానము | యభిమానమనుచు - |
| గమపధనిస - నిరిసా , , - సరి - నిస - | ధని - పధమా , , | ధపమ - గమపధని ‖సా‖ |
| కనికరమును - చరణం , , - బులు- - గను - | గొను - శత్రులక | నుతుల - శరణనుచు ‖సాం‖ |
| 6. ♦ సారిసా - నీధనీ - సానీధపా , , , - | పాధనీ - ధాపమా | పామ గామా , , , |
| పారిసా - రకునీ - నామమంత్రం , , , - | కోరినా - నూనీపా | దాబ్జమంత్రం , , , |
| మాగమా - పామపా - ధాపదా - నీధనీ - | సారిసా - నీధనీ | సానిధా - మావధా ‖సా‖ |
| దాసుడౌ - చిన్నికృ - ష్ణాని కీ - దిక్కని - | వేయనీ - చొక్కనా - | ధునిన ను కృశానీ ‖సాం‖ |

• పైన 6 వ అంకెగల చరణము మాత్రము ఖండజాతి నడక అగుటచే వ్రేలికి అయిదుఅక్షరముల చొప్పున పాడుకొనవలయును.

22. మే. జన్యరాగము
చరి - సాగ - శుమ - ప - చథ - - కైని

### 3. ముఖారి - ఆదితాళము

ఆ. స రి మ ప ని ధ స
అ. స ని ధ ప మ గ రి స

| ı లఘువు | ० ద్రుతము | ० ద్రుతము |
|---|---|---|
| స‖ సా , , - , , - ధరిస నిధప - మాపధ | పా , , - , , - మని | ధప - మపమగరి |
| ఖా , , - , , - లమిత వలదు - రాపడ | రా , , - , , - చెలి | పయి - వలుగశలగు |

| | | |
|---|---|---|
| సా , , - , , - రి , మా ప పధ - మా | , - పాదధస - పా | , ధా - సనిధపధ ‖సా‖ |
| రా , , - ; , - ఏ , రాచలము - మే | , - రాబలుక - వే | , రా - రసికమణి ‖జా‖ |

| | | |
|---|---|---|
| 1. రి, , - , , - సరిమగారి - సరిగా | రి రీ స - స ని ధ - స | , ని ధ - మాపధప - |
| ఆ , , - , , - సఖియనావ - ల స నే | రమేమి - యనుచు- వే | , మా రు - బల్కునుర - |
| నీ ధగారి - రిపమగారిసా - రిగ | రిరిసస ని ధ - ధ స | నిధ - మపాధపధ ‖సా‖ |
| యాసరోజ - కుసుమశయ్యపై - నిటు | లటులదొరలు - నుర | దయు- సురాగదర ‖జా‖ |

| | | |
|---|---|---|
| 2. మా , , - , , పధసరిమగ - రిసనిధ | సా , , - , , సని | ధ మా - గా రి స రి - |
| రే , , - , , మనవిదెలుపు - మున నని | రం , , - , , తర | దమున - బ్రోవుమని - |
| గారి మామ్మ - రిమప నీధ పధసరి | గా రి సా - నిధమ | , గ రి స - రిమపధ ‖సా‖ |
| రేమ నాదు - చెలిమిమాన - సమునను | గానవే - గసవే | , సదయ - నిజవిటు ‖జా‖ |

| | | |
|---|---|---|
| 3. నీ , , , , ధా , , - సనిధమ - పద | సనిధ మగరి - సరి | మాగసా - రిమాప |
| ధా , , - , , మా , , - కలనయి - నని | నువిడువనని - మును | బాస నీ - క్షితిని |
| నీ ధ ధా స - సా రి రీ గ స గా రి | సా - నిధామగరి | సా, - స రి మ ప ధ ‖సా‖ |
| దేమి నాదు - పాపమా శుక కారి | కా - నికాయముల | కా, - యొ స గి తి నె ‖జా‖ |

| | | |
|---|---|---|
| 4. గగరిసా - రిమప - మగ రిసా - నిధమ | మగరిసా - మగరి - | సగ రిసా - ధసరి - |
| గనదురా - చెలుల - గొనదురా - నిదుర - | జనదురా - బలుకు- | లనగురా - యిటని- |
| గ రిమగరి - పమగరి - ధదమగరి - నిధ | ప మ గ రీ - మపా | మాగ - రిమ పా ధ ‖సా‖ |
| నిను విడచి- మరిమరి - విరహమున- దన | రేచెలిరా - రశ్రీ | కృష్ణ - గురు దేవ ‖జా‖ |

29. మే. శంకరాభరణజన్యము
చరి-అంగ-శుమ-ప-చధ-కాని

## 4. బిలహరి రాగము - ఆదితాళము

ఆ. స రి గ ప ధ స
అ. స ని ధ ప మ గ రి స

| ‌। లఘువు | ౦ ద్రుతము | ౦ ద్రుతము |
|---|---|---|
| ప॥ సా, రి - గాపా - ధా సా నీ ధా - | పా ధ ప - మ గ రి స - | రిసనిధసా , , ॥సా, రి॥ |
| రా, ర - వేణు - గో పా బా లా - | రా జి త - స ద్గు ణ - | జయశీలా , , ॥రా, ర॥ |
| 1. పా రి గా పా - మా, గ పా ధా | రీ , సనీ ధా - | పా, మ గా రీ ॥సా, రి॥ |
| సా, ర సా క్షా - నే, ర మే మి | మా , రు బా ధా - | కో, ర్వలేరా ॥రా, ర॥ |
| 2. సా, రి గా గా గ్గా , , - , , రి గ | పా ప్పా - సా స్సా | స్పా , , - , , ధ ప |
| నందగో పా లా - , , - , , నె ఎ | నెందు - బో జా | లా , , - , , ని ఇ |
| సా, స్స సా స్సా - గరిసని - ని ధ పా | ప ధ ప మ - గ గ రీ - | గ పమగ - రిస రిగ ॥సా, రి॥ |
| విం దు రా రా - సదమల - మదితో - | ము ద ము ల - గ గ నా - | కొనుచును - నను యేల ॥రా, ర॥ |
| 3. ప ప పా - రి రి రీ - గ ప మ గ గా , , - | గ ప మ గ - మ గ రి స - | రి గ రి స సా , , - |
| ప లు మా - రు ము గా - గ వ ము న నిజ , , - | బి ల చి న - నా పై కృ - | ప లు గ కు రా , , - |
| రి స ని ధ పా , , - మ గ రి గ పా , , - | ధ ప ధ ని సా , , - | రిసనిధ - పమగరి ॥సా, రి॥ |
| శ రి వ ర దా , , - మ ర మా రి హా , , - | యాధగను శ్రీ , , - | లగకని - కరముగ ॥రా, ర॥ |
| 4. పా , , - మ గ రి గ - ధా , , - మ గ రి గ - | పా , , - మ గ రి గ - | పా పా ప్సా , , - |
| రా , , - వ గ ధ ర - రా , , - మురహర - | రా , , - భవహర - | రా వే రా , , - |

| | | |
|---|---|---|
| గా ,, - రి స ని ధ - రీ ,, - రి స ని ధ - | సా ,, - రి స ని ధ - | సాసాస్సా ,, - |
| ఈ ,, - [illegible] గ ,, - [illegible] ల న ను | ఈ ,, - సాగ సి ని - | చే కో రా ,, - |
| గారిస - రీ రీ గ్రీ ,, - రీ స ని - | దా దా ద్దా ,, - | పామగ - గాగా |
| కోరిక - లింపొం[illegible] - డెంపను - | నీ యం డే ,, - | జేరను - నిజాగెం |
| గ్గా ,, - సరిగధపా ,, - రి స రి గ | సా ,, - గరిసని - | ధపమగ-రి సరిగ ‖సా, రి‖ |
| దా ,, - [illegible] ,, - [illegible] ల | చే ,, - మరిమరి - | నినుగోర-ఈవెదగ ‖రా, ర‖ |

## 28. మేళకర్త హరికాంభోజి జన్యము
చరి-అంగ-ప-చధ

## 5. మోహనరాగము - ఆదితాళము

ఆ. స రి గ ప ధ స
అ. స ధ ప గ రి స

| । లఘువు | ౦ ద్రుతము | ౦ ద్రుతము |
|---|---|---|
| ప‖ గా ,,,, పా - గా రీ రీ ,, | సా ,,,, రి స | ధాసా - ధాపా - |
| పా ,,,, వీ - దాయామీ ,, | రా ,,,, చెలి | నేలు - కోరా - |
| పా ,,,, సా ,, రీ గా పా | గా , ధ పా - గప | గా - రి గా రి స రి ‖గా‖ |
| యా ,,,, మో ,, డి త గు | నే , మి రా - చల | మా - ముమ్మాటికిని ‖పా‖ |
| అ. పా ,,,, దాధాపా - - గారీ | గా ,,,, గా | దా పా గా రి |
| భూ ,,,, మి వె ల - - సి న | శ్రీ ,,,, క | రి వ ర ద |
| గా , ప ధ ప - ధ స ధా - ప ధ పా గ రి | గ ప ధ స ధ ప - స ధ | ప గ - ధ ప గ రి - సరి ‖గా‖ |
| [illegible] , మము న - నె ర న - మ్మి న చా న ను | ముద మొద వగ - ప ర | నను - బిలువగ [illegible] |

| | | |
|---|---|---|
| 2. పా పా ధ ప - గా గా ప గ - రీ గ రి | రీ రీ గ రి - సా | సా రి ప - రీ ప ధ - |
| రా రా వ గ - లే లా యి ప్ర - శే ల ర | మా బాలను - నీ | దా ని గ - చే లు లో |
| సా స రీ రి - స రి గా - రి గ పా ధ ప | గా ప ధ రి స ధ స | ప ధ - గ ప గ రి స రి ॥గా॥ |
| దా లి జెంది - ద య తో - పలుమారుము | గా ర వ ము న బ లు | క ర - ని ర ప మొలదు ॥పా॥ |
| 3. ధా ప ధ ప గ పా పా - గ ప గ రి గా | గా - ధ ప ధ ప గా | ప గ ప గ రీ - గ రి - |
| ఇం తి చె లుల మే ల్బం - తి న డ ల చా | దం - తి చ ను ల బం | తు ల బిగువెం - త ని - |
| రీ గ రీ ప - రీ స ధా ప - ధా స రి | గా ప ధా స - పా | ధ - గాపగ రిస రి ॥గా॥ |
| వంతగించి - మంతుకెక్కు - కొంతుని | చే తి దం తి - గా | ప - రానివ లగుర ॥పా॥ |
| 4. గ గ ప గారి - రి రి గ రీ స - రీ స ధ | స స రి రీ స - స రి | గా - రిగ పాధప |
| మరులుమీరి - మరు నిదూరి - పాలెకు | విరహ మొంది - మాగు | శే - లినిగూడగ |
| గ గ ప ప - దధ సస - రిరిగరిరిస ధప | ధరిరి సధస - ధస | స-ధసపగరి సరి ॥గా॥ |
| ని ర త ము - క వి క ర - మునకర మరుదుగ | మరి మరినిను - లగ | రా- వెగనుగావ కేక ॥సా॥ |

65. మేళకర్త రాగము
చరి-అంగ-ప్రమ-ప-చధ-కాని

## 6. కళ్యాణి - ఆదితాళము

ఆ. స రి గ మ ప ధ ని స
అ. స ని ధ ప మ గ రి స

| । లఘువు | ౦ ద్రుతము | ౦ ద్రుతము |
|---|---|---|
| ప. సా, మ గ రి - మగారి - గరీ-ని రీ - | ని సా , , , - నీ | ధని ప రి గ - మపధ ॥పా॥ |
| నీ , టు గ ల - మిటారి - ము దం - | బునకా , , , - నీ | సముఖమున - నిలచె ॥నీ॥ |
| 1. పారి ని సా రి - గారి గా మా ప - | మా గ రి - గా రి ప - | నీ , - సారిగమ - ॥సా, మ॥ |
| తొక్కలింకో - దక్కవిహాకీ - | పొక్కుచు - ఎక్కువ - | ళ్ళం - గారమగు ॥నీ, టు॥ |

| | | |
|---|---|---|
| 2. రీ గ - సరిగ - సారి - నిసరి - నీస - ధ<br>ఇందు - వదన - కుంద - రదన - అంద-మ | ని స - రి గ మ రీ - గ<br>ల రు - మ రు ని చే - చి | మపధ - పామగమ ‖ పా, మ‖<br>లుకర - మామగువ ‖ నీ, టు ‖ |
| 3. గా , మపధ - నీ , సరిగ - ధాపమ<br>మా , నవతి - నీ , సరిగ - నాటక | పమా - ప గ రీ గ<br>ములా - డెవ టంచు ‖ | ధసామ - గగామ ‖పా, మ‖<br>దలంచి - సిగ్గించి ‖నీ, టు‖ |
| 4. మాప్పమాధపధ - మసామ - గమపధ -<br>మాటి మాటికిని - మనోహ - రుడనుచు - | మని ధా , ప - మధ<br>మది నెం . చి - మన , | పా , మ - గమపధ ‖పా, మ‖<br>సుం , చి - మరిమరి ‖నీ, టు‖ |
| 5. పధ పమప - గ మ ప - ధ పా మ ప ధ ని ప -<br>జడ సవిరు - లిడుచు - ద గ్గా ని ధి వ ను చు - | స నీ ధ స - నిధా<br>ర మించుట - కి రే | ప మ గ - పామగధ ‖పా, మ‖<br>స మ యా - మానవిన ‖నీ, టు‖ |

20. మేళకర్త నటభైరవిజన్యము
చరి-సాగ-శుమ-ప-శుధ-కైని

## 7. ఆనందభైరవి - ఆదితాళము

ఆ. సగరిగమపధపనిప
అ. సనిధపమగరిస

| । లఘువు | o ద్రుతము | o ద్రుతము |
|---|---|---|
| [illegible] పా , , పమ - గ మ పా మా - ప మ గరి<br>రా , , అ అ - వె ఏ ఏ మే - మ అలగు | సా , , - , , - మా<br>వా , , - , , - వి | గా , రి - సా నీ<br>న , వు - త గ |
| సా , , - , , సా , , నీ గా రీ -<br>వా , , - , , వే , , డు క ను - | స గ రి గా మ - గ మ<br>క రు ణ నే డు - వ గ | ప ధ ప - పా మ గ మ ‖పా‖<br>గు లు క - తో డు కొ ని ‖రా‖ |
| 1. పా , పా , ప్పా - నీ నీ సా సా<br>జే , వే , గా - ము గ జ ని | సా , మ్మా , గా -<br>జా , నీ , భు - | రీ సా నీ సా<br>గ మ గొ ని |

| | | |
|---|---|---|
| పా , సా , సా - నీ ధాపామా - | మా, పా, మా - | గారీ గామా ॥పా॥ |
| యూ , వా , దు - వ ల ద ని - | యీ, మా, ట - | వి ను మ నీ ॥రా॥ |
| పాపా - ధపమగ - మామా - ప మగరి - | గాగా - మగరి స - | నీ స గ రి స - మ గ |
| ఆమా - నినివ గ - లే మా - చెలువున - | కేమో - ఘనముగ - | పొ నిన సుమ - ర చె |
| రి స - నీ స గ రి స - ప మగరి - నిసా - గ | రీ - మ గా - ప మా - | ప ధ ప - పామగమ ॥పా॥ |
| వ ట - నేమనుకొను - యెదనిక - ధునం బు | నం - దు నే - మీతో - | చ క ను - నుం టి గ ద ॥రా॥ |
| 3. పా ధ ప మ గ - మామా , , - మాప్పమ | గ రి - గా గా , , | మ పా మ గ రి స ని - |
| శ్రీ క రు డ గు - శోభా , , - నా ద్రివి | భుడు - నే డా , , | చె లిం గ ల చె న ట - |
| స మా గ రి స - మ పా మ గ రి - ప సా ని | ధ ప - మపామగమ - | నీ ప గా రి గ మ ॥పా॥ |
| వ నుం గ లు వ - అ రా జు క ళ - న దే ల్చ | న ట - ఉపాయమున | దేల్చి [illegible] ॥రా॥ |

20. మేళకర్త
చరి - సాగ - శుమ - ప - చధ - కైని

## 8. భైరవిరాగము - చాపుతాళము

ఆ. సరిగమపధనిస
అ. సని - శుధ - పమగరిస

ప॥ నీ , - ,,,, ॥ ధా , - ,,,, ॥ పా , - ,, - ధని ॥ సా ,,, - ధని ॥ స రి గ - మ ప మ గ ॥ రీ , - , , - నీ ॥
కా , - ,,,, ॥ మా , - ,,,, ॥ క్షీ , - ,, - అం ॥ బా ,,, - అను ॥ దినము - మరువక ॥ నే , - , , - ని ॥

సారి - గ మ పా ॥ ధ ని సే - నీ ధ ప ॥ మ గా , , రి స ॥ నీ ॥
పాద - ము లే దీ ॥ క్షనుచు - నామ్మితి ॥ ని శ్రీ , , కంచి ॥ కా ॥

1. సా రి ని స రీ ॥ , - ని రి స ని ధ ప ॥ మా, - ,, పా ॥ ,,, - ధా ,, ॥ ని ,, సా , రి ॥ నీ ॥
సుంద ర ధ నా ॥ , - కు వ ల య న య ॥ నా, - ,, తా ॥ ,,, - గ్రీ ,, ॥ ర ,, తీర్చు ॥ కా ॥

2. రీగ - రి గ సా॥ , - ని̣ గ రి స రీ ॥ , - ని̣ రి స ని̣ ధా̣ ॥ నీ̣ , గా, రి ॥ నీ ॥
కంబు - గ ళ నీ ॥ , - ర ద చిగురా ॥ , - వి ధు వ ద నా ॥ మా, య, మ్మ ॥ కా ॥

3. గా మ గ రి స రి ॥ నీ̣ స ని̣ స రి గ ॥ మా ప్ప గ రి గ మ ॥ పా ధ మ గ రి స ॥ నీ̣ స నీ̣ గా ॥ రి గా మా ప ధ ॥
డుం భ రు చ మ ద ॥ మ త్త గ జ గ మ ॥ ప ద్మ భ వ హ రి ॥ శం భు ను త ప ద ॥ శం క రి నీ ॥ వు నా చిం త ల ॥

సా నీ ధ పా ॥ పా మా గ రి స ॥ నీ̣ ॥
దే వే గ దీ ॥ ర్చ మ్మా యిత్తుడు ॥ కా ॥

4. మా ప ని ధ మా॥ ప ధ ప మా గ రి ॥ గా మ పా - గ మ ॥ పా - గ ప మ గ రి ॥ నీ̣ స రీ - ని̣ స ॥
భ క్త జ న క ॥ ల్పల తి కా క రు ॥ ణా ల యా - స ద । యా - గి రి త న య॥ కావవే - శ ర ॥

రీ - ని̣ స రి గ మ ॥ పా ధ ని స̇ - పా ॥ స̇ ని ధ ప మ గ రి ॥ నీ̣ ॥
ణా - గ తు డు గ ద ॥ తా మ స ము - నే । యక వ ర మొసగు ॥ కా॥

5. పా ధ ప మ గ రి ॥ గా మ పా మ గ ॥ రీ గ మా గ రి ॥ నీ̣ స రీ,, ॥ గా మ గ రి సా ॥ , - ప మ గ రి సా॥
పా త క ము ల ను॥ దీ ర్చి నీ ప ద ॥ భ క్తి సం త త ॥ మీ యవే,.॥ పా వ ని గ దా ॥ , - మొ ర వి న దా ॥

రి సా̇ నీ ధా ॥ ప మా గ రి సా ॥ నీ̣ ॥
ప రా కే లా ॥ వ మ్మా వినమ్మా ॥ కా ॥

6. ధ ప ని ధా - ప మ ॥ గ రీ - గమపధ ॥ పా , - ,, మగ ॥ మపమ - గ రి గ మ ॥ గా , - ,, రిగ ॥ మగరిగ - స రి ని ॥
క లు ష హ - రి ణి ॥ సదా - నత ఫల ॥ దా , - ,, యకి ॥ యనిబి - రు దు భువి ॥ లో , - ,, గలి ॥ గిన-దొర - యనుచు ॥

పా , - , , గ̇ రి̇ । స̇ ని ధ - ప మ గ రి ॥ నీ̣ ॥
వే , - , , గ ము । బొంర లి - డ గ వి వి । కా ।

7. నీ రీసరి - నిరి । నీ ధ పధ - మప । గా రి సరి - ని స । రి గమపా - మప । పనిధపా - మగ । రి సా - నిధని ।
నీ పవన - నిల । యాసురస - ముద । యాకరవి - ధృత । సువలయా - మద । దనుజవా - రణ । మృకేం-ద్రార్చిత ।

స రి గమప మగ - రీ , - , , ని స । రిగమపా - సరి । గమపధా - మప । గరిగమా - పమ పధనిసా - పధ ।
క లుమదహానఘు - నా , - , , అప । రిమిత వై - భవ । ముగలవీ - స్మర । ణ మదిలో - దల । చినజనా-దుల ।

ని సే రి గా , , - । మగరిసా - నీ । ధ ప గ రీ , , । స ని ధ పా గ రి ॥స॥
కు బహుసం , , - । ప ద ల వీ - చ్చే । విపుడుమా , , । క భయమీయ్యావె ॥కా॥

8. సా గ రీ - స రి । సా రి నీ ధ మ । సాధనీ - ధని । సా , - , , గ రి । స రి స నీ ధ మ । మ గా మ గ రి స ।
శ్యామకృ - ష్ణస । హోదరీ శి వ । శంకరీ - పర । మే , - , , శ్వ రి । హరి హరా దుల । కు నీ మ హి మ లు ।

ని సా - , , , , । రి గ మ పా - గమ । గా , రీ , , । స ని సా , , , । గమపా , , , । ధా , - , , నీ ।
గణిం - , , , , । ప త ర మా - సుతు । ద , మ్యా , , । అ భి మా , , , । నము లే , , , । దా , - , , వా ।

, , , - సా , , । రీ , - , , , , । గామగా , , । రీగ రి , , । సా రి నీ ధ మ । మ గా రి గ రి ॥నీ॥
, , , - సై , , । దే , - , , , , । వీ ప రా , , । కేలవే , , । బ్రోవవే యింపు । దుం శ్రీ భైర వి ॥కా॥



౮వ - మేళకర్త హనుమత్తోడి జన్యము
శురి - సాగ - శుమ - ప - శుధ - కైని.

## ౯. తోడిరాగము - ఆదితాళము

(శ్రీ శ్యామశాస్త్రిగారి స్వరజతి)

ఆరో. స రి గ మ ప ధ ని స̇
అవ. స̇ ని ధ ప మ గ రి స

| | । లఘువు | ౦ ద్రుతము | ౦ ద్రుతము |
|---|---|---|---|
| ప॥ | ధా , , - , , నీ̣ - , , , రి - స ని̣ ధ̣ ని̣<br>రా అ - అ వే - ఎఎఎహి - మగిరికు | పా , ధ - , , నీ̣<br>మా అరి - ఇఇకం | స నీ̣ రి - , స ని̣ రి<br>చికామా - అక్షివ |
| | సా , , - , , , , - , , , , - ని̣ ధ̣ ని̣ స<br>దా , , - , , , , - , , , , - మనవిని | రి గా స - రి ని̣ సా<br>నరమ్మ - శుభమి | స ని̣ గా - , గి ని̣ ॥ధా<br>ఇమ్మమా - అనుమ్మ ॥రా |
| చ॥ 1. | ధ̣ ని̣ స రి - గ రి గా - , , , మ - గ రి స ని̣<br>వరజన - పరిపా - అ అ లి - నివనుచు | రీ , , - , , ధ̣ ని̣<br>న అఅ - అఅమ్మితి | స రి గా - , రి ని̣ ॥ధా<br>ని - సదా - అబ్రోవ ॥రా |
| ౨. | మ గ రి స - , రి స ని̣ - ధా , , - ని̣ స రీ<br>మదమత్త - అమహిష - దాఅఅ - నవమ | స ని̣ స రి - సా , ,<br>ద్దిని పెత - దీ ఈ | , ధ̣ ని̣ స - రి గ రి ని̣ ॥ధా<br>ఇర్చ వేదు - రము గను ॥రా |
| ౩. | గా మ ప - , , గ మ - దా , ని - ద మ గ మ<br>కామపా - అ లి ని - నీ ఇవే - గతియని | గా రి స - , , రి గ<br>కో రి తి - ఇఇ కొని | సా స రి - , నీ ని స ॥ధా<br>యా డి తి - వే డి తి ॥రా |
| ౪. | గా మ ప - , మ గ మ - ధా , ని - ధ మ గా<br>కామితా - అర్థఫల - దాఅయ - కియనె | , మ గ రి - సా , రి<br>ఎడిబిర - దీ ఇమ | గ ప రీ - , గి ని ప ॥ధా<br>హిం లోఫి - ఇకొతను ॥రా |

| | | | |
|---|---|---|---|
| ౫. | గ మ ని ద - మ గ మ ద - మ గ ద మ - , గ రి ని<br>క మ ల ము - ఖి ద ర గ - శ ఘ న లి - ఇ ల క చ | ధ గా స - రి ని సా<br>ప రా మృ - గ వి లో | గ రి ని ధ - గ రి గా<br>చ న మ ణి - ర ద నా |
| | మ గ రి ని - ధా , గ - మ ప గ మ - గ ధా ని<br>గ జ గ మ - నా అ మ - ది లో ని ను - సు దా ద | ద గ రి ని - ధా , మ<br>ల చు కా ని - నీ ఇ ధ్యా | , మ గా - , రి స ॥ధా<br>అ న మే - ఎ త ల్లి ॥రా |
| ౬. | దా ద ని - , ని ధ ని - స ని రి - , రి స<br>శ్యా మ క్ర - ఉ ష్ణ మ త - వి ను నా - అ చింత | ని సా స - , ని ధా<br>సు వే ణ - ఎ గ డి | , ని స ని - ధ ప మా<br>ఇ ర్చ భ య - మి య్యా వే |
| | , , పా - , ధా , - నీ , స - , రి నీ<br>ఎఎ క - ఆల్యా అ - ణి ఇ కం - ం చి కా | , సా ని - ధా , మ<br>అ మా తి - నీ ఇ పా | , మ గ - , , రి స ॥ధా<br>అ ద మొ - ఏ ది క్షు ॥రా॥ |



28 వ.మే. హరికాంభోజి జన్యం
చరి-అంగ-శుమ-ప-చధ-కైని.

## 10. కాంభోజిరాగము-ఆదితాళము

ఆ. స రి గ మ ప ధ స.
అ. స ని ధ ప మ గ రి స.

| । లఘువు | ౦ ద్రుతము | ౦ ద్రుతము |
|---|---|---|
| ప‖ సా ,, నీ దాపా - మ గా ప దా | సా , , - , , రి స | నీ ద ప - మ గ ప ద |
| సా ,, మీరారా - ప మాయమూ | రా , , - , , జ ల | జాతీగ - వ యని క |
| రిసానిద ప - దనీ దపద - మగపద | స రిగ సా ని ద ప | దపామ - గమపద ‖సా‖ |
| సరోజముల - నురోజముల - నుదనుడ | గు రిచుతా ళ ది ళ | పరాకు - వ లదుర ‖పా‖ |
| 1. దా, నిదపదప - మా, ప ద నిదప - | మా, ద ని ద ద ప - | మా, పద స ని ద - |
| నా, మనవివిను - మా, దయనుగను - | మా, వ ని త న ను - | మా, నముద ల దు - |
| సరిగ - దసరి - పదస - నీ ద - మగపద - | సా రిగరీసా -నీ దాపాధని- | ధా పా - మగాపాధ ‖సా‖ |
| నబల - యబల - కువల - యాక్షి- బెదరెను- | కో కిలకూ కా -ల కు కే కలి- | కే కా - లకూ వే గ ‖సా‖ |
| 2. నీ, దనిదపద - పా, ప మ గమప - | మా, మ గ మ రి గ - | సా, రి గ మ ప ద - |
| నీ, మధురవచ - నా, మృతము చెవి - | నా, వి నె నుమ ద - | నా, త్రిబ డి న ది - |
| సా రిగ - రీ గ మ - గా మ ప - మా ప ద - | పాదనిదా-మాపదపా-గామప | మా - రిగామపద ‖సా‖ |
| నిక్కము - సాక్షైను - మ క్షువ - దాక్షైను - | నీక్కము గా - నక్క లికి -తుక్కుల | తో - సాక్కించుమిక ‖సా‖ |

## పదవర్ణము

## (1) శంకరాభరణము - రూపకము

29. మేళకర్తరాగము    ఆ. స రి గ మ ప ధ ని స
చరి - అంగ - శుమ - ప - చధ - కాని.    అ. స ని ధ ప మ గ రి స

ప॥ వనజాక్షిరో వాని సరసకు రమ్మనే । అ॥ ఘనుడైన అమర
సిం హేంద్రుని వరతనయుడౌ శ్రీ ప్రతాపసింహేంద్రుని॥

ము॥ రీ, - రీ, । రి గ మ ప సా । పా మ గ రి స । స రీ గ మ ప । రిగామపధ ।
వే, - వే, । గమె ఇటురా । రాద యనుచు । వి రాళి గొని । బిరాన కని ।
గమాపధని । మపా ధ నిస । నీ, గ్గరీ - నీ ర్రీ సా । నీ, స్స నీ । పా, ధ నీ ।
కరానబిల । చినాగరిమ । యాలరా - సామిగా । యంతనీ । వే, డె దా ।
పా; ధపామా - పా, మ । గా రీ - గా, రి సా స్తీ॥
జా, ల మికా - సే, య । త గు - నా, యిపుడు ॥వనజా।

చ॥ మామాగరి । పమగ - సరిగ । గా - రిగమా - మగగరి । పమగ - సరిగ ।
రా ఆవేవ । మనవి - దెలిపి । నా - అఅఅ - వఅఅఅ । డెటుల - బలికె ।
మా - పధనిధ - ధపమగ । పమగ సరిగ । గా రిగమా - మగగరి । పమగ - సరిగ ।
రా - అఅఅఅ - అఅవేవ । మనవి దెలిపి । నా అఆఅ - వఅఅఅ । డెటుల-బలికె ।

1. పా పా మ గ । రి సరీ - రి గ । మ - రి గ స - రి గ ।
ఈ మా య ని । వెత నే - సయి । వ - త ర మ - విను ॥రా॥

2. మ గ రి ప - పమ । గరి-ధ ప మ గ । సనిధప - మగ । రి స-స్రీ, సరిగ ।
దు ను సుగ - అర । విరి శ ర ములు । నిరతము - గురి - యగ నా, తరము ॥రా॥

3. పా, ధ పమ । మా,-ప మ గ । గా,-మ రి గ । పా,-రి గ మ ॥ పమధ ప-
ఈ, మలయ । మా, రు త ము । దా,-యయిది । వే,- శ ము చు । చిలుకలు
సని । రిస్ప । ప ధ ని స । పా మ గ రి ప ధాని సరిగ ।
కల । కల - మను చును । కూ య గ నె ని తాళవశమ ॥రా॥

4. పా,, ని ధ । ప మ గ రి గ మ । పా ,, - సా । రి గ మ - ప ధ ని ।
ఏ ,, ల నె । ఇ టు లచ లము । నా ,, - పై । దెలుపు - మ న వె ।
సా,రీ-గాగారీసా । ని. స - రీ రీ సా ని । ధా,ని - పాస్స నీధా ।
యేమి - చేరా మూనె । జేసి - నా వ ను చు । వింత - పంతా మునా ।
పా,గ - మా పా దా నీ । సా రీ సా - నీ సా ని । ధాన్ని ధా - పాధాపా ।
ధించి - న ట్టా యేను । యింకొనా - పైదాయా - వచ్చిన - వ్నె లే తే ।
మా పాప మా - గా మా గా । రీ గా రీ - పా రీ గా ।
వచ్చాది - లాక్షు డు యే । ట్లొచ్చ నే-చెలి యు ॥రా॥

శ్రీరస్తు

# తానవర్ణములు

## 1. నాట - ఆదితాళము

36వ మేళకర్త జన్యరాగము.
షరి - అంగ - శుమ - ప - షధ - కాని.

ఆ. స రి గ మ ప ధ ని స.
అ. స ని ప మ రి స.

పల్లవి॥ సామి నిన్నే కోరినాను - చాలా దయజూడర
అనుపల్లవి॥ భూమి వెలయు శ్రీ వేంకటేశ॥
చరణము॥ పామరజన పావన

| ꞁ లఘువు | ೦ ద్రుతము | ೦ ద్రుతము |
|---|---|---|
| ప॥ సా ,, - ,, ష ని నీ - ప మ గ మ - ప ని | ప మ - ని ప మ ప మ రి | స రి గ మ - పా ధ ని॥ |
| సా ,, - ,, మి ఇఈ - ని ఇ ఇ ఇ - న్నె ఎ | ఎ ఎ - కో ఒ ఒ ఒ ఒ రి | న అ అ అ - అ అ ను॥ |
| సా ష ని ప - ప ప మ - గ మ రి - స రీ సా - | గ మ ప ని పా - ష ని | ప మ రి స - గ మ ప ని ॥సా॥ |
| చాల అఅ - ద అ అ - యఅ అ - జూ ఊ ఊ - | డ అ అ అ అ - ర అ | అ అ అ అ - న అ అ అ ॥సా॥ |
| అ॥ ష ని ప - నిపమ - పమగ - మరిప - నిసగమ | రి స - ని స గ మ - పమ | పా ,, - ,,,, - |
| భు ఊఉ - మిఇఇ - వెఎఎ - లఅఅ - యుఉఉఉ | ఉఉ - శ్రి ఇ ఇ ఇ - ఇ ఇ | ఈ ,, - ,,,, - |

| | | |
|---|---|---|
| ని స̇ రి̇ ని - స̇ ని సా - పమగమ - ప ని స̇ రి -<br>వె ఎ ఎ ఎ - ఎ ఎ ఏం - క అఅఅ - అఅ అ అ - | రి̇సా - స̇ ని ప - ని ప<br>కెఏ - ఎ ఎ ఎ - శ అ | , ప మ ప - గ మ ప ని ।<br>, అ అ అ - అ అ అ అ । |
| ము॥ { సా̇ , రి̇ స̇ ని - పనిపపమప - గమపని -<br>పసా̇ - స̇రి̇ - రి̇మా̇ - ప̇ప̇మ̇ప̇రి̇స̇ - రి̇ రి̇ | స సా స్స ని - ప ని ప<br>, స̇ స̇ ని - ప నీ ప | , ప్ప మప - గ మ ప ని -<br>పమ గమపాధని । సామి ॥ |
| చ॥ పా ,, పమ-గమ̇పామా - ప మ మ రి -<br>పా ,, అఅ-మఅ ఆ ఆ - ర అ అ అ | పా , , - , , - ని ని<br>జ , , - , , - న ఆ | ప - ప ప మ - గ మ ప ని ।<br>అ - ప అ అ - వ అ అన । |
| 1. పా ,, - ,, - మా ,, - ,, రీ ,, | సా , , , , - స్రీ | సా , - రీ గా మ ।పా॥ |
| 2. పా ,, - ,, ప్పమ - గమపప - గమమరి<br>పసాస్సని̣ - పని పాప్ప మప - గమపని - | సా , , - , , - రి స -<br>స̇రి̇స̇సని - పని | ప మ - ని ప - గమపని<br>, పపమ - గమపని ॥పా॥ |
| 8. పాపా - మపగమ - పా ,, పా ,, -<br>సా్రిస - మారి స - పామ - నీ ప - సా̇<br>ప - పామ - గమపని - స̇రి̇స̇ని - స̇రి̇స̇స̇ | మామా - రీ స రి<br>ని - రీ̇స̇ - మా రి̇ స̇<br>, ప ని ప పా - స రి | ్రీ ,, - సా ,, -<br>రీ̇ స̇ - సా̇ ని - నీ<br>ససా - రి గ మ ప ని ॥పా॥ |
| 4. పామ - పామగమ - పామ - గామరిస -<br>సా్రిగామ - గమపామ - గామపా - | రీ స - రీ ప ప ధి̣ -<br>సా̇ ్రి̇ సా̇ ్రి̇ స̇ ని | పా ధి̣ - సా రి స ధి̣ -<br>పాన్ని - పాన్ని పమ - |
| మాప్ప - మాప్పమగ గామ - - గామరిస -<br>స్̇రి̇స̇ని - స్̇రి̇స̇సా̇ - పన్నిపమ - పన్ని స | పా మ - నీ ప - సా̇<br>పా - స్రి సధి̣ - స్రి | ని - రీ స - సా ని ప -<br>పసా - మ గ మ ప ని ॥పా॥ |

15 వ మేళకర్త జన్యరాగము
శురి-అంగ-శుమ-ప-శుధ-కాని

## 2. గౌళ - ఆదితాళము

ఆ. స రి గ మ రి మ ప ని స
అ. స ని ప మ గ మ రి స

ప॥ చెలిమి కోరి వచ్చియున్నది - చిత్తము నాదు భాగ్యము॥
అ॥ సలలిత గుణ శ్రీలోల - సరస శ్రీ వేణుగోపాల॥
చ॥ ఎంచిచూడ నీ సరి గాదురా

| । లఘువు | ౦ ద్రుతము | ౦ ద్రుతము |
|---|---|---|
| ప॥ రీ గా మా - రి స ని̣ స రీ - రి రి స - స<br>చె లి మి - కో ఒ ఒ ఒ రీ - వ అ అ - చ్చి | ని ప̣ - ని̣ స రి మ - రి ప<br>ఇ ఇ - యుఉఉఉ - న్న అ | ప మ గ మా - రి రి స<br>అ అ అ అ - ది ఇ ఇ - |
| రిసా - ని̣ స రి స - రి మ మ రి - ప మ ని ప -<br>చిత్తా - ముఉఉఉ - ఉ ఉ ఉ న - అ అ అ అ - | ప మ గ మా - రి గమ - రి<br>అ అ అ దు - భా అ అ - అ | రి స - ని̣ స రీ సా॥<br>అ అ - అ అగ్యమూ॥ |
| అ॥ ప మ ని ప - పమగమ - రి రి మ మ పా , - ప<br>స అ ల అ - లి ఇఇఇ - త అ అఅ గూ , - ణ | ప̣ మ - ని ని స - స̇ ని స̇<br>అ అ - శ్రీ ఇ ఇ - లోఒఒ | ని - ప మ పా - రి గ మా -<br>ఒ - ఒ ఒ ఓ - ల అ అ॥ |
| రి మ రి మ ప ని - ప స̇ ని రి̇ స̇ - మ̇రి̇రి̇స̇ - ని<br>స అ ర అ స అ - అ అ అ శ్రీ ఇ - ఇఇఇఇ - ఇ | స̇ - రి̇ స̇ స̇ - ని ని ప ప<br>ఇ - వే ఎ ఎ - ణుఉఉ | మ - ప మ రి గ మ రి స<br>ఉ - గో ఒ ప అ అ ల అ॥ |
| చ॥ { రిరిససని̣స - రిగామ - రిరిపమ - నిపమ<br>రిరిమ - రిరిప - మమని - పపస - నిరి̇స̇ - స̇ | గమ - రిసరి - ని̣సరి<br>, నిపమ - పామగ | సరి మరి - పమగమ -<br>మా , - రీ స ని̣ స ॥చె॥ |

| | | |
|---|---|---|
| ఆ॥ సాస ని - స ని ప - పమ గ మ రి స - రీ ,, -<br>ఎం - చి ఇ ఇ - చుఉ ఉ ఉ డ అ - నీ ,, - | సా రీ - రి మ గ మ -<br>స రీ - గ అ అ అ - | రి ప మ - గ మ రి స రి .<br>అ అ అ - దు ఉ ఁ అఅ - |
| 1. రీ , , - , , సా ,, ,, - ,, రి | , , మా , , - రీ | ,, పా - మానీ ॥ఎం॥ |
| 2. ని , సరిస - ని సరి , - రి స ని - స రి | మరి - పమనిప - సని | రిసపని - పనిపరి ॥ఎం॥ |
16. **తిల్లాన** :— అన్యదేశీయమైన తిరితిల్లాన నుండి తీయబడిన యొక విధమైన రచనకు తిల్లాన యనిపేరు. ఇది సాధారణముగా మధ్యమ కాలముగా నుండును. దీనిలోని సంగీతము మిక్కిలి సజీవముగాను, వేగముగాను ఉండును. దీనికి పల్లవి, అనుపల్లవి అను విభాగములు నుండును దీని యందుగల మాతువు, స్వరసాహిత్య యుతమగు జతులు గలదిగా నుండును రచనకర్తలు పల్లవి శేషయ్యర్ మొదలగువారు. కొన్ని తిల్లానలకు చరణము కూడ గలిగియుండును.

**వెంకటమఖియొక్క మేళకర్తరాగపద్ధతి** :— సప్తస్వరములు ప్రకృతి వికృతి భేదములచే యేర్పడు 16 స్వరములకు వరుసగా సర-రి-గ గు-గి-గు-మ-మి-ప-ద-ది ధ-ధు-న-ను-యను సంకేతాక్షరములను కల్పించి యున్నారు. ఇట్టి సంకేతాక్షరములైన ప్రకృతి వికృతి భేదముల మార్పుల వలననే మేళకర్తలు 72 గా యేర్పడుచున్న వివరములను ఈ క్రింద తెలుపబడుచున్నవి.

సప్తస్వర సంకేతము లనబడు స–రి–గ–మ ప–ధ ని; యను యేడక్షరములును రెండు భాగములుగ భాగింపబడి అందు, స–రి గ–మ, యను మొదటి భాగమునకు పూర్వాంగమనియు, ప ధ–ని– యను రెండవ భాగమునకు ఉత్తరాంగమనియు, జెప్పబడును. పూర్వాంగమగు, స రి–గమ–లోని ప్రకృతి (శుద్ధ) వికృతి భేదములలో శుద్ధస్వరములగు, షడ్జ, శుద్ధ ఋషభ, శుద్ధ గాంధార, శుద్ధ మధ్యమములును, ఉత్తరాంగమగు ప–ధ–ని లోని ప్రకృతి (శుద్ధ) వికృతి భేదములలో శుద్ధస్వరములగు పంచమ, శుద్ధ ధైవత, శుద్ధనిషాదములును చేరి యేర్పడునట్టి శుద్ధస్వర సప్తకము వలన గలుగునది యొక మేళమగును ఇదే విధముగ పూర్వాంగముయొక్క శుద్ధస్వరములచే ఉత్తరాంగముయొక్క శుద్ధవికృతి స్వరములను ప్రస్తరించిన ఆరు మేళములగు విధమును వెంకటమఖివారి సంకేతాక్షరములతో యీ క్రింద దెలుపబడుచున్నది.

ఉత్తరాంగము - పూర్వాంగము

| | | | | |
|---|---|---|---|---|
| | ప ధ న | | 1 సరగమ ప ధ న | యీ ఆరుమేళములును |
| | ప ధ ని | | 2 సరగమ ప ధ ని | సరగమ యనుపూర్వాం |
| 1 సరగమ | ప ద ను | అనగా | 3 సరగమ ప ధ ను | గముచే ఉత్త రాంగ |
| | ప ది ని | | 4 సరగమ ప ధి ని | మును ప్రస్తరించగా |
| | ప ధి ను | | 5 సరగమ ప ధి ను | యేర్పడునవి. |
| | ప ధ ను | | 6 సరగమ ప ధ ను | |

పైని దెలుపబడిన విధము అనగా

| | | | | |
|---|---|---|---|---|
| 1. సరగమ | యను పూర్వాంగభేదముచే | ఉత్తరాంగభేదముల ప్రస్తరించిన | 6 | మేళములును |
| 2. సరగిమ | .... | .... | 6 | ,, |
| 3. సరగుమ | .... | .... | 6 | ,, |
| 4. సరిగిమ | .... | .... | 6 | ,, |
| 5. సరిగుమ | .... | .... | 6 | ,, |
| 6. సరుగుమ | .... | .... | 6 | ,, |

యేర్పడుచున్నవి. అనగా ఒక్కొక్క పూర్వాంగ భేదమునకు 6 మేళకర్తల వంతున 6 పూర్వాంగ భేదములకు 6 × 6 = 36 మేళములు.

మ. అను శుద్ధమధ్యమ ప్రస్తారముచే గలిగెను. వీనినే పూర్వమేళము లనబడును. ఇదేవిధమున పై 36 మేళములును, మి – అను ప్రతిమధ్యమ ప్రస్తారముచే మరియొక 36 మేళములు గలిగెను. వీనినే ఉత్తరమేళము లందురు

గనుక, మ - మి - యను శుదమధ్యమ, ప్రతిమధ్యమ ప్రస్తారములచే 36 × 2 = 72 మేళములు యేర్పడుచున్నవనియు నింతకంటె హెచ్చింపను. తగ్గింపను కైలాస పతికైనను సాధ్యముకాదనియు వెంకటమఖి చెప్పియున్నాడు. ఇదే వారి మేళకర్తరాగములపద్ధతి. మరియు, వెంకటమఖి సంకేతాక్షరములలో స - ప = షడ్జపంచమము లనియు, ర - రి - రు = ఋషభములోని 1, 2, 3, భేదములనియు గ - గి - గు = గాంధారములోని 1, 2, 3 భేదములనియు మ మి = మధ్యమములోని 1, 2 భేదములనియు, ధ - ధి - ధు = దైవతములోని 1, 2, 3 భేదములనియు, న - ని - ను = నిషాదములోని 1, 2, 3 భేదములనియు, గ్రహించునది.

## 72 మేళకర్త రాగములకు, 12 చక్రములకున్నూ
## శ్రీ వెంకటమఖి పెట్టిన నామములు

1. కనకాంబరి, 2. పేనద్యుతీ, 3. గానసామవరాళి, 4. భానుమతి 5. మనోరంజనీ, 6. తనుకీర్తి 7. సేనాగ్రణీ, 8. జనతోడి, 9. ధునిభిన్నషడ్జము 10. నటాభరణము, 11. కోకిలరవము, 12. రూపవతీ, 13. గేయహెజ్జజ్జి. 14. వాటీవసంతభైరవి. 15. మాయామాళవగౌళ, 16. తోయవేగవాహినీ, 17. ఛాయావతీ, 18. జయశుద్ధమాళవి, 19. ఝంకారభ్రమరి, 20. నారీరీతిగౌళా, 21. కిరణావళి, 22. శ్రీరాగము, 23. గౌరీవేలావలీ, 24 వీరవసంతము, 25. వరావతీ, 26. తరంగిణీ, 27. సౌరసేనా. 28. హరికేదారగౌళ, 29. ధీరశంకరాభరణము, 30. నాగాభరణము, 31. కలావతీ, 32. రాగచూడామణీ, 33. గంగాతరంగిణి, 34. భోగచ్ఛాయానాటా, 35 శైలదేశాక్షి, 36 చలనాటా, 37. సౌగంధినీ, 38. జగన్మోహనము 39. ధాలివరాళి, 40. నభోమణి, 41. కుంభినీ, 42. రవిక్రియా, 43. గీర్వాణి, 44. భవానీ, 45. శివపంతువరాళి, 46. స్తవరాజము, 47. సౌవీరము, 48. జీవంతినీ, 49. ధవళాంగము, 50. నామదేశి, 51. కాశీరామక్రియా, 52. రమామనోహరి, 53. గమనక్రియా, 54. వంశవతీ, 55. శ్యామలా, 56. చామరము, 57. సుమద్యుతి, 58. దేశిసింహారవము, 59. ధామవతి, 60. నిషదము, 61. కుంతలము, 62. రతిప్రియా, 63. గీతప్రియా, 64. భూషావతి, 65. శాంతకల్యాణి, 66. చతురంగిణి, 67. సంతానమంజరి, 68. జ్యోతిరాగము, 69. ధౌతపంచమము, 70. నాసామణి, 71. కుసుమాకరము 72. రసమంజరి — ఒక్కొక్క చక్రమునకు 5 రాగముల చొప్పున పండ్రెండు

చక్రముల పేర్లు ఈ క్రింద నిమిడియున్నవి. 1. ఇందు 2. నేత్ర 3. అగ్ని 4. వేద 5. బాణ 6. ఋతు 7. ఋషి 8. వసు 9. బ్రహ్మ 10. ది 11. రుద్ర 12. ఆదిత్య.

# గ్రామఫోన్, రేడియో

గ్రామఫోను, రేడియోలు మానవలోకమునకు ఆధునికశాస్త్రజ్ఞుల రెండు కానుకలు.

గ్రామఫోనుద్వారా "రికార్డు" చేయబడిన సంగీతమును ఎన్నిసార్లైనను వినవచ్చును. రేడియో ద్వారా వేలకొలది మైళ్ళదూరమున పాడు సంగీతమును కూడ వినగలుగుచున్నాము.

1. గ్రామఫోను రికార్డుల శబ్దగ్రహణ పద్ధతి చాల చిక్కైనది. శబ్దగ్రహణ యంత్రమున కొకప్రక్క "మైక్రోఫోను" ఉండును. అది ఆగదిలో పాడబడుచున్న సంగీతమును గ్రహించును. యంత్రమునకు రెండవప్రక్క ఒక సూది ఉండును ఆ సూది మైనపు ప్లేటుమీద ఈ శబ్దతరంగములను (రికార్డు) ఎక్కించును.

ఈ మైనపు ప్లేటునుండి "నెగటివ్" లు తీసివానినుండి గ్రామఫోను రికార్డుల తయారుచేసెదరు.

గ్రామఫోను రికార్డుల ద్వారా గొప్ప గొప్ప పాటకుల గానమును వారు మరణించిన తరువాతగూడ వినగలుగుచున్నాము. అమూల్యమైన సంగీతమును ఈ విధముగ మనము భద్రపరచుకొనగలము.

2. రేడియో "బ్రాడ్ కాస్టింగుస్టేషను" లలో శబ్దము బయటికి పోవ వీలులేని గదులలో సంగీతము పాడబడును. మైక్రోఫోనుముందర పాడబడిన సంగీతము "ఈథరు" ద్వారా విద్యుత్తరంగముల రూపమున కొనిపోబడును. "రిసీవింగుసెట్లు" ఆ విద్యుత్తరంగముల నాకర్షించి మరల శబ్దతరంగములుగ మార్చును. ప్రతి రేడియో స్టేషనుకు "వేవ్‌లెంగ్తు" అనునది ఉండును. ఈరిసీవింగ్ సెట్టును మనము ఏ స్టేషనులోని సంగీతము వినదలచిన ఆ స్టేషను వేవ్‌లెంగ్తుకు సరిచేసికొనిన యెడల ఆ స్టేషనులోని సంగీతము మనము వినవచ్చును.

## గానసభామందిర లక్షణములు

1. గానసభామందిరము దీర్ఘచతురస్రాకారముగానుండి సర్వత్ర శబ్దము ఒకే మాదిరిగాను, స్పష్టముగాను వినిపించవలెను. 2. వెలుపలి శబ్దము లోనికిగాని, లోని శబ్దము వెలుపలికిగాని రాకుండునట్లు మందిరపుగోడలు శబ్దపోషకములతో నమర్చవలెను. 3 ఎటనుండి విన్నను ప్రతిధ్వని లేక ద్రుతకాలమందలి గానము కూడ స్పష్టముగా వినిపింపవలెను. 4. తంత్రీవాద్య ధ్వనిగాని, గాయకుని గాత్ర ధ్వనిగాని హెచ్చు తగ్గులు లేక సర్వత్ర నిజనాదము ఒకే మాదిరి వినిపింపవలెను. 5. శ్రుతిభేదముల వలన ప్రతిధ్వని కల్పింపబడనిదై యుండవలెను. 6. ఒక మాటకు మఱియొకమాటకు మధ్య ధ్వనిసంఘర్షణ జరుగకుండునట్లు ఉచ్చరింప వీలుగా నుండవలను.

## గాయకగుణములు - గాయకదోషములు

1. గాయకుడు పాడునప్పుడు పదములు మఱచి తికమకపడక మంచి జ్ఞాపకశక్తి కల్గి యుండవలెను. 2. ప్రతిరచనలోని భావార్థములు బాగుగా తెలిసి యుండవలెను. 3. భావానుభూతినొంది తదేక చిత్తుడై పాడుచు ముఖతః కొంత భావమును ప్రకటించవలెను. 4. స్వర, రాగ, తాళ జ్ఞానములు గల్గి తన కంఠ ధ్వని శ్రుతిలీనమైనదా, లేదా అను సంగతిని తరచు గమనించుచుండవలెను. 5. తన శారీరము 2½ స్థాయిలవరకు సంచారము చేయునట్లు అలవరచుకొనవలెను. 6. ఎట్టి సమయములందును శారీరము వెలితిపడకుండునట్లు చూచుకొనవలెను. 7. గమకములు వరికములు మొదలైనవి సులభముగ పలుకునట్లు అభ్యసింపవలెను. 8 మంచి కల్పనా సామర్థ్యము కలిగి యుండవలెను. ఇది ఎక్కువ అభ్యాసమువల్లను, వినికిడివల్లను అలవడును. రాగాలాపనయందు, స్వరకల్పనయందు, పునరుక్తి రాకుండునట్లు చూడవలెను. 9. అలసటలేక, దమ్ముపట్టి సుఖముగా పాడవలెను. 10. శ్రోతల ముఖచిహ్నములను గమనించుచు, ఎట్లు పాడిన వారి కుత్సాహకరముగ నుండునో అట్టి గ్రహణ సామర్థ్యమును కల్గి యుండవలెను. 11. గానసభలందు తమ రచనలను తగిన క్రమపద్ధతిని పాడవలెను. 12. రచనాభావము ననుసరించి హెచ్చుతగ్గు స్థాయిలలో పాడవలెను. 13. గాయకుడు సభావేదికపై ప్రక్కవాద్యములతో క్రమపద్ధతిని కూర్చుండుట, సమయోచితముగ వారిని ప్రోత్సహించుట, ఒకటి రెండుసార్లు వారి వాద్యకౌశలమును వెల్లడించుట కవకాశమిచ్చుట మొదలగు కచ్చేరిధర్మములను చక్కగా నిర్వహింపవలెను. 14. సభావేదికపై తాను పాడునపుడుగాని, ప్రక్కవాద్యములు వాయించునపుడుగాని తలత్రిప్పుట, ఊపుట మొదలగు వికారచేష్టలు ఏ విధముగను చేయరాదు. 15. లలితముగను, బిగ్గఱగనుండునట్లును శారీరము నుపయోగించి పాడవలెను. 16. సభావేదికపై పద్మాసనస్థుడై కూర్చుండవలెను

## గాయకుడు గమనింపదగిన కొన్ని దోషములు

1. పెద్దగా నోరు తెరచిగాని, కీచుగాను, వణుకు కంఠముతో గాని పాడుట 2. ఆకిలించియో, పండ్లు బిగించియో, పరధ్యానముగనో పాడుట 3. శ్రుతి విరుద్ధముగా స్వరస్థానమును వదలి పాడుట 4. తాళబద్ధము గాకుండ రచన లోకమాదిరి నడకలో పాడుచు, మరొక రీతిగా తాళము లెంచుట 5. కన్నులు మూసికొని యలసినట్లు పాడుట 6. అసహ్యకరముగను, గట్టిగను పాడుట. 7. రసవంతముగాక, నిరుత్సాహముగను, ముక్కుతోను పాడుట 8. మనోధర్మ సంగీతము పాడుచు కల్పనా సామర్థ్యము లేకుండుట 9. సాహిత్య పదముల తప్పుగా నుచ్చరించుట, మొదలగునవి గాయకదోషము లనబడును.

## సంగీత ప్రశ్నోత్తరములు

1. సంగీత మనగ నేమి?

సంగీత మనగా, గీతము, వాయిద్యము, నృత్తము, అను నీ మూటి చేరిక సంగీత మనబడును. మఱియు, స్వరరాగ, తాళముల చేరికయు, సంగీత మనబడును.

2. సంగీతము ఎన్ని విధములు? మార్గము, దేశి అని సంగీతము రెండు విధములు?

3. మార్గ దేశి సంగీతమునకు గల బేదమేమి?

ఈశ్వర ప్రణీతమైన సంగీతము మార్గమనబడును. ఆ యా దేశములయందు వాడుక గలిగి మనోహరముగా నుండు సంగీతము దేశియనంబడును.

4 నాదము ఎట్లు గలిగెను?

ఆత్మ, మనస్సు, అగ్ని, వాయువు, అను నీనాలుగింటివలన నాదముబుట్టెను.

5. అహత, అనాహత నాదమునకు గల బేదమేమి?

అహతనాదమనగా శ్రుత్యాదిముఖముగా జనరంజనము జేయునది అనాహత నాదమనగా తన చిత్తమున ఒక్కొక్కనికె తెలియదగినది

6 శ్రుతియనగా నేమి?

స్వరారంభకావయవ ధ్వనివిశేషము శ్రుతి యనంబడును.

7. శ్రుతి ఎన్ని జాతులు గలది ? అది ఎన్ని భేదము లగును ?

దీప్త, ఆయత, కరుణ, మృదు, మధ్య అని శ్రుతి ఐదుజాతులు గలిగి 22 భేదము లగుచున్నది.

8. షడ్జాది స్వరములకు నియతశ్రుతు లెవ్వి ?

చందోవతి, రతిక, క్రోధి, మార్జని, ఆలాపిని, రమ్యక్షోభిణి అనునవి నియంశ్రుతులు.

9. శుద్ధవికృత స్వరములకు గల భేదమేమి ?

నియమితములైన శ్రుతులతోగూడుకొన్న స్వరములు శుద్ధము లనబడును. నియతములకు హెచ్చుగాని తక్కువగాని అయిన స్వరములు వికృతము లనబడును.

10. సప్తస్వరములలో వికృతిని పొందని స్వరము లెవ్వి ?

షడ్జమము, శుద్ధరిషభము, అంతరగాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, శుద్ధధైవతము, కాకలి నిషాదము, అనునవి వికృతిని పొందని స్వరములు.

11. స్వరశబ్దానకు అర్థమేమి ?

(స్వ) స్వకియాముగా (ర) రంజించునది గానస్వరమని చెప్పబడెను.

12. స్వరమనగా నేమి ?

శృతులు విడివిడిగాను వ్యక్తముగాను పలుకవు. కనుక వ్యక్తముగ వినదగివదియును యింపుగలదియునుగా నుండునటుల పూర్వులు శృతులను పంచి, రంజనము గల అక్షరములతో నీ శృతులను జేర్చి పలికింపబడి యుండుటయే స్వరమనబడును. ఇట్టివి సప్తస్వగములు.

13. స్వరములు ఎన్ని విధములు ? శుద్ధవికృతము లని రెండు విధములు.

14. ఆరోహణ అవరోహణమునకు గల బేదమేమి ?

స్వరములను క్రమముగా హెచ్చుచూ బోవునది ఆరోహణ మనియు, అట్లే తగ్గుచూ వచ్చునది అవరోహణ మనియు చెప్పబడును.

15 గ్రామబేదము లనగా నేమి ? గ్రామబేదములనగా పాడుటకు శ్రుతి గూర్చుకొనుట

16. గ్రామము లెన్ని విధములు ?

షడ్జగ్రామము, మధ్యమగ్రామము, గాన్ధారగ్రామము అని మూడువిధములు

17 షడ్జగ్రామ మనగా నేమి?

మంద్రముయొక్క షడ్జస్థానమును ఆధార శ్రుతిగా నేర్పరచుకొని శ్రుతి గూర్చుకొనుట.

18. మధ్యమగ్రామ మనగా నేమి?

మంద్రషడ్జముయొక్క మధ్యమ స్వరమువఱకు పోయి, ఆ మధ్యమ స్వరమును ఆధారషడ్జముగా నేర్పఱచుకొని శ్రుతి గూర్చుకొనుట.

19. గాన్ధార గ్రామమనగా ఎట్టిది?

మధ్యమగ్రామముయొక్క షడ్జస్థానము మొదలు ఒక స్థాయి ఆరోహణముగా పోయి, దానిపైనున్న గాన్ధారస్వరమును ఆధారషడ్జముగా శ్రుతిని గూర్చుకొనుట

20. రాగమనగా నేమి?

స్వరవర్ణములచే అలంకరింపబడినదై జనుల చిత్తమునకు రంజకమైన ధ్వని విశేషము రాగ మనబడును.

21. రాగము ఎన్ని విధములు గలది? అవి ఎన్ని బేదము లగుచున్నవి?

షాడవము, ఔడవము, సంపూర్ణవము అని రాగములు మూడువిధములు అది ఒక్కొక్కటి శుద్ధము, ఛాయాలగము, మిశ్రము అని మూడుభేదములగుచున్నవి.

22. షాడవ ఔడవ సంపూర్ణమునకు గల భేదమేమి?

షాడవము 6 స్వరములును, ఔడవము 5 స్వరములును, సంపూర్ణము 7 స్వరములును గలిగియుండును.

23. సంపూర్ణస్వరమునందు గలిగిన ఔడవభేదములు ఎన్ని?

సంపూర్ణ స్వరమునందు గలిగిన ఔడవభేదములు పదిహేను.

24. ఆరోహణమునందు ఆఱును అవరోహణములో సప్తస్వరములుండు దాని పేరేమి?

ఆరోహణమునందు ఆఱు స్వరములును, అవరోహణమునందు యేడు స్వరములుండిన వానిని షాడవ సంపూర్ణరాగమని పేరు.

25. స్థాయి అనగా నేమి?

షడ్జమము మొదలు పై షడ్జమము నందుట స్థాయి యనంబడును.

26. మేళకర్త అనగా నేమి? అవి యెన్ని గలవు?

సంపూర్ణస్వరములుగల జనకరాగములకు మేళకర్తలని పేరు అవి 72 గలవు

27. డెబ్బదిరెండు మేళకర్తలకు చక్రము లెన్ని? చక్రమొక్కంటికి రాగము లెన్ని? చక్రమొక్కంటికి ఆఱేసి రాగముల చొప్పున 72 మేళకర్తలకు 12 చక్రములు గలవు.

28. సంగతి యనగా నేమి?

సంగీత రచనయొక్క భాగములందు గాని పదజాలమునందుగాని, రంజకము కొరకు రాగతాళము లనుసరించి భావసంపత్తితో పాడబడు హెచ్చుతగ్గుల మార్పుగలది

29. జన్యరాగము లనగా నేమి?

మేళకర్తల వలన బుట్టిన ఔడవషాడవాది రాగములకు జన్యరాగములని పేరు

30. మధ్యమము ఎన్ని భేదములు గలది?

శుద్ధమధ్యమము, ప్రతిమధ్యమము అని రెండు భేదములు గలది.

31. రాగాంగము లెన్ని భేదములు గలవు?

రాగాంగము, ఉపాంగము, క్రియాంగము, దేశాంగము అని నాలుగు భేదములు గలవు

32. రాగాంగ మనగా నేమి?

రాగాంగ మనగా సంపూర్ణములైన మేళకర్త రాగము. (దీనికే జనకరాగమని పేరు.)

33. ఉపాంగ మనగా నేమి?

మేళకర్తలవలన ఔడవ షాడవాది వర్జములచే బుట్టిన రాగములు. (రాగాంగ రాగమునకు స్వంత పుత్రుని బోలినదై యున్నది.)

34. క్రియాంగ మనగా నేమి?

రాగస్వరములను వక్రముచేయగా బుట్టిన రాగములు.

35. దేశాంగ మనగా నేమి?

రెండేసి రాగములను గలుపుటవలన బుట్టిన రాగములు.

36. రాగస్వరూపము దేనివలన ఏర్పడు చున్నది?

న్యాసము, అంశము, గ్రహము అను నీ మూటివలన రాగస్వరూపము ఏర్పడు చున్నది.

37. న్యాసము అనగా నేమి?

ఒక్కొక్క రాగమును ఆలాపించునపుడు సంగతి విన్యాసముయొక్క చివర స్వరముమీద నిలుపుచుండునది న్యాసస్వర మనబడును.

38 ప్రత్యాహత మనగా నేమి ?

అవరోహణ జంటస్వరములలో రెండవ స్వరమును కొట్టి దాని మీది స్వరము యొక్క ఛాయను రప్పించుట

39. అంశస్వర మనగా నేమి ?

ఆయా రాగములలో సంగతి వేసి పాడునపుడు విశేషముగ ఆ స్వరమునే మాటి మాటికి ప్రయోగించునది అంశస్వర మనబడును.

40. గ్రహస్వర (లేక ఎడుప్పు) మనగా నేమి ?

రాగము నారంభించు నపుడేమి మధ్య మధ్య సంగతి నారంభించునపుడేమి ఆ స్వరములోనే యారంభించునది గ్రహస్వర (లేక ఎడుప్పు) మనబడును.

41. సమఎడుప్పు అనగా నేమి ?

ఒక పాటలోని పల్లవినిగాని వేఱే యితర భాగమునుగాని తాళమునందు మొదటి దెబ్బమీద ప్రారంభించునది.

42. వాదిస్వర మనగా నేమి ?

ఒక రాగమునందు గల జీవస్వరమును బోలి మాటి మాటికి నుపయోగింప బడు స్వరము.

43. సంవాది స్వర మనగా నేమి ?

రెండు స్వరములు, మధ్య ఎనిమిది లేక పండ్రెండు శృతులుండిన అట్టి రెండు స్వరములు ఒకటి కొకటి సంవాదు లనబడును.

44. కంపితము అనగా నేమి ?

ఒక స్వరమును ఒక అక్షరకాలము కదలించి దానికి సమీపమునందు గల మీది స్వరముయొక్క ఛాయను రానటుల జేయుట.

45. నాదము అనగా నేమి ?

సంగీతధ్వని నా, ద యను రెండక్షరములలో, నకారము ప్రాణమనియు, దకారము అగ్ని యనియు సంజ్ఞ గావున నట్టి ప్రాణాగ్నుల సంయోగము వలన యేర్పడు ధ్వని.

46 గమకము అనగా నేమి ?

మనదేశ సంగీతములో నుపయోగింపబడు రకరకములగు అందములు, కదలికలు, అలంకారములు మొదలైనవి, వినువారి కింపుగలుగు, ఆకర్షణలకు అర్థమిచ్చు పదము

47. తాళమనగా నేమి ?
సంగీతకాలమును దెలిసికొనుటకు నుపయోగించు కొలత.

48 జతి యనగా నేమి ?
తక తరి కిట నక-తధిం-గిణ తొం అను తాళ ప్రత్యయములు గల రచనకు నామము.

49. గతి యనగా నేమి ?
తాళమునకు ఆధారముగనుండి లీనమై నిర్ణీత సమయములందు గల్గు ధ్వని.

50. ప్లుతము అనగా నేమి ?
ఎడమ చేతిమీద కుడిచేతితో కొట్టి మూడక్షర కాలములు ప్రేళ్ళను యెంచి నాల్గక్షరకాలములు ఎడమచేతిచుట్టు కుడిచేతిని త్రిప్పి నాల్గక్షరకాలములు కుడిచేతిని కుడివైపుక్రింద విడుచుట.

51. శుద్ధ మధ్యమ మేళకర్తలెన్ని ? ప్రతి మధ్యమ మేళకర్తలెన్ని ?
స్వరములయందు భేదముగలదా ?
శుద్ధ మధ్యమ మేళకర్తలు 36 న్నూ ప్రతి మధ్యమ మేళకర్తలు 36 న్నూ గలవు స్వరములకు భేదముగలదు.

52. వికృతిని పొందని శుద్ధస్వరములు గల రాగమేది ?
వికృతి భేదములేని శుద్ధస్వర రాగము మాయామాళవగౌళ

53 తాళశబ్దమునకు వ్యుత్పత్తి ఎట్లు ? అది ఎన్నివిధములు ?
తః ప్రతిష్ఠాయాం అను ధాతువులను, కరతలద్వయ సంయోగము వలనను, కాలము, క్రియ మానము అను ఈమూటి చేరికవలనను, ఇన్ని విధముల చేత తాళశబ్దమునకు వ్యుత్పత్తి గలుగుచున్నది.

54. తాళమునకు ప్రాణము లెన్ని ? అవి ఎవ్వి ?
తాళమునకు ప్రాణములు పది. అవి కాలము, మార్గము, క్రియ, అంగము, గ్రహము, జాతి, కళ, లయ, యతి, ప్రస్తారము అనునవి.

55. ఘాత అనగా నేమి ?
ఘాతఅనగా చేతితో కొట్టేడి దెబ్బకు పేరు.

56. సంయోగ వియోగములకు గల భేదమేమి ?
రెండు హస్తములచేత ఘాతవేయుట సంయోగ మనబడును.
ఆ రెండు హస్తములు విడదీయుట వియోగ మనబడును.

57. తాళము ఎన్ని విధములు ?
మార్గము, దేశి అని రెండు విధములు.

58. మార్గతాళము లెవ్వి ? దేశియతాళము లెవ్వి ?
ఈశ్వర ప్రణీతమైనటువంటి చంచత్పుట, చాదత్పుట, షట్పితాపుత్రిక, సంపద్వేష్టిక, ఉద్ఘట్టములను పంచతాళములు, మార్గతాళములు, తదితరములు దేశియ తాళము లనబడును.

59. తాళమునకు గల జాతులెవ్వి ?
చతురశ్ర, తిశ్ర, మిశ్ర, ఖండ, సంకీర్ణములను నవి తాళజాతులు.

60. సంకీర్ణజాతి ఎన్ని అక్షరములు గలది ?
9 అక్షరములు గలది సంకీర్ణజాతి యనబడును.

61. మిశ్రజాతి ఎట్లేర్పడినది ?
చతురశ్రము, కలసి మిశ్రజాతి అయినది.

62. తాళాంగము లెన్ని ? అవి యెవ్వి ?
తాళాంగము లాఱు. అవి అనుద్రుతము, ద్రుతము, లఘువు, గురువు, ప్లుతము, కాకపాదము అనునవి.

63. జాతిభేద మగునట్టి అంగ మెద్ది ?
లఘువు మాత్రమే జాతిబేదమగునట్టి అంగము.

64. అంగమనగా నేమి ?
అంగమనగా తాళసంఖ్యను గుర్తెఱుంగుటకు చిహ్నమయిన సంజ్ఞ. అంగమనబడును.

65. ధ్రువతాళము ఎన్ని అంగములు గలది ?
ధ్రువతాళము నాలుగు అంగములు గలది.

66. అనుధ్రుతమునకు ఎన్ని పేళ్లు గలవు ?
అర్ధచంద్రము, అవ్యక్తము, అనునాశికము, వ్యంజనము. విరామము అనునవి అను ధ్రుతమునకు పేళ్ళు.

67. ఏయే అంగములచేత ఝంపెతాళ మనబడును ?
లఘువు, అనుధ్రుతము, ధ్రుతము అను నీ మూడు అంగములచేత ఝంపెతాళ మనబడును

68. త్రిశ్రజాతి ధ్రువతాళము ఎన్ని అక్షరములు గలది?
త్రిశ్రజాతి ధ్రువతాళము 11 అక్షరములు గలది.

69. మాత్ర అనగా నేమి? లఘువుకే మాత్ర అని పేరు.

70. తాళమార్గము లెన్ని విధములు?
దక్షిణము, వార్తికము, చిత్రము, చిత్రతమము, చిత్రతరము, అతిచిత్రతరము అని తాళమార్గములు ఆఱు విధములు.

71. మార్గము లనగా నేమి?
తాళాక్షరముయొక్క అక్షరము మొదలు మఱియొక అక్షరమువఱకు నడిచెడి కాలదీర్ఘములకు మార్గము లనఁబడును.

72. దక్షిణమార్గము ఎన్ని మాత్రలచే నడచును?
తాళాక్షరముయొక్క ఒక్కొక్క యక్షరమునకు ఎనిమిదేసి మాత్రలు నడచునది దక్షిణమార్గ మనబడును.

73. తాళక్రియలు ఎన్ని విధములు? మార్గక్రియలని, దేశ్యక్రియలని రెండు విధములు.

74. క్రియలనగా నేమి? చేతితో వేసెడి అంగసంజ్ఞలకు క్రియ లనబడును?

75. కాకపాదము ఏయే క్రియలచేత వాడవలెను?
సర్పిణి, క్రిష్య, పతాక, పతిత అను నీ నాలుగు నిశ్శబ్ద క్రియలచేత వాడవలయును.

76. అతీత అనాగత గ్రహమునకు గల భేదమేమి?
గీతము నడచిన పిమ్మట తాళము నడచునది అతీత మనబడును. తాళము నడచిన పిమ్మట గీతము నడచునది అనాగత మనబడును.

77. లయ అనగా నేమి? తాళము నడుమ నడచెడి కాలము లయ యనబడును.

78. లయ ఎన్ని విధములు? అందు ధ్రుతలయ ఎట్లగుచున్నది?
ద్రుతలయ, మధ్యలయ, విళంబితలయ అని మూడు విధములు. ద్రుతలయ అనగా ఎంత త్వరగా పాడదగునో అట్లు తాళము వేసికొని పాడుట.

79. మధ్యలయ ఎట్లుండునది?
ద్రుతలయ రెట్టింపు విళంబముగా తాళము వేసికొని పాడునది మధ్యలయ యనబడును.

80. విళంబితలయకు గల భేదమేమి ?

మధ్యలయ కంటె రెట్టింపు విళంబముగా తాళము వేసికొని పాడునది విళంబిత లయ యనబడును.

81. యతి యనగా నేమి ?

తాళాంగములుండు రీతినిబట్టి ఏర్పడుదానికి యతి అనబడును.

82. సమయతి యెట్లుండును ?

అనుద్రుత, ద్రుత, గురుప్లుతములలో ఎవ్వియైనను సరే; సమాన జాతీయములగు అంగములు గలది సమయతి యనంబడును.

83. ప్రస్తార మనగా నేమి ?

ఒక సంఖ్యగల స్వరమునుగాని, తాళాంగమునుగాని పైన వ్రాసి ఆ సంఖ్యకు సమానమగు నితరస్వరములచే రూపభేదము చేయునది ప్రస్తార మనబడును.

84. కాలము లెన్ని ? ఆఱవకాలము ఎన్ని అక్షరములచే నడచును ?

కాలములు ఆఱు. ప్రథమ, ద్వితీయ, తృతీయ వగైరా ఆఱవ కాలమున 32 అక్షరములచే నడచును.

85. అవృత్త మనగా నేమి ? తాళముయొక్క సంపూర్తికి అవృత్తమని పేరు.

86. తాళోదాత్తమనగా నేమి ?

తాళఘాత యేస్వరముమీద బడుచున్నదో అట్టి స్వరమునకు తాళోదాత్తమని పేరు.

87. స్వరోదాత్త మనగా నేమి ?

తాళఘాతబడిన స్వరములు తప్ప మరి యే స్వరమునైనను అదిమి యుచ్చరించుదానికి స్వరోదాత్తమని పేరు.

88. దేశాదితాళము అనగా నేమి ?

ఇది ఒక విసర్జితము, మూడు దెబ్బలు గలది. ఈ తాళమునకు నడక నెమ్మదిగా నుండును. విసర్జితములో ముప్పాతికె అక్షరకాలము విశ్రాంతి అయిన పిమ్మట పాట ప్రారంభింపబడును.

89. మధ్యాది తాళము అనగా నేమి ?

దేశాదితాళమువలె ఒక విసర్జితము, మూడు దెబ్బలుండునుగాని తాళము నడక అంత నెమ్మదిగా నుండదు. ఇందు విసర్జితములో అర అక్షర కాలము విశ్రాంతియైన తరువాత పాట ప్రారంభింపబడును.

90. **చాపుతాళ మనగా నేమి? అది ఎన్ని విధములు? అవి ఏవి?**

సంగీతముయొక్క కాలపరిమాణమును దెలియజేయు నొక విధమగు కొలత. అవి మూడువిధములుగా నుండును. (1) మిశ్రచాపు (లేక చాపు). మొదటి దెబ్బకు మూడు అక్షరముల కాలమును, రెండవ దెబ్బకు నాల్గు అక్షరముల కాలమును గలిగినది. (2) ఖండచాపు మొదటి దెబ్బకు రెండక్షరముల కాలమును, రెండవ దెబ్బకు మూడక్షరముల కాలమును గలిగినది. (3) త్రిశ్ర చాపు మొదటి దెబ్బకు ఒక అక్షరకాలమును, రెండవ దెబ్బకు రెండు అక్షరముల కాలమును గలిగినది.

91. **జారు అనగా నేమి?**

జారు అనగా క్రిందినుండి పైకిగాని, పైనుండి క్రిందికి గాని, ఒక స్వరము నుండి మఱికొన్ని స్వరములవరకు ఈడ్చుట.

92. **వఱయికు అనగా నేమి?**

వఱయికు అనగా ఒక స్వరము మొదలు దానిపై స్వరమువఱకు ఊగించుట.

93. **అన్యస్వరమనగా నేమి?**

మేళకర్తరాగమునకు యేర్పర్చిన స్వరమును విడిచి ఇతర రాగస్వరము ఆ రాగములో యుపయోగించుట. (ఉదాహరణము) కాంభోజిరాగము :—
స ని ప ధ స అను ప్రయోగములో దానికిగల కైశికి నిషాదమును, కాకలీ నిషాదముగా ఉపయోగించుట.

94. **పూర్వాంగ మనగా నేమి?** స రి గ మ

95. **ఉత్తరాంగ మనగా నేమి?** ప ధ ని

96. **పూర్వమేళము లనగా నేమి?**

శుద్ధమధ్యమ ప్రస్తారముచే పూర్వమేళము లనబడును.

97. **ఉత్తరమేళములనగా నేమి?**

ప్రతి మధ్యమ ప్రస్తారములచే ఉత్తరమేళము లనబడును.

98. **ఘనరాగమనగా నేమి?**

ఇది ఘనమైన నాభితానముగా గానక్రియలను చేయదగినది. శౌర్య వీరోత్సాహములు గల పురుషుని బోలినదై యున్నది.

99. **రక్తిరాగమనగా నేమి?**

ఇది వినువారి చిత్తమును రంజింపచేయునది. దీనిని నయరాగము, మార్గ రాగము అని యందురు. ఇది సొంపు, ఇంపులుగల మాటలచే చిత్తమును రంజించి మోహింపజేయు స్త్రీలను బోలినదై యున్నది.

100. దేశీయరాగ మనగా నేమి ?

ఇది ఉత్తరదేశమునుండి వచ్చినదగుటచే ఔత్తరరాగమని చెప్పుదురు. మరియు రంజనముచేయు స్వభావముగలది. ఇంపుగల మాటలచే మనస్సును కరిగించి మోహింపజేయగల భోగస్త్రీలను బోలినదై యున్నది.

101. భాషాంగరాగ మనగా నేమి ?

ఇది ఉపాంగరాగముగా నుండియు అన్యరాగాంగ రాగ శుద్ధవికృతి స్వరములలో నేవైన ఒకటిలేక రెండు స్వరములను గొనియుండును. ఈ రాగము రాగాంగరాగమునకు స్వీకరించిన యితర స్త్రీపుత్రుని బోలినదై యున్నది.

102. వక్రరాగమనగా నేమి ?

ఈ రాగము, ఆరోహణ మార్గమునగానీ, అవరోహణ మార్గమునగానీ, లేదా రెంటి మార్గములలోగాని, వక్రముగా, వంకరటెంకరగా, క్రమాపూర్ణమై యుండును. ఉదాహరణము శ్రీరాగము.

103. స్వరస్థాన మనగా నేమి ?

శబ్దార్థమును బట్టి స్వరస్థానమనగా స్వరము యొక్క స్థానము (ఉత్పత్తి స్థానము) వ్రేళ్ళు వేయుటకు అనువగు తంత్రులుగల జంత్రములలో, స్వరము తంత్రిమీది రేఖాగణితమందలి కేంద్రబిందువును తెలియజేయును. ఇదియే వ్రేలు వేసినప్పుడు కావలసిన ప్రత్యేక స్వరమును ధ్వనింపజేయును. స్వరస్థానము గూడ చిన్ని చిన్ని అవకాశములతోఁ గూడి, కొంత సంఖ్యా పరిమితములైన శృతులుగలిగిన ప్రదేశము. ఇదియే రాగనిర్మాణమునకు, రాగాలాపమునకు ప్రాతిపదికగా నంగీకరింపబడినది. స్థాయికి పన్నెండు స్వరస్థానము లుండును. ఇరువదిరెండు శృతులును పన్నెండు స్వర స్థానములలో విభక్తములై యుండును.

104. ధాతు, మాతు అనగా నేమి ?

స్వరము, సాహిత్యము లనబడును.

105. మేళకర్తలు 72. కిన్ని చక్రము లెన్ని ? వాటి పేర్లేమి ?

చక్రములు పన్నెండు. 1. ఇందు, 2. నేత్ర, 3. అగ్ని, 4. వేద, 5. బాణ, 6. ఋతు, 7. ఋషి, 8. వసు, 9. బ్రహ్మ, 10. దిశి, 11. రుద్ర, 12. ఆదిత్య.

106. ప్రథమ, ద్వితీయ, తృతీయ కాలములు అనగా నేమి ?

ప్రథమకాలములో ఒక్కొక్క లయప్రమాణ కాలమునకు, ఎన్ని అక్షరములు చొప్పున ప్రదర్శింపబడునో, ద్వితీయకాలమునకు అదే లయ ప్రమాణ

కాలమునకు రెట్టింపు అక్షరములు ప్రదర్శింపబడును. మరియు రెండవ కాలములో నొక్కొక్క లయప్రమాణకాలమునకు ఎన్ని అక్షరములు చొప్పున ప్రదర్శింపబడునో తృతీయ కాలములో నదే లయప్రమాణ కాలమునకు మరల రెట్టింపు అక్షరములు ప్రదర్శింపబడును. (ఈ రీతిగా కాలములు హెచ్చినకొలది క్రింది కాలమునకు రెట్టింపు అక్షరములు ప్రదర్శింప బడుచుండును.

107. అక్షరకాలమనగా నేమి ?

ఏదయిన ఒక కాలమును దాని జాతి ననుసరించి ఘాతలను, వేళ్ళను విసర్జితములను, వాని వాని క్రమములో ప్రదర్శించుటకు అక్షరకాలములో తాళమును ప్రదర్శించుట అని చెప్పబడును. మరియు తాళము ప్రదర్శించునపుడు వానిలో ఎన్ని ప్రత్యేకమయిన నడకలు ఉండునో, ఆ నడకల మొత్తమునకు అక్షర కాలమని పేరు.

108. వాగ్గేయకారు డనగా నేమి ?

ధాతుమాతుకారుడు అనగా గేయము (గితము) ను రచించువాడును, దానికి రాగకల్పనము (స్వరకల్పనము) చేయువాడును, వాగ్గేయకారుడే. ధాతు మాత్ర ప్రాధాన్యకములగు జతిస్వరముల రచించువారును వాగ్గేయకారులే.

109. తాయము :— అనగా రాగాలాపనలో నేదైన నొక స్వరము స్థాయిగా నుంచుకొని పాడుట.

110. మనోధర్మసంగితము :— అనగా నేమి – ఊహాశక్తినిబట్టి మనసునకు తోచినటుల కల్పనజేసి, రంజకముగా గానముచేయుట.

“ప్రదర్శకుడు తన అద్భుత మేధాశక్తివలన అప్పటికప్పుడు స్వయముగా సృష్టించిన సంగితమును పాడుట గాత్రమునగాని, జంత్రమునగాని, మనోధర్మ సంగితమనిగాని, ఊహించిన సంగితమనిగాని చెప్పుదురు.”

18–19 శతాబ్దములలో దక్షిణ హిందూదేశములోని సంగిత నిలయములు:–
బొబ్బిలి, విజయనగరము, మద్రాసు, ఎట్టియాపురము, మైసూరు, తిరువాన్కూరు, తంజావూరు.

111. జతిస్వరము (లేక) స్వరపల్లవి అనగా నేమి ?

దీనికి సాహిత్యము యుండదు. పల్లవి, అనుపల్లవి చరణములు గలిగియుండును.

* * *

## ఇప్పటి కాలములో మిక్కిలి వాడుకయందుండు రాగములను, వాని మేళకర్తల సంఖ్యలతోడ ఈ క్రింద వివరింపబడుచున్నవి.

| | | | |
|---|---|---|---|
| అఠాణా | 29 | చలనాట | 36 |
| ఆసావేరి | 8 | ఛాయాతరంగిణి | 28 |
| ఆనందభైరవి | 20 | ఛాయానాట | 34 |
| ఆంధాళి | 28 | జంఝూటి | 28 |
| ఆభోగి | 22 | జనరంజని | 29 |
| ఆభేరి | 20 | జయనారాయణి | 22 |
| ఆరభి | 29 | తోడి | 8 |
| ఆహిరి | 8 | దర్బారు | 22 |
| ఈశమనోహరి | 28 | దేశ్యతోడి | 8 |
| ఉదయరవిచంద్రిక | 22 | దేవమనోహరి | 22 |
| కన్నడ | 20–29 | దేవగాంధారి | 29 |
| కానడ | 22 | దేశాక్షి | 28 |
| కమలామనోహరి | 27 | ద్విజావంతి | 28 |
| కాంభోజి | 28 | ధన్యాసి | 8 |
| కాఫి | 22 | ధీరశంకరాభరణము | 29 |
| కీరవాణి | 21 | నటభైరవి | 20 |
| కుంతలవరాళి | 28 | నవరసకన్నడ | 28 |
| కురంజి | 29 | నవరోజు | 29 |
| కేదార | 29 | నాగస్వరావళి | 28 |
| కేదరగౌళ | 28 | నాట | 36 |
| కైకవశి | 60 | నాటకురంజి | 28 |
| కోలాహలము | 29 | నాదనామక్రియ | 15 |
| ఖమాసు | 28 | నాయకి | 22 |
| ఖరహరప్రియ | 22 | నారాయణగౌళ | 28 |
| గమకప్రియ | 51 | నీలాంబరి | 28 |
| గరుడధ్వని | 29 | పున్నాగవరాళి | 8 |
| గౌరీమనోహరి | 23 | పూర్వీకల్యాణి | 53 |
| గౌళ | 15 | పూర్ణచంద్రిక | 29 |
| చక్రవాకము | 16 | ఫరజు | 15 |

మంజరి .... 22
బంగాళ .... 28
బలహంస .... 28
బిలహరి .... 29
బేగడ .... 29
బౌళి .... 15
బ్యాగు .... 29
భవప్రియ .... 44
భూపాలము .... 8
భైరవి .... 20
మధ్యమావతి .... 22
మలయమారుతము .... 16
మలహరి .... 15
మాంజి .... 20
మాధవమనోహరి .... 57
మాయామాళవగౌళ .... 15
మారువ .... 15
మాళవి .... 28
ముఖారి .... 22
మేఘరంజి .... 15
మేచకల్యాణి .... 65
మోహన .... 28
యదుకుల కాంభోజి .... 28
యమునాకల్యాణి .... 65
రీతిగౌళ .... 20
రేగుప్తి .... 15
లలిత .... 17
వసంత .... 15
వరాళి .... 39
వాచస్పతి .... 64
వీరవసంతము .... 24
శహాన .... 28
శంకరాభరణము .... 29
శుద్ధసావేరి .... 29
శుద్ధబంగాళ .... 22
శుద్ధపంతువరాళి .... 45
శోకవరాళి .... 9
శ్యామకల్యాణి .... 65
శ్యామ .... 28
శ్రీరంజని .... 22
శ్రీరాగము .... 22
షణ్ముఖప్రియ .... 56
సరసాంగి .... 27
సరస్వతీమనోహరి .... 28
సారంగ .... 65
సావేరి .... 15
సురటి .... 28
సౌరాష్ట్ర .... 15
హంసధ్వని .... 29
హనుమత్తోడి .... 8
హమీరుకల్యాణి .... 65
హరికాంభోజి .... 28
హుసేని .... 22
హెజ్జజ్జి .... 13

* * *

# అనుబంధము

2 9వ మేళకర్త
చరి-అంగ-శుమ-ప-చద-కాని

శంకరాభరణరాగము - ఆదితాళము
(శ్రీ త్యాగరాజయ్యగారి కృతి)

ఆ. సరిగమపదనిస
అ. సనిధపమగరిస

ప॥ స్వరరాగసుధారసాయుత భక్తి స్వర్గాపవర్గ ముర ఓ మనసా ॥స్వర॥

అ॥ పరమానందమనే కమలము పై బకబేకము చెలగేమి సుఖము ॥స్వర॥

చ॥ (1) మూలా ధారాజా నాదామెరుగుటె ముదమగు మోక్షమురా కోలాహల సప్తస్వర గ్రహముల గురుతే మోక్షమురా ఓ మనసా ॥స్వర॥

(2) బహుజన్మములకు పైని జ్ఞానియై బరగుట మోక్షమురా-సహజవృత్తితో రాగజ్ఞాన సహితుడు ముక్తుడౌర ఓమనసా ॥స్వర॥

(3) మద్దెల తాళగతులు దెలియక మర్దించుట సుఖమా-శుద్ధమనసు లేక పూజసేయుటే సూకరవృత్తిగాదా ఓమనసా ॥స్వర॥

(4) రజితగిరీశుడు నగజకు దెల్పుస్వరార్ణవమర్మములు విజయముగల త్యాగరాజుకెరుకె-విశ్వసించి దెలుసుకో ఓమనసా ॥స్వర॥

వ్రేలికి నాల్గక్షరముల చొప్పున పాడుకొనవలయును.

| । లఘువు | ० ద్రుతము | ० ద్రుతము |
|---|---|---|
| స॥ ,, - స రి గా ,, గా గ మా - రి గా | ,, - మ పా - మ గా | రి గ మ గ - గ రి - గ రి |
| ,, - స్వర రా ,, గా అ అ - సు ధా | ,, - ర సా - యు త | ఖ అ అ అ - క్రి ఇ - ది ఇ |
| సని - స రి గామగ గామగ - గా గ మా రి గ మా | ,, - మ పా - మ గా | గ రి - గామప - గ రి - గ రి |
| ఇఇ- స్వర రా అఅ అ అ ఆ - గ ఆ అ సుఉ ధా | ,, - ర సా - యు త | ఖ అ , ఆ అ అ క్రి ఇ - ఇఇ |
| సని̣- స స రిరి - గగమమ - ధపగరిసని̣ | సా ,, , - పా | ,,మ-గమపమ - మగగరిపమగరి |
| ఇఇ స్వఆగ్గఅ - పఅవఆ - గ్గ అఅ - అము | రా ,, , - ఓ | ఒ-మఅఆఅ - అఆఅఆనఅఅఆ |
| గరిసరి - సరి గామగ గామగ - గాగమా రి గ మా | ,, - మ పా - మ గా | సరి గామప గరి - గ రి |
| సఆఅఅ-స్వరరాఆఅ అఅ ఆ - గ అ అ సుఉధా | ,, - ర సా - యు త | ఖ అఅఅ అఅ క్రి ఇ |
| స ని - స రి రి-రి గ గ - గ మ - ధ ప గ రి స ని | పా ,,, - మ గ మ ప | ధ ని స̇ రి̇ - గ̇ మ̇ గ̇ రి̇ |
| ఇ ఇ - స్వఆఅ-గ్గ అ ఆ - ప ఆ - వ అ గ్గ అఅము | రా ,,, - ఒ ఒ ఒ ఒ | ఒ ఒ ఒ ఒ - ఒ ఒ ఒ ఒ |
| | | స ని ధ ప - ని ధ ప మ |
| | | మ అ ప ఆ అ ఆ అ అ |
| గరిసని - సరి గామగ గామగ - గా గ మా రి గ మా | ,, - మ పా - మ గా | గరి గమపమ - మగగరి పమగరి |
| పఅఆఅ- స్వర రాఅఆఅఅ ఆ- గ అ అ సుఉధా | ,, - ర సా - యు తా | ఖ ఆఆ అఅఅ-ఆఅఆ- క్రి ఇఇఇ |

స ని - స రి స - రి గ రి - గమ ధపగరిసని -
ఇ ఇ - స్వ ఆఅ - ర్గ ఆ ఆ - పఆపఅర్గ అఅము -

గ రి స ని - రి స - గ రి - మగ - ప మ - ధ ప గ రి స ని
స అఆఅ - స్వఅ - ర్గ ఆ - ష - ఆ - వ అ - ర్గ అ ఆ అముడు

అ॥ ,, - గమాపా ,,, దా , నీ న్ని
,, - పరామా ,,, నం , దామ

మరి - డిటో డిటో
ఇఇ - డిటో డిటో

దని - సాసనిదా పా ,, దా , నీన్ని
ఇఇ - ప ర అ అమా,, నం , దామ

దని - సాసనిదా పా , - మామపాధ నిని
ఇఇ - పర అ అ మా, - నం ందాఅఅమ

సా .... - పగమప
రా .... - ఒఒఒఒ

సా .... - ధ ని స రి
రా .... - ఒ ఒ ఒ ఒ

సా .... - సా
నే .... - క

డిటో
డిటో

సా .... - సా
నే .... - క

సా —— - స రి స రి
నే .... - క అ అ అ

ధ ని స రి - గ మ గ రి
ఒ ఒ ఒ ఒ - ఒ ఒ ఒ ఒ
స ని ధ ప - ని ధ ప మ
షు ఆ ప అ - అ ఆ అ ఆ
గ మ గ రి - స రి గ రి
ఒ ఒ ఒ ఒ - ఒ ఒ ఒ ఒ
సనిధప - నిధపమ । గ రి స ని
ఒఒఒఒ - మఅనఅ । నఅఅఅ

సని దాపా - గ మ ప - గ
మఅఅలా - ము ఉ ఉ - పై

సనిదాపా —, గ మ ప
మఆఅ అ—, ముఉపై

సనిదా పా మ — గ మ ప
మఅఅ అ ఆ — ముఉపై

సనిదా పా , — గ మ ప
మఆఅ అ , — ముఉపై

దని - సానినిదా - పద నీసని ద ప మా ప దా నీ ని
ఇఇ - ప ర ఆఅ- మఆఅఆ ఆ ఆ ఆ స ం దాప

మరి - ప ద పా - ప ద మా - ప మ గా మ రి
ఇఇ - బ ఆ క - పె ఎ ఏ - క ఆ మూ ఉ ఉ

చ॥ ,, - పా , ప పా ,,, మా మ మా
,, - మూ, ల అ ,,, ధా ర ణా

,, - పాపమగా - మామగరీ - పమగరిసా - రిగ
,, - ముపఅ అ - మగు ఉఉ - మొఒఒక్ష -ముఉ
,, - స ని స రి రి స - రి గ గ రి-గ మ మ గ
,, - కొ ఒ రి అ ఆఅ - హా అ ల అ-స అ అ అ

పా - సరి సా స ని దా పా - మ గ మ ప ద ని
ఆ - గుతు తే ఎ ఎ ఏ మొా - ఒ ఒ క్ష అ ము ఉ

సా .... - ని రి
నే .... - క అ

గ మ ప మ పా - దనిసరి
చె ఎ ల అ గే- మిఇఇఇ

,,, మా గ మా
,,, నా ద మె

గామగగామగ గా,,-రీగరిరీగరి
రఅఅఆఅఅ,- అఅఅఅఅఅ
మ ప ప మ - ప ద ద ప
త్త అ అ అ - స్వఅ ర అ
సా ,,, - ద ని స రి
రా ,,, - ఒ ఒ ఒ ఒ

నిద - దని - దపమ - గ
మఅ - లఅ - మఉఉ - పై

సనిదని పా, మ - గమపమ
సుఉఉఉ ఖా, అ - అఆఅఆ
మ గ గ రి । గ రి స ని
ము ఉ ఉ ఉ । ఉ ఉ ఉ
మ గ గ రి - స రి గ రి రీ
రు ఉ గు ఉ - లెఎ ఎ ఎ ఏ

రీ ,, - సా రి స సా రి స సా
ఆ ,, - ఆ అఅ అ అఅఅ
ప మ గ రి - గ మ పా
గ్రఅ హా అ - ముఉ లా
సని దని పా , మ -
ఒఒ ఒఒ మా , అ -
గ మ ప మ । గరిస స॥
న ఆ అ అ ।సఆఅ ఆ ॥స్వ

రాగలక్షణము : ఇది 65 వ మేళకర్తరాగము

చరి-అంగ-ప్రమ-ప-చద-కాని

ఆ. సరిగమపదనిస

అ. సనిదపమగరిస

కల్యాణిరాగము - ఖండలఘువు-ఝంపెతాళము

[ శ్రీ త్యాగరాజయ్యగారి కృతి ]

ప॥ అమ్మ । రావమ్మ తులశమ్మ నను పాలింపవమ్మ । సతతము పదములే నమ్మినాను ॥అమ్మా॥

అ॥ నెమ్మదిని నీ విహాపవమ్మ లొసగుదువనుచు కమ్మ విల్తుని తండ్రి కలనైన బాయడట ॥అమ్మా॥

చ॥ నీ మృదు తనువును గని - పరిమళమునుగని నీ మహత్వమునుగని - నీరజాక్షీ తామరసదళ నేత్రి
త్యాగరాజుని మిత్రి ప్రేమతో శిరసునకు - బెట్టుకున్నాడట ॥అమ్మా॥

ప॥ సా స - స̇ ని ద ప । ధ నీ సా । స ని రీ సా - స̇ ని ద ప । మ ప ద ని - స̇ రీ
అమ్మ - ర అ అఅ । వఅమ్మా । అ అ ఆమ్మా- ర ఆ అ అ । వ ఆ అ అ - అమ్మా

స̇ ని గ̇ రి - స̇ ని ద ప మ ప । దా గ̇ రీ । ద ని స̇ రి స̇ ని ద పా - ధ నీ సా̇
ఆ ఆ అ ఆ - మ్మఅర అ ఆ ఆ । వ అమ్మా । ఆఅ ఆ అ మ్మఅ ర ఆ అ । వ ఆ మ్మా

స̇ ని గ రి - ని రి ని ద ప మ । పా ప ప ప । ని ద ద ప మ గ - రి స । స ని̣ ద ని - సా స
ఆ అ అ అ - మ్మఅర అ అ అ । వమ్మ తు ల । శ అ ఆ అ మ్మ ఆ - న ను । ప ఆ ఆ అ - లిం ప

రీ రి - మ గ । ని ద - ద ప ద । నీ , , , , । ని ద ద ప మా - గ మ పా
నమ్మ - న త । త ము - ప ద ము । లే ఎ ఎ ఎ । న అ అ అ మ్మి - న అ నూ

రి̇ రి - మ గ । ని ద - ద ప ద । నీ , ని ద ద ప । మా ప - మ ప ద ని ॥సా̇స̇॥
పమ్మ - స త । తము - ప ద ము । లే ఎ స అఆ మ్మి । నా అ - ను ఉ ఉ ఉ ॥అమ్మ॥

అ॥ స̇ ని ని ద - । ప ద ప । పా ద ప ప మ - గ మ ప । ద ని సా̇ సా̇ - స̇ ని దా - ద ని సా̇ - ద ని సా̇ సా
నె ఎ ఎ ఎ - । మ్మదిని । నీ ఇ ఇ ఇ ఇ - వి హా ప । ర ం ం బు - లొా ఒ స - గు ఉ దు - వ అ ను చు

రి̇ రి - గ̇ రి̇ స̇ ని । రి̇ స ని ద - స̇ ని ద ని సా । రి̇ స - స̇ ని ని ద పా । ప మ గ మ రీ - గ మ పా ॥సా̇స̇॥
కమ్మ - వి ఇ ఇ ఇ । ల్తుఉ ని ఇ - త ం ం ం ద్రి । క ల - నై ఇ ఇ ఇ న , బా ఆ అ అ య - డ అ ట ॥అమ్మ॥

తి॥ పా ద ప మా - ప ప - ప మ - ప ప ప ప ప । ని ద ద ప - ప మ గ రి సా । గ రి - స - రి రి
నీ ఇ ఇ ఈ - న్మృదు - త అ । ను పు నుగ వి । ని ఇ ఇ ఇ - ప అ రి ఇ మ । శము - ను - గ ని

గా మ పా । ద ప ప ప స । , పా ద ని - స ని ని ద । ప మ గ మ ప ద పా
నీ మ హా । త్వమునుగ వి । ఇ నీ ఇ ఇ - ర ఆ అ అ । ఙ అ అ ఆ అ ఆ క్షీ

, ని ద ప మ । గ మ ప ద ప । , మ ప ద ప । ద - ని̣ స̇ రి̇ స
ఇ తా మ ర స । ద ళ నె ఏ త్రి । ఇత్య గ ర ఆ । జు - ని మి ఇ త్రి

రి̇ రి - గ̇ రి స ని । రి̇ స ని స స । స̇ రి̇ స̇ ని - స ని ద ని ద ప । ప మ గ రి - గ మ ప ॥సా̇ స॥
ప్రేమ - తొా ఒ ఒ ఒ । శి ర ము నను ! బె ఎ ఎ ఎ - ట్టు ఉ కొా ఒ ఒ ఒ । న్నఆ అ ఆ - డ అ ట ॥అమ్మ॥

చ్రి - అంగ - శుమ - ప - చధ - కాని  శుద్ధసావేరిరాగము - రూపకతాళము  అ. సరిమపధస

[ శ్రీ ముద్దుస్వామి దీక్షితులవారి కృతి ]

ప॥ శ్రీ గురుగుహ తారయాంశు మాం శరవణ భవ ॥శ్రీ గురు॥

అ॥ సురపతి శ్రీపతి - రతిపతి వాక్పతి - క్షితిపతి పశుపతి - సేవిత ॥శ్రీగురు॥

గ॥ రాగాదిరహిత హృదయ - విభావిత - సురముని పూజిత - త్యాగాధిరాజకుమార - తాపత్రయ హరకుమార - భోగి
రాజవినుత పాద -భూదేవ క్రియామోచ - యోగిరాజ యోగభేద యుక్తమనోలయ వినోద ॥శ్రీ గురు॥

రాగలక్షణము :— ఇది 20వ మేళకర్త ధీరశంకారభరణ రాగజన్యము, ఔడవరాగము; ఋషభ - దైవతములు రాగచ్ఛాయా స్వరములు, గాంధార - నిషాదములు వర్జ్యములు, ఎల్లప్పుడు పాడదగినది —

ప॥ సా̇ , , స̇ ద పా - మాదా । పా , , మా రీ - రీ సా । రీ , , రీ , , సా , , । సా రీ - మాపా - ధా రీ ॥సా॥
శ్రీ ఇ ఇ గు ఉ రు - గు హ । తా అ ర ర యా - ం శు । మాం ం ం ం ం ం ం ం । శ ర - ణ ణ - భ వ ॥శ్రీ॥

స̇ ద రీ - స̇ ద పా - మాదా । పా , , మా - పమరీసా । రీ ,, రీ , , సా , , । సా , , , , - స రి మ ప ధ రి̇ ॥సా॥
శ్రీ ఇ ఈ గు ఉ రు - గుహ । తా అ ర - యాం , , , శు। మాం ంంంంం ంం । ం ం ం ం ం - - శరవణభవ ॥శ్రీ॥

అ॥ సా , , , , , , - స స ధ రి । సా మ రి - మ ప ధ స̇ - దా రి స । మ̇ రి̇ స రి̇ - స̇ ద స̇ ద - ప మ ప ద ॥పా॥
ఆ అఅఅఆ అఅ - సు ర ప తి । శ్రీ ప తి - ర తి ప తి - వాక్ప తి । క్షి తి స తి - ప శు ప తి - సె ఎ వి త ॥శ్రీ॥

చ॥ ధా , , ప ధ సా̇ - దా పా । మా పా - రి మ ప ద - పా , , । మా,, మ రి సా - సా రి̇ । రి మ పా - దా , పా దా
రా అ గా ఆ ఆ - ది న । హి త - హృఉ దయ - వి ఇ ఇ । భా ఆ వి ఇ త - సు ర । ముఉ ని - పూఊ జి త

దా , , - ధ స̇ రి - సా̇ - రి̇ - రి̇ న దా - సా̇ దా , , -సా । దా రి̇ రి̇ న దా - పాదా । మాపా - ప మరి - రిసా
త్యా ఆ - గా ఆ ఆ - ధి - రా । ఆ ఆ జ - కు మా ఆ - ర । తా ఆ-ప ఆ ఆ - త్రయ । హా ర - కు ఉమా- అర

సా ధ̣ రిస-మ రి మ పా ద । మ స̇ ధా ప ద స̇ దా రి̇ స । రి̇ మ̇ ప స - రి̇ స పా ధా ప । మ ద మ రిసధ-సరిమ పాద పాసా॥
భోగిరాజ - వి ను త పా ద । భూ ఉ దే వ ఆ- క్రియమోద । యోగిరాప - యో గ భే ద । యుక్తమనోఒ-లయవినోద ॥శ్రీ॥

22 వ మే ఖరహరప్రియ జన్యము. మధ్యమావతిరాగము - రూపకతాళం ఆ సరిమపనిస
[ శ్రీ త్యాగరాజయ్యగారి కృతి ] ఆ సనిపమరిస

ప॥ అలకలల్ల లాడఁగఁగని - యారాణ్మని యెటుపొంగెనో ॥అ॥

అ॥ చెలువు మీఱఁగను మారీ - చుని మదమణచెడి వేళా ॥అ॥

చ॥ముని కనుసైగ దెలిసి శివ-ధనువును విఱచెడి సమయమునఁ త్యాగరాజ విను - తుని మోమున రంజిల్లు ॥అ॥

రాగలక్షణము 297 పేజీలో యున్నది.

ప॥ ప మ రి - రి రి స - ని̣ ధ̣ ని̣ స రి రి । స రి మా - రి మ ప మ - ప ప । ప ని సా̇ ప మ ప మ రి స రి మ ।
అ ల క - ల అల్ల । ల అ డ గ గ ని । అ అ ఆ - ర అ అ ఆ - ణ్మని । ఏ ఏ టు పొ ం ం ం గె ఏ నొ ఒ ।

ప మ రి - ప మ రీ సా । స ని̣ సా - ని స - రి స రీ స ని̣ పా స రి మ రి - మ ప నీ । స ని ప రి̇ సా̇ , ని ప మ రి మ।
అ ల క - ల ఆ అల్ల । ల అ అ - డ గ - గ అ నీ అ అ అ ర ఆ అ అ ణ్మ ఉ నీ । ఎ ఎ టు ఉ పొ , ం గె ఎ నొ ఓ।

ని పమారీ - ప మ రీ సా । ని̣ ధ̣ నీ - స స - రి స । ని̣ స రి మ - రిమపమ-ప ని స̇ రి̇ । స̇ రి మ రి స ని - స̇ ని స̇ మ ప ని।
అఅ ల క - ల అ అల్ల । ల ల అ - డ గ - గ పి । ఆ అ ఆ ఆ - ర అ,, ణ్మ ఉ ని ఇ । ఎ ఎ టు ఉ పొ ం - ం ం గె ఎ నొఒ।

నినిపమరీ - పమరీసా । సని̣రిస - సని̣ధా-ని̣సరీ । సరిమరి - రి మ ప మ - పనిసా̇ । నిస̇రీ̇మరి̇-సా రి̇ న నీ స ని ప మరిమ ॥పమ॥
అఆ ల క - లఆ అల్ల - లఅఅఅ- డఅగ-గఅనీ । అఅఅఅ - ర ఆ ఆ అ - ణ్మఉనీ ఎ ఏటూ ఉఉ-పొ ం ౦ ం ం ం గెఎనొఒ ॥అల

అ॥ ,-రి̇రి̇రి̇-రి̇రి̇-రి̇మ̇రి̇రి̇। సా̇,,,,। మపనిస̇-రిమ̇రి̇సని-రి̇స̇-
చెలుపు-మీర-గనుమారీ। ఈఈఈ। ఇఇఇఇ-ఇఇఈఇఇ-ఇఇ

నిస̇-రి̇రి̇రి̇-రి̇రి। స̇రి̇రిమ-స̇రి̇స-సరి̇స̇ని। పా,,,,। నిస̇రిస-రి̇మ̇పమ-రిమరిస
ఇఇ-చెలువు-మీర। గఅనుఉ-మఅఅరిఇఇఇ। ఈఈఈ। ఇఇఇఇ-ఇఇఇఇ-ఇఇఇఇ

నిస̇-రి̇రి-రి̇రి।సరిరిమ-పమ̇రిమరిస। నిస̇రి̇।స̇రి̇స̇ని-పనిపమ।సరి̇సమ̇రిస ని-పమపని। ॥పమరి ॥అలక॥
ఇఇ చెలువు-మీర। గ అను ఉ-మ అఅఅరిఇ చు ఉ నీ-మ ఆ దల-మఅణ చెఎ డి ఇ వె ఎ ఎ ఎ-శ అఅఅ

చ॥ పమపరిమరిరిమపమ-నినిపమ-రిమరిమ̇-పనిసా̇-నినిమా-పరిరిమపనిపమ-పపప
ముని కనుపై ఇగఅచెఎ-లిఇసి ఇ-శి ఇవఅ-ధఅను-పుఉసూ-విరిచెఎఎఎడి ఇ-సమయ

,-రి̇రి-రి̇రి̇సరి̇రిమ-స̇రిస-నిస-నిసా̇రి̇మ-రి̇సనిస పనిసా̇ సా̇-సనిపమపని ॥పమరి॥ అలక॥
ఆమున-త్యాగర అఅఆ-జఅఅ-నుడ-తునిమో-ముఉనఆ ర౦౦౦-జిఇఇఇల్లుఉ ॥అలక॥

# గవర్నమెంటు డిప్లొమా కోర్సు

కర్ణాటక సంగీతము - (గాత్ర వాయిద్యములలో)

## మొదటి సంవత్సరము — సిద్ధాంత భాగము

I. సాంకేతిక పదములు :-

1. అనురాననసము. 2. భావని, 3. అలంకారము, 4. ఘటకము, 5. సారిక, 6. అతిసూక్ష్మము, 7. సూక్ష్మము, 8. పుష్టము, 9. అపుష్టము, 10. కృత్రిమ.

II. 15 విధముల గమకములు. III గ్రామమూర్ఛన - జతిపద్ధతి

IV. దేశ్యమార్గ తాళములు

V. ఈ క్రింది రాగ లక్షణములు

1. సౌరాష్ట్రి, 3. సురటి, 3. అభేరి, 4. ముఖారి, 5. దేవగాంధారి 6. చారుకేశి, 7. ఆనందభైరవి, 8. యదుకుల కాంభోజి.

VI. ఈ క్రింది రచనలయొక్క లక్షణములు :- 1. తరంగము. 2. ప్రబంధము

VII. ఈ క్రిందివారి జీవిత చరిత్రలు, వారి రచనలను గురించిన సంక్షిప్తజ్ఞానము :-

1. భరతుడు, 2. సారంగదేవ, 3. మాతంగ.

VIII. ఈ క్రింది వాయిద్యములను శృతిపరచుటను తెలిసికొనుట :

1. తాంబుర, 2. వీణ, 3. ఫిడేలు.

## అభ్యాస ప్రకరణము

I. వర్ణము - వివిబోణి - ఖండజాతి ఝంపె కేదార గౌళలో.

II. కీర్తనలు :-

| | | |
|---|---|---|
| 1. సాధించెనె | ఆరభి - ఆది | త్యాగరాజు |
| 2. జగదానందకారక | నాట ,, | ,, |
| 3. శ్రీగణపతిని | సౌరాష్ట్రి ,, | ,, |
| 4. రామనీసమాన | ఖరహరప్రియ-రూపకం | ,, |
| 5. రామబాణ | సావేరి - ఆది | ,, |
| 6. ఎవరిమాట | కాంభోజి ,, | ,, |
| 7. గీతార్థము | సురటి ,, | ,, |
| 8. ఎలనీదయరాదు | అఠాణ ,, | ,, |

| | | |
|---|---|---|
| 9. సర్వరాగసుధ | శంకరాభరణం-ఆది | త్యాగరాజు |
| 10. నగుమోము | అభేరి ,, | ,, |
| 11. బ్రోవభారమా | బహుదారి ,, | ,, |
| 12. వేణుగానలోలుని | కేదారగౌళ-రూపకం | ,, |
| 13. నాదోపాసన | బేగడ ఆది | ,, |
| 14. ఎంతనినే | ముఖారి - రూపకం | ,, |
| 15. పశ్యతిదిశి | సింధుభైరవి-ఆది | జయదేవ |
| 16. జయజయ వైష్ణవి | దేవగాంధారి | నారాయణ తీర్థులు |
| 17. కృపయాపాలయ | చారుకేశి - త్రిపుట | స్వాతితిరునాళ్ |
| 18. పరమ పావన | పూర్వికళ్యాణి-ఆది | శ్రీనివాస అయ్యంగార్ |
| 19. దయమాడోరంగ | కళ్యాణి ,, | పురందరదాసు |
| 20. పలుకే బంగారమాయెనా | ఆనందభైరవి-ఆది | రామదాసు |
| 21. శ్రీరామ జయరామ | యదుకుల కాంభోజి-జంపె | త్యాగరాజు |
| 22. తిల్లాన (ధిరన) | జంఝూటి-ఆది | |

III. రాగాలాపన :- 1. ఆరభి, 2. బిలహరి, 3. సావేరి,
4. కేదారగౌళ, 5. అఠాణ, 6. పూర్వికళ్యాణి.

IV. నెరవలు :- ఆదితాళ రూపక తాళములలో

V. స్వరకల్పన :- III వ అంశములో యిచ్చిన రాగము లన్నిటిలోను

VI. పల్లవులు : ఆది రూపక తాళములలో.

## 2 వ సంవత్సరం - సిద్ధాంత భాగము

1. సాంకేతిక పదములు :-

1. ప్రమాణ, 2. చ్యుతస్వర, 3. అచ్యుత స్వర, 4. చిత్ర,
5. అర్చిక, 6. గధిక, 7. సామిక, 8. స్వరాంతర.

II. ఈ క్రింది 5 మార్గతాళముల లక్షణములు : చంచత్పుట,
2. చాచత్పుట, 3. షట్పితా పుత్రిక, 4. ఉద్ఘటము, 5. సంపద్వేష్ట.

III. ఈ క్రింది రాగలక్షణములు : 1. అసావేరి. 2. వాగధీశ్వరి, 3. కీరవాణి,
4. నీలాంబరి, 5. రీతిగౌళ, 6. పున్నాగవరాళి.

VI. ఈ క్రింది రచనల యొక్క లక్షణములు :

1. రాగమాలిక 2. దారు 3. తాయ

V. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రసిద్ధ సంగీత విద్వాంసుల సంక్షిప్త జీవితచరిత్రలు

## అభ్యాస ప్రకరణము

I. వర్ణము : కనకాంగి - తోడి - ఖండజాతి అటతాళం

II. కీర్తనలు :

| | | | |
|---|---|---|---|
| 1. దుడుకుగల | గౌళ | ఆది | త్యాగరాజు |
| 2. మేరుసమాన | మాయామాళవ గౌళ-ఆది | | ,, |
| 3. హెచ్చరికగా | యదుకుల కాంభోజి-ఝంపె | | ,, |
| 4. రారా మాయింటిదాకా | అసావేరి | ఆది | ,, |
| 5. విధిశాల | కళ్యాణి-త్రిపుట | | ,, |
| 6. పరమాత్ముడు | వాగధీశ్వరి | ఆది | ,, |
| 7. కలిగియుంటే | కీరవాణి | ఆది | ,, |
| 8. కనకశైల | పున్నాగవరాళి | ఆది | శ్యామశాస్త్రి |
| 9. కద్దనువారికి | తోడి | ,, | త్యాగరాజు |
| 10. ఉయ్యాలలూగ | నీలాంబరి | ఝంపె | ,, |
| 11. క్షీరసాగర | దేవగాంధారి-ఆది | | ,, |
| 12. మరివేరెగతి | ఆనందభైరవి-మిశ్రత్రిపుట | | శ్యామశాస్త్రి |
| 13. జనని | రీతిగౌళ | త్రిపుట | సుబ్బరాయశాస్త్రి |
| 13. నీలమేఘ శరీర | | ఆది | నారాయణతీర్థ |
| 15. లేమరా | సావేరి-త్రిపుట | | క్షేత్రయ్య |
| 16. భావయామి | రాగమాలిక-రూపకం | | స్వాతితిరునాళ్ |

III. రాగాలాపన :

1. మాయా మాళవగౌళ, 2. శహన, 3. ధన్యాసి, 4. ముఖారి,
5. ఆనందభైరవి, 6. రీతిగౌళ, 7. ఖమాసు, 8. దేవగాంధారి,
9. యదుకుల కాంభోజి.

IV. నెరవు :- త్రిపుట ఝంపె తాళములలో.

V. స్వరకల్పన :- II$^4$ వ అంశములోని ఏ ఆరు రాగములలోనైన.

VI పల్లవులు :- త్రిపుట తాళములో ఒక పల్లవి. ఆదితాళములో త్రికాలములలో ఒక పల్లవి.

# కర్ణాటక సంగీతం (గాత్రం, వాయిద్యం)

## సర్టిఫికెటు కోర్సు సిలబసు — మొదటి సంవత్సరం

సిద్ధాంతము ;

పరిచయము : సంగీతం లలితకళలలో ఒకటి. నిత్య జీవితంలో సంగీతానికున్న స్థానం, భారతీయ సంగీతము యొక్క స్వరూప స్వభావాలు.

1. ఈక్రింది ప్రాథమిక సాంకేతిక పదముల అర్థములు :—

శృతి, స్వరము, సప్తస్వరములు, ద్వాదశస్వర స్థానములు, ఆరోహణ, అవరోహణ, స్థాయి, త్రిస్థాయిలు, ఆవర్త, పూర్వాంగ, ఉత్తరాంగ, ధాతు, మాతు, ప్రథమ, ద్వితీయ, తృతీయ కాలములు; అక్షరకాలము, మాతృకాలము.

2. తాళము :- ప్రధాన తాళాంగములు :— అనుదృత, దృత, లఘు, లఘు యొక్క ఐదు జాతులు, అంగచిహ్నములు, సప్తతాళములు, వాటి అంగములు

3. ఈ క్రింది రాగముల యొక్క లక్షణములను సంక్షిప్తముగ తెలిసికొనుట
మాయామాళవ గౌళ, మలహరి, మోహన, శుద్ధసావేరి.

4. సంచారి గీతముయొక్క లక్షణము.

5. పురందరదాసు, పైడాల గురుమూర్తిశాస్త్రిగార్ల జీవిత చరిత్రలు.

అభ్యాస ప్రకరణము :

I స్వరావళులు—మాయామాళవ గౌళరాగంలో 10 (3 కాలములు)
II జంటస్వరములు—మాయామాళవ గౌళ రాగంలో 8 (3 కాలములు)
III. దాటువరుసలు—మాయామాళవ గౌళ రాగంలో 2 (3 కాలములు)
IV హెచ్చుస్థాయి వరుసలు—మాయామాళవ గౌళరాగంలో 2 (3 కాలములు)
V. అలంకారములు—7 (7 తాళములు, మాయామాళవ గౌళ రాగంలో) (3 కాలములు)

VI. గీతములు (3 కాలములు) :

1. శ్రీ గణనాథ—మలహరి — చతురశ్ర రూపకం
2. కుంద గౌర ,, ,,
3. నెరయ నీరను ,, త్రిశ్రత్రిపుట
4. పదుమనాభ ,, ,,

| | | |
|---|---|---|
| 5. వరవీణ | మోహన | చతురశ్ర రూపకం |
| 6. గోవిందాచ్యుత | శంకరాభరణం | చతురశ్ర మఠ్యతాళం |
| 7. ఆనలేకర | శుద్ధసావేరి | త్రిశ్రత్రిపుట |
| 8. కమలజాదళ | కళ్యాణి | ,, |

## రెండవ సంవత్సరము

సిద్ధాంతము :-

1. ఈ క్రింది ప్రాథమిక సాంకేతిక పదముల అర్థము :
   భరతము, తౌర్యాత్రికము, సంగీతము, నాదముయొక్క నిర్వచనము
2. 36 శుద్ధ వికృత స్వరములు
3. 35 తాళముల పథకము
4. తాళ దశప్రాణముల వివరణ
5. ఈ క్రింది రాగములయొక్క లక్షణములు :
   1. శంకరాభరణం 2. కల్యాణి 3. కాంభోజి 4. నాట 5. భైరవి
   6. హంసధ్వని 7. దర్బారు 8. సావేరి
6. ఈ క్రింది రచనలయొక్క లక్షణములు :
   1. లక్షణగీతము 2. స్వరపల్లవి (జతిస్వరము) 3. స్వరజతి
7. జయదేవ, నారాయణతీర్థ, భద్రాచల రామదాసు, అన్నమాచార్యుల యొక్క జీవిత చరిత్రలు, వారి సంగీత సేవ.
8. సంగీత వాయిద్యముల వర్గీకరణ :— తంబుర, వీణ చిత్రపటములు గీయుట, భాగముల వివరణ.
9. దాక్షిణాత్య సంగీత స్వరరచనను గురించిన స్థూలపరిశీలన,సాంకేతిక గుర్తులు.

అభ్యాస ప్రకరణము :-

1. గీతములు : నాట, గౌళ, ఆరభి, శ్రీరాగము, భైరవి
2. లక్షణ గీతము
3. జతి స్వరములు (సర్వ పల్లవులు)
   1. వసంత—మిశ్రచాపు—2. బిలహరి—చతురశ్రజాతి త్రిపుట
4. వర్ణములు :

| | | |
|---|---|---|
| 1. సామినిన్నె | శంకరాభరణము | చతురశ్ర త్రిపుట |
| 2. వనజాక్షి | కల్యాణి | ,, |
| 3. జలజాక్షి | హంసధ్వని | ,, |
| 4. చలమేల | దర్బారు | ,, |

| | | |
|---|---|---|
| 5. తరుణి | కాంభోజి | ,, |
| 6. సరసుడా | సావేరి | ,, |
| 7. వలచి | నవరాగమాలిక | ,, |

సూచన :— ఈ పై వర్ణములను రెండు కాలములలో పాడుటను నేర్పవలెను. అంతేగాక ఈ అన్నిరాగముల యొక్క ఆరోహణ, అవరోహణల స్వరసంచారమునందు శిక్షణ ఈయవలెను.

## 3 వ సంవత్సరము

సిద్ధాంత భాగము :-

1. రాగము :- జనకరాగములు, జన్యరాగములుగా రాగముల యొక్క వర్గీకరణ, నిర్మాణము, జనకరాగముల లక్షణములు.

2. 72 మేళకర్తల పథకము, 12 చక్రములు, వాటిపేర్లు, భూతసంఖ్య, క, ట, ప యాది సూత్రము, దానిని అమలు చేయుట; వివాది మేళములు, మేళసంజ్ఞలు, ఔడవ షాడవ, సంపూర్ణ భేదములు — మేళకర్తపు సంఖ్య కనుగొనుట.

3. తాళ దశప్రాణములు

4. దేశాది, మధ్యాది తాళములు, చాపుతాళ భేదములు, వాటి గణన పద్ధతి

5. ఈ క్రింది రాగలక్షణములు :—
ఆరభి, బేగడ, తోడి, ఖమాసు, శ్రీరంజని, బిలహరి, కేదారం, ఖరహరప్రియ, పంతువరాళి, ధన్యాసి, నాదనామక్రియ

6. ఈ క్రింది సంగీత రచనలయొక్క లక్షణములు :
తానవర్ణము, కీర్తన, కృతి

7. త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితర్ - వీరియొక్క జీవిత చరిత్రలు, సంగీతసేవ

8. ఈ క్రింది వాయిద్యములను గురించిన జ్ఞానము, వాటి నిర్మాణము, వాటి చిత్రములను గీయుటను తెలిసికొనవలెను.

గోటు వాయిద్యము ఫ్లూటు. నాదస్వరము, మృదంగము

అభ్యాస ప్రకరణము :-

1. తానవర్ణములు :

ఇంతచలము-బేగడ-ఆది ఎరానాపై-తోడి-ఆది చలమేల-నాటకురంజి-ఆది

స్వరజతి-కామాక్షి-భైరవి మిశ్రజాతి ఏకతాళం (శ్యామశాస్త్రి)

2. కీర్తనలు :

| | | |
|---|---|---|
| 1. శ్రీగణనాథం | ఈశమనోహరి-రూపకం | (దీక్షితరు) |
| 2. కాలహరణమేలరా | శుద్ధసావేరి-రూపకం | (త్యాగరాజు) |
| 3. సీతాపతే | ఖమాసు-ఆది | ,, |
| 4. బ్రోచేవారెవరె | శ్రీరంజని—ఆది | ,, |
| 5. ఆరగింపవె | తోడి-రూపకం | ,, |
| 6. పరిదానమిచ్చితె | బిలహరి-మిశ్రఝంపె | (పట్నంసుబ్రహ్మణ్యయ్యరు) |
| 7. రామా నీపై | కేదారం-ఆది | (త్యాగరాజు) |
| 8. ప్రక్కల నిలబడి | ఖరహరప్రియ-త్రిపుట | ,, |
| 9. అప్పరామభక్తి | పంతువరాళి-రూపకం | ,, |
| 10. సంగీత జ్ఞానము | ధన్యాసి-ఆది | (త్యాగరాజు) |
| 11. ఏతీరుగనను | నాదనామక్రియ-ఆది | (భద్రచలరామదాసు) |
| 12. తరంగము | నారాయణ తీర్థులు | |

## – 4 వ సంవత్సరము –

సిద్ధాంత భాగము :-

1. ఈ క్రింది ప్రాథమిక సాంకేతిక పదముల అర్థములు :- వాది స్వరము, సంవాది స్వరము, అనువాది స్వరము, వివాది స్వరము, ముక్తాయి, జతి.
   పంచనాదములు :- (నఖజము, వాయుజము, చర్మజము,లోహజము, శరీరజము)
2. గమకముయొక్క నిర్వచనము, దశవిధ గమకములు, అలంకారములను గురించి తెలిసికొనుట
3. మనోధర్మ సంగీతము, దాని వివిధ స్వరూపములు: రాగాలాపన పద్ధతి, స్వర కల్పనలను గురించి విశదముగ తెలిసికొనుట.
4. ఈ క్రింది రాగముల లక్షణములు :
   1. మధ్యమావతి 2. అఠాణ 3. హిందోళ 4. సామ 5. నాదనామక్రియ 6. వసంత 7. పూర్వికళ్యాణి 8. నాటకురంజి 9. శహన 10. కానడ 11. జగన్మోహిని
5. ఈ క్రింది సంగీత రచనల యొక్క లక్షణములు :
   1. అష్టపది 2. తిల్లాన
6. వాగ్గేయకార లక్షణములు, గాయకగుణ దోషములు
7. వీణకుప్పయ్యరు, పచ్చిమిరియం ఆదిఅప్పయ్య, పట్నం సుబ్రమణ్యయ్యరు రామనాధ్ శ్రీనివాస అయ్యంగార్, క్షేత్రయ్య, సదాశివ బ్రహ్మేంద్రులు- వీరి జీవిత చరిత్రలు

3. సంగీత వాద్యములు : వేణువు. గోటు, నాదస్వరముల చిత్రపటములు గీచి వివరములు వ్రాయుట.

అభ్యాస ప్రకరణము :-

| | | |
|---|---|---|
| 1. స్వరజతి | భైరవి | శ్యామశాస్త్రి |
| 2. అటతాళ వర్ణములు :- | | |
| i) విరిబోణి | భైరవి | అటతాళము |
| ii) సరసిజనాభ | కాంభోజి | అటతాళము |

కృతులు :-

| | | |
|---|---|---|
| 1. ఉపచారము | భైరవి-రూపక | త్యాగరాజు |
| 2. శోభిల్లు | జగన్మోహిని-రూపక | త్యాగరాజు |
| 3. జ్ఞానమొసగరాదా | పూర్వికల్యాణి-రూపక | త్యాగరాజు |
| 4. అలకలల్ల లాడగ | మధ్యమావతి-రూపక | త్యాగరాజు |
| 5. హిమాద్రిసుతె | కల్యాణి-రూపక | శ్యామశాస్త్రి |
| 6. నీవె నన్ను పరిపాలించుటకు | కాంభోజి-ఆది | కున్నక్కుడి కృష్ణయ్యర్ |
| 7. ఎందరో | శ్రీరాగము-ఆది | త్యాగరాజు |
| 8. నాదసుధారసం | ఆరభి-రూపకం | త్యాగరాజు |
| 9. నారదగానలోల | అఠాణ-రూపకం | త్యాగరాజు |
| 10. సామజవరగమన | హిందోళ-ఆది | త్యాగరాజు |
| 11. ఎవరుర నిన్ను వినా | మోహన-త్రిపుట | త్యాగరాజు |
| 12. అనుదినము | బేగడ-రూపకం | ఆర్. యస్. అయ్యంగారు |
| 13. మనసుస్వాధీన | శంకరాభరణం-ఆది | త్యాగరాజు |
| 14. రామఇకనన్ను | శహాన-రూపకం | పట్నం సుబ్రహ్మణ్యఅయ్యరు |

15. జయదేవుని అష్టపది ఒకటి

మానససంచరరే - సామ - ఆది. సదాశివబ్రహ్మేంద్ర

పురందరదాసు రచన ఒకటి అన్నమాచార్య రచన ఒకటి.

తోం తదర-ఖానడి-రూపకం : తిల్లాన; క్షేత్రయ్య పదము - ఒకటి

ఈ క్రింది రాగములను సంగ్రహముగా ఆలాపించుట :-

1. కళ్యాణి 2. శంకరాభరణం 3. భైరవి 4. కాంభోజి

నేర్చుకున్న కృతులకు ఆది, రూపకత్రిపుట తాళములలో స్వరకల్పన చేయుట. కృతుల (కీర్తనల) నన్నిటిని అర్థములతో నేర్పవలెను.